11-6Pg1exHMNWJQE.qxd:11-6Pg1exHMNWJQE.qxd 1/1/02 7:19 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
విశాఖపట్నం : fb.com/vaartha
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
11-6-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 132 పేజీలు: 12 వెల: 6.50

మోడీ సర్కారులో ఏడుగురు మహిళా మంత్రులు
షేక్ హసీనాతో సోనియా కుటుంబం భేటీ
5లో

## 13 నుంచి మళ్లీ స్కూళ్లు

**విజయవాడ, జూన్10, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఈనెల 13న పాఠశాలల్ని పునఃప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వం ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం వేసవి సెలవులు ఈ నెల 11న ముగుస్తాయి.ఈ నెల 12వ తేదీనే పాఠశాలలు తిరిగి తెరుచుకోవాల్సి ఉంది. సిఎంగా చంద్రబాబు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరయ్యేందుకు వెసులుబాటు కల్పించాలని ఉపాధ్యాయసంఘాలు కోరాయి. దీంతో తేదీని పొడిగిస్తూ పాఠశాల విద్యాశాఖ విజ్ఞప్తిని దృష్టిలో ఉంచుకుని పాఠశా లల సెలవు తేదిల్లో మార్పు చేసింది.గురువారం నుంచి పాఠశాలలు ప్రారంభమవుతాయి.ఈ ఉత్తర్వులు ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలలకు వర్తిస్తాయి.




## సిఐడి 'సిట్' కార్యాలయం సీజ్

### ఫైబర్ నెట్, బెవరేజెస్ కూడా పోలీసులు స్వాధీనం

**విజయవాడ,జూన్10,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ శివారు తాడేపల్లిలోని ఎపి సిఐడి సిట్ కార్యాలయం మూతపడింది.ఈ కార్యాలయాన్ని ఎపి గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆదేశాలను అనుసరించి పోలీసులు ఇప్పటికే స్వాధీనం చేసుకున్నారు. విలువైన డాక్యుమెంట్లు తరలిపోకుండా కార్యాలయాన్ని సీజ్ చేసారు.ప్రభుత్వం మారుతున్న సమయంలో కార్యాలయంలోని డాక్యుమెంట్లు భద్రత,కీలక అంశాల గోప్యత తదితర అంశాలను దృష్టిలో ఉంచుకుని గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఈ నిర్ణయం తీసుకున్నారు.ఈ శాఖకు, కార్యాలయానికి సంబంధించి ఇప్పటికే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులకు,ముఖ్య కార్యదర్శులకు.విభాగాదిపతి కార్యాలయంలోని కీలక డాక్యుమెంటు,కంప్యూటర్ డిస్కులు భద్రపర్చాలని గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఆదేశాలు జారీ చేసారు.గతంలో స్కిల్ డెవలప్‌మెంటు కేసులో అప్పటి విపక్షనేతగా ఉన్న చంద్రబాబునాయుడిని ఇదే కార్యాలయంలో సిఐడి విచారించింది.ఎన్నికలకు ముందు సిఐడి కార్యాలయం వద్ద కొన్ని డాక్యేమెంట్లును దగ్ధం చేసారు.దాంతో ఈ ఘటనలో హెరిటేజ్‌కు చెందిన కీలక డాక్యుమెంట్లును తగలబెట్టారనే అభియోగాలు వచ్చాయి.చంద్రబాబుపై అక్రమ కేసులు నమోదు చేసారనే అభియోగాలున్న ఇంటిజెన్స్ మాజీ చీఫ్ ఆంజనేయులు, ఐపీఎస్ కొల్లిరఘురామిరెడ్డి,స్కిల్ కేసులో కీలకంగావ్యవహరించిన సంజయ్ లపై చర్యలను ఇప్పటికే ప్రభుత్వం తీసు >>2


సోమవారం ఢిల్లీలో సమావేశమైన కేంద్ర కేబినెట్

# దేశంలో అదనంగా 3 కోట్ల పక్కా ఇళ్లు

## కొత్త కేబినెట్ ఆమోదం

### కేంద్ర పన్నుల్లో రాష్ట్రాల వాటాగా 1,39,751 కోట్లు విడుదల

### ప్రధాని మోడీ 3.0 మంత్రివర్గం తొలి భేటీ

**న్యూఢిల్లీ, జూన్ 10:** ప్రధాన మంత్రిగా మూడోసారి పాలనపగ్గాలు చేపట్టిన తర్వాత తొలిఫైలు పిఎంకిసాన్ సమ్మాన్‌నిధిపై సంతకం చేసిన మోడీ అనంతరం మొట్టమొదటి కేబినెట్‌సమావేశం నిర్వహించారు. 20 వేల కోట్లరూపాయలు 18వ విడత పిఎంకిసాన్‌కింద రైతులకు చెల్లించేందుకు విడుదలచేసారు. తర్వాత జరిగిన కేబినెట్ సమీక్షలో దేశవ్యాప్తంగా ప్రధానమంత్రి ఆవాస్‌యోజన కింద అదనంగా మూడుకోట్లగ్రామీణ,పట్టణస్థాయిలో ఇళ్లను నిర్మించాలని నిర్ణయించారు. అందుబాటులో పక్కా గృహాలను సామాన్య ప్రజలకు అందించాలన్నదే తమ లక్ష్యంగా మోడీ చెప్పారు. అర్హత కలిగిన కుటుంబాలు పెరుగుతున్నందున అదనంగా మరో మూడు కోట్ల నిర్మాణానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. ప్రధానమంత్రికి లోక్‌కల్యాణ్ మార్గ్‌లో ఉన్న నివాసంలో తొలికేబినెట్ భేటీ జరిగింది. 2015-16 నుంచి కేంద్రం పక్కాగృహనిర్మాణ పథకాన్ని ప్రోత్సహిస్తోంది. అర్హత కలిగిన పట్టణ గ్రామీణ కుటుంబాలకు ఇళ్లను నిర్మించి కనీసవసతులు వారికికల్పించే లక్ష్యంతో ఈపథకం >>2

### 'పిఎం కిసాన్ నిధి'పై మోడీ తొలి సంతకం


ప్రధానిగా బాధ్యతలు స్వీకరిస్తున్న మోడీ

**న్యూఢిల్లీ, జూన్ 10:** మూడోసారి బాధ్యతలు స్వీకరించిన నరేంద్రమోడీ తొలిసంతకం చేశారు. ఢిల్లీలోని సౌత్ బ్లాక్‌లోని పీఎంఒ కార్యాలయంలో మూడో దఫా తన విధుల్ని మొదలు పెట్టేశారు. ఈ సందర్భంగా రైతులకే తొలి ప్రాధాన్యం ఇచ్చారు. పీఎం కిసాన్‌నిధి విడుదల దస్త్రంపై తొలిసంతకం చేశారు. దీంతో 9.3 కోట్లమంది రైతులకు రూ.వేల కోట్ల ఆర్థిక సహాయం అందుతుంది.

'మా ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉంది. బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలి సంతకం వారి సంక్షేమానికి సంబంధించినదే కావడం విశేషం. రాబోయే రోజుల్లో వ్యవసాయ రంగానికి, కర్షకుల సంక్షేమంపై మా ప్రభుత్వం మరింత దృష్టి సారించనుంద్ణి అని సంతకం చేసిన తర్వాత మోడీ వెల్లడించారు. బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలి సంతకం వారి సంక్షేమానికి సంబంధించినదే కావడం విశేషం. రాబోయే రోజుల్లో వ్యవసాయ రంగానికి,కర్షకుల సంక్షేమంపై మా ప్రభుత్వం మరింత దృష్టి సారించనుంద్ణి అని సంతకం చేసిన తర్వాత మోడీ వెల్లడించారు.

### కిషన్‌రెడ్డికి బొగ్గు గనులు, రామ్మోహన్‌కు పౌరవిమానయానం

కొత్త మంత్రులకు శాఖలు కేటాయించిన మోడీ 2లో


రాజ్‌నాథ్ రక్షణ మంత్రి


అమిత్‌షా కేంద్ర హోం శాఖ


నిర్మల కేంద్ర ఆర్థిక శాఖ


గడ్కరీ కేంద్ర రోడ్డు, రవాణ


జయశంకర్ విదేశీ వ్యవహారాలు


**సీనియర్స్‌కు మళ్లీ అవే!**
కొందరికి మారిన శాఖలు 5లో

## జులై 10న 13 అసెంబ్లీ సీట్లకు ఉప ఎన్నికలు

**న్యూఢిల్లీ, జూన్ 10:** సార్వత్రిక ఎన్నికల ప్రక్రియ పూర్తి చేసిన రోజుల వ్యవధిలోనే మరోసారి ఎలక్షన్‌కు ఎన్నికల సంఘం సిద్ధమైంది. మొత్తం ఏడు రాష్ట్రాల్లో 13 అసెంబ్లీ నియోజకవర్గాలకు జులై 10న ఉప ఎన్నికలు నిర్వహించనున్నట్లు ప్రకటించింది. 10 చోట్ల ఎమ్మెల్యేల రాజీనామాలు, మూడు చోట్ల ప్రజాప్రతినిధుల మృతితో బైపోల్స్ అనివార్యమయ్యాయి. జులై 15 లోపు ఈ ప్రక్రియ పూర్తిచేయాల్సి ఉందని ఇసి వెల్లడించింది.

రుపౌలీ, రాయ్‌గంజ్, రాణాఘాట్‌దక్షిణ, బాగ్దా, మానిక్‌తలా, విక్రవాండీ, అమర్‌వాడా, బద్రీనాథ్, మంగ్లౌర్, జలంధర్ వెస్ట్, డెహ్రా హమీర్‌పుర్, నాలాగఢ్ అసెంబ్లీ నియోజక వర్గాల్లో ఉప ఎన్నికలు నిర్వహించనున్నారు. మానిల్‌తాలా, విక్రవాండీ, మంగ్లౌర్ స్థానాల్లో ఎమ్మెల్యేలు మృతిచెందగా మిగతా చోట్ల రాజీనామా చేశారు. నోటిఫికేషన్ విడుదల: జూన్ 14. నామినేషన్లకు చివరి తేదీ జూన్ 21. నామినేషన్ల పరిశీలనః జూన్ 24. ఉపసంహరణ గడువు జూన్ 26. పోలింగ్ తేదీ జులై 10. ఓట్ల లెక్కింపు జులై 13.

# కేబినెట్‌లో జనసేనకు ఎన్ని?



### పవన్‌తో పాటు నాదెండ్ల, మండలి, కొణతాలకు అవకాశం!

### బిజెపి నుంచి సుజనా చౌదరి/ సత్యకుమార్‌కు బెర్తులు!

### టిడిపి నుంచి సీనియర్ నేతలు అచ్చెన్న, గోరంట్లతో పాటు 18 మంది కొత్తవారు!



**విజయవాడ,జూన్10,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి మంత్రివర్గం ఏర్పాటుపై టిడిపి అధినేత, కాబోయే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కసరత్తు ప్రారంభించారు.మంత్రి వర్గంలో జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు పంచాయతీరాజ్ ,సినిమాటోగ్రఫి మంత్రిత్వశాఖలతో పాటు ఉపముఖ్యమంత్రిగా అవకాశం కల్పిస్తారనే కథనాలు బలీయంగా ప్రచారంలో ఉన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగాను, పవన్ ఉపముఖ్యమంత్రిగాను మంత్రి వర్గంలో ఉంటే మంత్రివర్గంలో మరో 24మందికి అవకాశం ఉంది. మిగిలిన పదవుల్లో టిడిపితో పాటుగా జనసేన,బిజెపిలకు అవకాశం కల్పించాల్సి న నేపథ్యంలో నేపథ్యంతో చంద్రబాబు ఆయా పార్టీల నాయకత్వంతో చర్చిస్తూ, అన్ని సామాజిక వర్గాలకు ప్రాధాన్యతను ఇస్తూ కేబినెట్ కూర్పు చేయనున్నారు.

ప్రధాని మోడీ, కేంద్రమంత్రివర్గ ప్రమాణ స్వీకారం నేపథ్యంలో ఢిల్లీ వెళ్లిన చంద్రబాబు సోమవారం నేరుగా విజయవాడ నగర సమీపంలోని ఉండవల్లి లోని తన నివాసానికి చేరుకున్నారు. బుధ వారం ఆయన విజయవాడ (గన్నవరం) >>5



## రేపటి ప్రమాణ స్వీకారానికి భారీగా ఏర్పాట్లు

### నిరంతరం పర్యవేక్షిస్తున్న ఐఎఎస్, ఐపిఎస్ అధికారులు

### కేసరపల్లి ఐటి పార్కువద్ద అతిపెద్ద బహిరంగ సభ

### రానున్న ప్రధాని మోడీ, పలు రాష్ట్రాల సిఎంలు

**గన్నవరం(కృష్ణా), జూన్ 10, ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు పదవీ ప్రమాణ స్వీకారోత్సవానికి ఏర్పాట్లు శరవేగంగా సాగుతున్నాయి. పలువురు ఐఎఎస్, ఐపిఎస్ అధికారులు, ప్రజాప్రతినిధులు ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ తగు సూచనలిస్తున్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి,జనసేన, బిజేపికూటమి ఎన్నడూ లేని రీతిలో క్లీన్‌స్వీప్ చేసి భారీమెజార్టీ సీట్లు సాధించటంతోపాటు, ప్రత్యుర్ధులకు ప్రతిపక్షహోదా కూడా లేకుండాచేసింది. ఈమేరకు ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాల్గవ సారి ఈనెల 12న ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఇందు >>2

## నెల్లూరు మేయర్ వైఎస్సార్సీకి రాజీనామా


సోమవారం నెల్లూరులో మీడియాతో మాట్లాడుతున్న మేయర్ దంపతులు

**నెల్లూరు కార్పొరేషన్,జూన్ 10,ప్రభాతవార్త:** నెల్లూరు నగరమేయర్ పొట్లూరి స్రవంతి,ఆమె భర్త జయవర్ధన్‌లు సోమవారం ఉదయం మేయర్ ఛాంబర్‌లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వైయస్సార్సీకి రాజీనామా చేస్తున్నట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాకు ఎలాంటి రాజకీయ నేపథ్యం లేకున్న, కార్పొరేటర్ టికెట్‌ను ఇచ్చి,మా గెలుపుకోసం ఏకగ్రీవం చేసేందుకు రూరల్ శాసన >>2


అమరావతిలో పనుల కోసం తెప్పించిన జెసిబిలు

## ఊపిరి పోసుకుంటున్న అమరావతి

- మళ్లీ ప్రారంభమైన పనులు
- వంద జెసిబిలు, ప్రొక్లెన్లతో జోరుగా పనులు
- రాయిపూడి వద్ద రిజర్వాయర్ నిర్మాణం
- 2 వేల విద్యుత్ దీపాలు ఏర్పాటు

**ప్రభాతవార్త / న్యూస్ నెట్‌వర్క్**

అయిదేళ్ల పాటు మరుగున పడిపోయిన అమరావతి రాజధాని పనులు మళ్లీ ఊపందుకున్నాయి. గత ప్రభుత్వం నిర్ణయంతో చెట్లు, ముళ్ల కంపలు, పొదలతో ఎందుకూ పనికిరాని ప్రాంతంగా మారిన అమరావతి ప్రస్తుతం రాజధానిగా అలరారేందుకు ముస్తాబు అవుతోంది. గత రెండు రోజులుగా ఉన్నతాధికారులు ఈ ప్రాంతానికి తరలివచ్చి పర్యవేక్షించి యుద్ధప్రాతిపదికన పనులు ప్రారంభించారు. రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ పర్యవేక్షణలో అమరావతి ప్రాంత అభివృద్ధి కమిటీ (సిఆర్‌డిఏ) కమిషనర్ వివేక్ యాదవ్ ఆధ్వర్యంలో పనులు ప్రారంభమయ్యాయి. వంద జెసిబిలు, ప్రొక్లెన్లను రప్పించి రేయింబవళ్లు ముళ్లకంపలు, పిచ్చి మొక్కలను తొలగించే పనులు చేపట్టారు. సగంలో నిలిచియిన భవనాల ఆవరణలో గత నాలుగేళ్లలో చెట్లు, ముళ్లపొదలు నిండిపోయాయి. ఒకపక్క వీటిని తొలగించే పనులు చేస్తూనే మరోపక్క అమరావతి నీటి అవసరాల కోసం రాయిపూడి వద్ద 10 ఎంఎల్‌డి రిజర్వాయర్‌ను నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

ఉండవల్లి నుంచి వెంకటాయపాలెం వరకు కరకట్ట రోడ్డును వెడల్పు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేశారు. సుమారు రెండు వేల విద్యుత్ దీపాలు గతంలో ఏర్పాటుచేయగా ఈ నాలుగేళ్లలో అవి పనిచేయకుండా పోయాయి. దీనితో అన్ని స్థంబాలకు దీపాలు ఏర్పాటు చేసి వెలుగులు విరజిమ్మేలా >>5


జెసిబిలతో ముళ్లకంపలను తొలగిస్తున్న దృశ్యం

## సిఎం హోదాలో రేపు తిరుమలకు చంద్రబాబు

**తిరుమల,జూన్ 10ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి ముఖ్యమంత్రిగా బుధవారం ఉదయం ప్రమాణ స్వీకారం చేయనున్న తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబు నాయుడు బుధవారం (రేపు) సాయంత్రం తిరుమలకు వస్తున్నారు. ప్రమాణ స్వీకారం అనంతరం కులదైవమ్, ఇష్టదైవమ్ అయిన కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సులందుకోనున్నారు. బుధవారం సాయంత్రం కుటుంబంతో కలసి తిరుమలకు రానున్న చంద్రబాబు ఆ రాత్రికి ఇక్కడే బసచేస్తారు.గురువారం ఉదయం చంద్రబాబు కుటుంబసభ్యులతో కలసి వెంకన్నను దర్శించుకోనున్నారు. తిరుమల దేవుని దర్శనం అనంతరం ఇక్కడ నుండి ఆయన లాంఛనంగా పాలన మొదలు పెట్టడం ఆనవాయితీ. అదే సంప్రదాయాన్ని ఆయన పాటిస్తున్నారు. సిఎం హోదాలో తిరుమలకు రానుండటంతో అటు టిటిడి అధికారులు ఇటు తిరుపతి జిల్లా యంత్రాంగం ఏర్పాట్లలో తలమునకలైంది.

11-6pg2exHMNWJQE.qxd:11-6pg2exHMNWJQE.qxd 1/1/02 7:05 AM Page 1






సోమవారం అనకాపల్లి నూకాంబిక అమ్మవారిని దర్శించుకున్న సందర్భంగా పవన్ కల్యాణ్‌కు అమ్మవారి చిత్రపటాన్ని బహూకరిస్తున్న దృశ్యం

# నూకాంబికను దర్శించుకున్న పవన్

**అనకాపల్లి, జూన్ 10, ప్రభాతవార్త:** జనసేన పార్టీ అధినేత, పిఠాపురం శాసనసభ్యులు పవన్ కల్యాణ్ సోమవారం ఉత్తరాంధ్ర ఇలవేల్పు అనకాపల్లి శ్రీనూకాంబిక అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయంలో అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. పార్టీ అధికారం లోకి వస్తే అమ్మవారిని దర్శించుకుంటానని అనకాపల్లి రోడ్‌షోలో చెప్పిన మాట ప్రకారం పవన్ కల్యాణ్ నూకాంబికను దర్శించుకుని మొక్కులుచెల్లించుకున్నారు. కాగా ఆయన అనకాపల్లి పర్యటన సమాచారాన్ని ఎంతో గోప్యంగా ఉంచారు. ఎలాంటి ఆర్భాటం లేకుండా పార్టీ నేతలకు కూడా సరైన సమాచారం ఇవ్వకుండా పవన్ కల్యాణ్ అమ్మవారి ఆలయానికి విచ్చేశారు. దీంతో చాలా మందికి ఆయన రాక సమాచారం తెలియలేదు. కొద్ది మందికి మాత్రం విషయంతెలిసి ఆలయానికి చేరుకున్నారు. టిడిపి మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, టిడిపి రాష్ట్ర బిసి సాధికారక సమితి, కన్వీనర్ మళ్ల సురేంద్ర, జనసేన పార్టీ నాయకులు విషయం తెలుసుకుని హుటాహుటిన ఆలయానికి తరలివచ్చారు. పవన్‌కు సాదరంగా స్వాగతంపలికారు. దుశ్శాలువాకప్పి ఘనంగాసత్కరించారు. అమ్మవారి చిత్ర పటాన్ని బహూకరించారు. శ్రీనూకాంబికను దర్శించుకున్న వెంటనే పవన్ కల్యాణ్ ప్రత్యేక వాహనంలో వైజాగ్‌వెళ్లారు. అక్కడినుంచి ప్రత్యేకవిమానంలో పిఠాపురంవెళ్తానని సమాచారం.



సోమవారం రాష్ట్రపతి ముర్ముతో భేటీ అయిన మాల్దీవుల అధ్యక్షుడు మహ్మద్ మొయిజ్జు

# 3 కోట్ల పక్కా ఇళ్లు

>> అమలవుతోంది. గడిచిన దశాబ్దకాలంగా 4.21 కోట్ల పక్కాగృహాలను నిర్మించామని, వివిధ పథకాలకింద వీటిని నిర్మించి పంపిణీచేసినట్లు గృహనిర్మాణశాఖ వెల్లడించింది. ప్రధానమంత్రి ఆవాస్‌యోజనకింద నిర్మించే ఇంటికి ఎల్పీజీ కనెక్షన్లు, విద్యుత్, ఇంటివద్దనే టాయిలెట్లు వంటి అన్ని వసతులతో నిర్మిసున్నారు. అలాగే కేంద్రం రాష్ట్రాలకు పన్నుల్లో వాటాగా కొత్తప్రభుత్వం 1,39,750 కోట్లరూపాయలు విడుదలచేసింది. 2024-25 తాత్కాలిక బడ్జెట్‌లో 12,19,783 కోట్లరూపాయలు విడుదలచేసారు.

ఈ మొత్తంతో 2024 జూన్ పదో తేదీనాటికి మొత్తం 2,79,500 కోట్లు విడుదలచేసినట్లయింది అని ఆర్థికశాఖ వివరించింది. ఈ పన్నుల్లో వాటా కింద ఆంధ్రప్రదేశ్‌కు 5655.72 కోట్లు, అరుణాచల్‌ప్రదేశ్‌కు 2455.44 కోట్లు, అస్సాంకు 4371.38, బీహార్‌కు 14,056.12కోట్లు ఛత్తీస్‌ఘర్‌కు 4761.309 కోట్లు, గోవాకు 539.42కోట్లు, గుజరాత్‌కు 4860.56 కోట్లు, హర్యానాకు 1527.48 కోట్లు, హిమాచల్‌కు 1159.92 కోట్లు, జార్ఖండ్‌కు 4621.58 కోట్లు, కర్నాటకకు 5096.72క ఓట్లు, కేరళకు 2690.20 కోట్లు, మధ్యప్రదేశ్‌కు 10970.44 కోట్లు, మహారాష్ట్రకు 8828.08 కోట్లు, మణిపూర్‌కు 1000.60 కోట్లు, మేఘాలయకు 1071.99=0కోట్లు, మిజోరమ్‌కు 698.78 కోట్లు, నాగాలాండ్‌కు 795.20 కోట్లు, ఒడిశాకు 6327.92 కోట్లు,పంజాబ్‌కు 2525.32 కోట్లు, రాజస్థాన్‌కు 8421.32కోట్లు,సిక్కింకు 542.22 కోట్లు, తమిళనాడుకు 5700.44 కోట్లు, తెలంగాణకు 2937.58 కోట్లు, త్రిపురకు 989.44కోట్లు, ఉత్తరప్రదేశ్‌కు 50,069.88 కోట్లు,ఉత్తరాఖండ్‌కు 1562.44కోట్లు, పశ్చిమ బెంగాల్‌కు 10,513.46 కోట్లు విడుదలచేసారు. మొత్తం 139750.92 కోట్లు రూపాయలు విడుదలచేసినట్లుకేంద్రం ప్రకటించింది.

# కార్యాలయం సీజ్

>> కుంది.వారిని అన్ని విధులకు దూరం పెట్టింది.మరో వైపు విజయవాడలోని ఎపి ఫైబరు ఆఫీస్‌ను విజయవాడ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కార్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులందరికి బయటకు పంపించి ఆఫీస్‌ను సీజ్ చేసారు.ఫైబర్ నెట్ ఆఫీసులో ఇప్పటికే పోలీసులు సోదా చేసారు.పలు రికార్డులు స్వాధీనం చేసుకున్నారు.ఈ క్రమంలో ఎపి బెవరజెస్ కార్యాలయాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఈ కార్యాలయ పరిధిలో పనిచేస్తున్న ఉద్యోగులందరిని బయటకు పంపించారు.వారంతా ఎక్కువ మంది జౌట్ సోర్సింగ్ ఉద్యోగులున్నారు.

**SINGAM KUIL YELLOW MONDAY**
DrawDate on:10/06/24

DAY - SINGAM SERIES Dr No:243
1st Prize Rs.100000/- 487988
2nd Prize Rs.7000/- 07504
3rd Prize Rs.3500/-
00601 04713 18908 29087 31544
53076 55278 78663 84972 95720
4th Prize Rs.200/-
1065 1161 1432 1455 1719 2638 5104
5922 7313 9105
5th Prize Rs.100/-
2068 4016 5804 6497 6644 8199 8503
8563 9161 9414
6th Prize Rs.50/-
0005 1002 2084 3385 5885 6884 8423
0069 1145 2097 3416 5963 6942 8429
0123 1213 2098 3525 5991 7082 8783
0135 1343 2544 4013 6050 7116 8822
0348 1501 2623 4102 6124 7195 9095
0384 1511 2649 4109 6186 7349 9096
0410 1551 2813 4303 6272 7397 9181
0449 1612 2838 4321 6442 7472 9321
0519 1708 2926 4766 6456 7490 9538
0554 1807 3026 4883 6485 7825 9991
0662 1817 3080 5195 6532 7992
0665 1850 3096 5331 6571 8210
0791 1863 3136 5523 6641 8352
0812 1914 3265 5553 6709 8406
0824 2006 3282 5647 6808 8417

DAY - KUIL SERIES Dr No:243
1st Prize Rs.100000/- 979712
2nd Prize Rs.7000/- 59281
3rd Prize Rs.3500/-
01159 01505 10409 19420 25715
36736 56412 60197 63018 76690
4th Prize Rs.200/-
1107 2561 3675 4491 5177 6210 6509
7486 8456 9443
5th Prize Rs.100/-
0989 1468 2025 2105 3979 5286 6508
6842 7951 9566
6th Prize Rs.50/-
0217 1257 3022 4977 6609 7901 9394
0232 1263 3088 5087 6684 7987 9410
0353 1800 3139 5101 6703 8023 9439
0464 1924 3299 5307 6825 8421 9680
0595 1949 3464 5532 6932 8534 9771
0721 1984 3481 5753 6936 8622 9823
0735 2214 3524 5902 6940 8635 9838
0752 2221 3551 6027 6979 8743 9842
0779 2305 3667 6144 7180 8843 9881
0806 2437 4100 6172 7198 8861 9963
0817 2536 4133 6207 7275 8878
0921 2541 4174 6243 7497 8884
1102 2619 4352 6296 7536 8956
1201 2630 4499 6378 7637 9063
1219 2923 4546 6393 7801 9186

**ROSA DEAR ROYAL MONDAY**
DrawDate on:10/06/24

DAY - ROSA SERIES Dr No:243
1st Prize Rs.100000/- 455655
2nd Prize Rs.7000/- 88545
3rd Prize Rs.3500/-
04898 07598 09262 27255 40086
41657 53330 64525 71942 77070
4th Prize Rs.200/-
0703 0856 3178 5528 6263 6270 6430
6503 6717 6948
5th Prize Rs.100/-
2316 3417 5103 7004 7172 7877 8019
9009 9383 9800
6th Prize Rs.50/-
0179 2618 4254 5879 6998 8346 9267
0211 2637 4402 5967 7050 8348 9354
0292 2800 4419 5975 7106 8487 9454
0395 2846 4503 6030 7118 8754 9689
0399 3042 4564 6059 7470 8834 9752
0622 3379 4632 6236 7512 8865 9827
0717 3435 4651 6413 7522 8875 9841
0919 3464 4763 6591 7750 8986 9881
1149 3554 4880 6613 7811 9039 9904
1418 3560 4919 6638 7989 9077 9959
1473 3567 5356 6690 7996 9122
1714 3782 5464 6700 8026 9152
2415 3985 5519 6711 8064 9161
2610 4001 5630 6726 8179 9205
2616 4179 5709 6793 8328 9253

DAY - DEAR SERIES Dr No:243
1st Prize Rs.100000/- 833864
2nd Prize Rs.7000/- 65425
3rd Prize Rs.3500/-
31367 35348 42873 43221 47614
54255 65924 79233 82729 84805
4th Prize Rs.200/-
0602 1974 3671 4472 4708 4751 5844
6110 6378 6477
5th Prize Rs.100/-
0830 1699 3500 4089 4185 4305 7273
7401 9132 9875
6th Prize Rs.50/-
0121 1803 3930 5535 6696 8068 9229
0218 1892 4201 5558 6805 8162 9362
0277 2056 4345 5580 6930 8195 9406
0312 2220 4499 5612 6941 8256 9467
0489 2229 4573 5723 6962 8486 9497
0504 2296 4644 5756 7180 8497 9656
0576 2534 4657 5896 7185 8543 9659
0596 2752 4739 6138 7238 8580 9695
0611 2797 4777 6205 7381 8589 9748
0668 3194 4819 6210 7432 8848 9874
1083 3249 4937 6266 7554 8859
1400 3280 5236 6335 7816 8949
1458 3372 5453 6433 7873 9044
1464 3578 5468 6497 8028 9065
1503 3656 5528 6624 8052 9185

**THANGAM VAIRAM LUCK MONDAY**
DrawDate on:10/06/24

DAY - THANGAM SERIES Dr No:243
1st Prize Rs.100000/- 261311
2nd Prize Rs.7000/- 33226
3rd Prize Rs.3500/-
08858 10514 11275 17704 18896
52643 55122 58708 80518 99273
4th Prize Rs.200/-
0923 1468 4361 4982 5099 5658 6278
6512 7382 8823
5th Prize Rs.100/-
0817 3061 3132 4922 5513 6035 6236
6776 8929 9545
6th Prize Rs.50/-
0024 1962 3574 4738 6636 7772 9233
0072 2142 3610 4899 6685 7912 9448
0172 2196 3725 5023 6769 7961 9490
0244 2248 3931 5231 6772 7990 9492
0526 2334 3987 5298 6963 8103 9528
0577 2521 4034 5551 7106 8215 9547
0801 2553 4056 5578 7173 8259 9635
0963 2798 4089 6020 7186 8561 9834
1013 2846 4150 6031 7331 8602 9878
1135 2871 4191 6033 7586 8731 9963
1146 3107 4209 6096 7631 8810
1201 3124 4256 6116 7663 8813
1728 3323 4426 6526 7672 8818
1833 3483 4430 6546 7692 8841
1955 3506 4687 6633 7765 9164

DAY - VAIRAM SERIES Dr No:102
1st Prize Rs.50000/- 386534
2nd Prize Rs.7000/- 51140
3rd Prize Rs.3500/-
44856 47691 66401 73173 77751
79397 81237 83204 84691 88761
4th Prize Rs.200/-
0123 0250 0420 2673 2881 4522 4531
5807 6764 9401
5th Prize Rs.100/-
2273 2337 4651 4703 6563 8242 8277
8324 8505 8533
6th Prize Rs.50/-
0079 1470 2869 4213 5921 7194 9019
0112 1604 3026 4361 5930 7320 9231
0193 1920 3078 4485 5938 7439 9270
0219 1973 3283 4549 6156 7465 9288
0294 2113 3443 5008 6277 7762 9307
0335 2157 3454 5017 6357 7918 9358
0377 2370 3463 5175 6429 7950 9512
0437 2491 3573 5350 6458 8027 9601
0497 2553 3578 5424 6459 8087 9617
0625 2653 3643 5472 6460 8470 9883
0722 2681 3671 5540 6589 8484
0770 2711 3721 5553 6643 8602
0950 2767 3758 5767 6782 8609
1116 2813 4117 5828 6880 8708
1216 2853 4206 5894 6989 8995

**NALLANERAM MANI LUCK MONDAY**
DrawDate on:10/06/24

DAY - NALLANERAM SERIES Dr No:243
1st Prize Rs.50000/- 116969
2nd Prize Rs.7000/- 27742
3rd Prize Rs.3500/-
14320 17916 25931 43035 53310
58270 62076 80994 83628 92555
4th Prize Rs.200/-
0281 1761 2898 3858 4018 5623 6159
6244 6309 9148
5th Prize Rs.100/-
0059 0189 0287 0806 1406 1475 1556
4914 7519 8673
6th Prize Rs.50/-
0084 2048 3797 5105 6601 7679 9279
0472 2080 3849 5245 6664 7805 9368
0572 2154 3879 5281 6681 7853 9401
0627 2186 3924 5334 6689 7860 9473
0774 2209 3941 5472 6762 7891 9534
0791 2219 4021 5488 6775 7929 9884
1241 2549 4171 5542 6861 8094 9918
1256 2845 4273 5577 7167 8101 9922
1292 2866 4296 5774 7168 8207 9974
1409 3050 4610 5922 7195 8238 9995
1455 3168 4871 6011 7268 8443
1538 3350 4909 6061 7283 8707
1722 3507 4923 6192 7292 8900
1934 3565 4974 6307 7315 8960
1955 3670 5002 6424 7357 9096

DAY - MANI SERIES Dr No:102
1st Prize Rs.50000/- 697382
2nd Prize Rs.7000/- 05489
3rd Prize Rs.3500/-
08178 17789 21919 39952 70083
83570 83657 85258 93615 98482
4th Prize Rs.200/-
0113 1090 2299 2568 3434 4952 5238
6211 7870 9521
5th Prize Rs.100/-
0815 2161 3226 4115 5275 5708 6183
7626 8201 8956
6th Prize Rs.50/-
0010 1142 2590 4297 5321 7173 8774
0087 1269 2685 4348 5439 7486 8804
0198 1400 2728 4387 5498 7680 8855
0210 1522 2761 4424 5542 7801 9122
0227 1526 2868 4474 5582 7973 9343
0293 1645 2902 4520 5795 8105 9472
0388 1783 3008 4567 5934 8106 9633
0397 1820 3117 4599 6212 8161 9659
0471 1858 3267 4772 6312 8400 9757
0567 1872 3525 4935 6874 8414 9963
0576 1940 3646 5068 7041 8509
0685 1970 3820 5136 7128 8638
0750 2000 3861 5228 7133 8639
0915 2280 4197 5252 7151 8694
0943 2514 4243 5301 7165 8767

**KUMARAN VISHNU SUN MONDAY**
DrawDate on:10/06/24

DAY - KUMARAN SERIES Dr No:243
1st Prize Rs.50000/- 544178
2nd Prize Rs.7000/- 33652
3rd Prize Rs.3500/-
04284 06356 10405 16677 29206
33988 65297 65486 81897 93766
4th Prize Rs.200/-
1024 2560 3927 3951 4551 5293 6179
6639 8989 9851
5th Prize Rs.100/-
3268 4351 5152 5175 5272 6110 6382
7385 7573 7976
6th Prize Rs.50/-
0064 1771 2772 4138 5281 6744 8496
0108 1830 2811 4279 5333 6989 8527
0150 1852 2917 4376 5640 7044 8911
0305 1888 3143 4382 5728 7070 8949
0444 1913 3194 4412 5780 7202 9175
0506 2061 3301 4498 5911 7531 9198
0544 2154 3330 4575 6050 7650 9211
0651 2302 3420 4594 6173 7889 9525
0928 2308 3433 4686 6214 7926 9782
0964 2337 3472 4735 6238 8118 9808
0985 2382 3714 4797 6315 8135
0999 2399 3832 4818 6344 8155
1301 2461 3929 4864 6522 8188
1497 2498 3959 5059 6591 8253
1744 2577 4076 5228 6739 8421

DAY - VISHNU SERIES Dr No:243
1st Prize Rs.50000/- 762930
2nd Prize Rs.7000/- 45815
3rd Prize Rs.3500/-
22378 27991 39904 47339 48702
75294 84898 84983 86646 96926
4th Prize Rs.200/-
0333 1481 3760 5137 5650 5709 6562
7674 7807 8792
5th Prize Rs.100/-
1266 2377 2614 3439 3586 5004 5344
5469 6780 8556
6th Prize Rs.50/-
0025 0904 2638 4185 5143 6217 8395
0038 1086 2820 4235 5158 6260 8405
0258 1087 2914 4333 5167 6570 8487
0338 1128 2948 4451 5291 6597 8668
0349 1240 3013 4452 5432 6857 8874
0350 1380 3095 4454 5465 7140 9151
0379 1396 3244 4462 5534 7405 9380
0402 1544 3350 4501 5572 7537 9599
0435 1810 3393 4589 5597 7693 9684
0436 1869 3397 4596 5720 7764 9838
0512 1926 3683 4622 5721 7775
0539 2002 3727 4802 5839 8038
0541 2202 3970 4847 5991 8137
0584 2376 4136 5031 6020 8290
0771 2522 4158 5061 6022 8376

**SWARNALAXMI LION PEARL MONDAY**
DrawDate on:10/06/24

DAY - SWARNALAXMI SERIES Dr No:243
1st Prize Rs.50000/- 965231
2nd Prize Rs.7000/- 98834
3rd Prize Rs.3500/-
19189 19850 21326 21803 32759
43169 54654 65976 76841 87423
4th Prize Rs.200/-
0589 1641 2150 3019 4344 4871 5767
7151 8580 9440
5th Prize Rs.100/-
1132 2462 2795 2893 3074 4935 6707
6825 6891 7318
6th Prize Rs.50/-
0170 1078 2986 4215 5817 7690 9049
0215 1152 3180 4248 6184 7707 9235
0231 1696 3191 4265 6202 7791 9381
0314 1738 3320 4370 6225 7931 9424
0316 1896 3406 4496 6268 7975 9488
0319 1914 3415 4630 6423 8083 9629
0479 2053 3444 4776 6490 8238 9660
0515 2066 4000 4835 6710 8242 9735
0586 2295 4001 4895 6740 8284 9840
0590 2309 4004 4972 6912 8296 9967
0622 2411 4024 5067 6991 8343
0827 2500 4031 5102 7048 8581
0960 2576 4062 5419 7433 8655
0979 2735 4071 5509 7498 8760
1057 2985 4079 5555 7550 8877

DAY - LION SERIES Dr No:102
1st Prize Rs.50000/- 153154
2nd Prize Rs.7000/- 75110
3rd Prize Rs.3500/-
18942 29229 31553 42232 53888
64733 75521 86110 86912 97677
4th Prize Rs.200/-
2363 2571 2869 3081 3540 4200 5118
5649 5752 6435
5th Prize Rs.100/-
0121 0596 0747 5472 6156 6505 7103
7821 8213 9516
6th Prize Rs.50/-
0311 2395 3751 5052 6250 7512 8806
0354 2539 3818 5105 6425 7624 9124
0531 2645 3831 5213 6483 7685 9307
0814 2653 3892 5462 6574 7728 9550
1295 2715 3923 5570 6590 7920 9616
1309 2876 4074 5596 6679 7935 9747
1325 3014 4108 5655 6894 7989 9748
1376 3016 4205 5865 6970 8064 9759
1384 3026 4257 5904 6997 8147 9860
1455 3211 4362 6010 7016 8305 9903
1760 3234 4407 6119 7182 8327
1796 3324 4681 6151 7208 8351
1889 3509 4704 6153 7362 8475
1985 3630 4773 6223 7369 8744
2385 3640 4848 6236 7467 8785

# కిషన్‌రెడ్డికి బొగ్గుగనులు, రామ్మోహాన్‌కు పౌర విమానయానం

**న్యూఢిల్లీ, జూన్ 10:** మూడోసారి దేశప్రధాన మంత్రిగా నరేంద్రమోడీ సోమవారం ప్రధాని కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. అంతకుముందు పిఎంఒ సిబ్బందితో సమావేశం అయిన మోడీ తదనంతరం మొట్టమొదటి కేబినెట్ సమావేశం నిర్వహించారు. రైతులకు ఇచ్చే 18వ విడత పిఎం కిసాన్ నిధులను విడుదలచేసే ఫైలుపై సంతకం చేసారు. ఆ తర్వాత కేబినెట్ పోర్టుఫోలియోలు, మార్పులుచేర్పులు కూర్పులు వంటివాటిపై విస్తృత చర్చలు జరిగిన తర్వాత సీనియర్లు పాత కేబినెట్‌లో పనిచేసిన మంత్రులకు ఈ కేబినెట్‌లో కూడా అవే మంత్రిత్వ శాఖలను కేటాయించారు. పాతమంత్రులు ప్రాతినిధ్యం వహించిన శాఖల్లో ఎలాంటి మార్పులు చేయలేదు. ప్రధానంగా కేబినెట్‌లోని ంబర్‌టూగా వ్యవహరించిన అమిత్‌షాకు మళ్లీ అదేశాఖనుకేటాయించారు. పాత కేబినెట్‌లో ఉన్న శాఖల మంత్రుల వివరాలిలా ఉన్నాయి.

| | |
|---|---|
| నరేంద్ర దామోదర్‌దాస్‌మోడీ | ప్రధానమంత్రి, వ్యక్తిత్వ నియామకాలు, ప్రజాఫిర్యాదులు, పింఛన్లు, అణుఇంధనశాఖ, అంతరిక్ష వ్యవహారాలు, అన్ని కీలక పాలసీ అంశాలు,మంత్రులకు కేటాయించని ఇతర పోర్టుఫోలియోలు |
| అమిత్‌షా | హోంశాఖ |
| రాజ్‌నాథ్‌సింగ్ | రక్షణశాఖ |
| నిర్మలా సీతారామన్ | ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాలశాఖ |
| ధర్మేంద్రప్రధాన్ | విద్యాశాఖ |
| ఎస్.జైశంకర్ | విదేశాంగ శాఖ |
| నితిన్‌జైరామ్ గడ్కరీ | రోడ్డురవాణా హైవేలు మంత్రిత్వశాఖ |
| జగత్‌ప్రకాష్ నడ్డా | వైద్య ఆరోగ్యశాఖ |
| శివరాజ్‌సింగ్ చౌహాన్ | వ్యవసాయం,రైతు సంక్షేమం, గ్రామీణాభివృద్ధి |
| మనోహార్‌లాల్‌ఖట్టర్ | విద్యుత్, గృహనిర్మాణం పట్టణాభివృద్ధిశాఖ, |
| పియూష్ వేద్‌ప్రకాష్ గోయల్ | వాణిజ్య మంత్రిత్వశాఖ |
| అశ్వినివైష్ణవ్ | రైల్వేలు, సమాచార ప్రసారాలు, ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ శాఖలమంత్రి |
| భూపేంద్రయాదవ్ | పర్యావరణం |
| జితన్‌రామ్ మాంఝీ | సూక్ష్మమధ్యచిన్నతరహా పరిశ్రమలు |
| గజేంద్రసింగ్ శకావత్ | సాంస్కృతికం |
| చిరాగ్‌పాశ్వాన్ | ఆహారశుద్ధిపరిశ్రమశాఖ |
| శరబానందసోనోవాల్ | ఓడరేవులు, షిప్పింగ్ |
| కింజరాపు రామ్మోహాన్‌నాయుడు | పౌరవిమానయానశాఖ |
| కిరణ్ రిజిజు | పార్లమెంటరీ వ్యవహారాలు,మైనార్టీ వ్యవహారాలు |
| హార్‌దీప్‌సింగ్ పూరి | పెట్రోలియం శాఖ |
| సిఆర్‌పాటిల్ | జలశక్తి |
| మన్సుక్ మాండవీయ | కార్మికశాఖ, |
| హెచ్‌డి కుమారస్వామి(జెడిఎస్) | భారీ పరిశ్రమలు, ఉక్కుశాఖ |
| రాజీవ్‌రంజన్‌సింగ్ | పంచాయతీరాజ్, మత్స్య,పశుసంర్థక,డైయిరీ పరిశ్రమలు |
| డాక్టర్ వీరేంద్రకుమాం | సామాజికన్యాయం, సాధికారత శాఖలు |
| ప్రహ్లాద్‌జోషి | వినియోగ వ్యవహారాలు, ఆహారం ప్రజాపంపిణీ, పునరుత్పత్తి విద్యుత్‌శాఖ |
| జువల్ ఓరామ్ | గిరిజన వ్యవహారాలు |
| గిరిరాజ్‌సింగ్ | చేనేత వస్త్రపరిశ్రమ |
| జ్యోతిరాదిత్య సింధియా | కమ్యూనికేషన్స్, ఈశాన్యరాష్ట్రాల అభివృద్ధిశాఖ |
| అన్నపూర్ణాదేవి | మహిళా శిశు అభివృద్ధిశాఖ |
| జి.కిషన్‌రెడ్డి | బొగ్గు, గనులశాఖ మంత్రి |

**సహాయ మంత్రులు స్వతంత్ర ప్రతిపత్తి**

| | |
|---|---|
| డాక్టర్ జితేంద్రసింగ్ | సైన్స్ టెక్నాలజీ, ఎర్త్‌సైన్స్, పిఎంఒ, పింఛన్లు, ప్రజాఫిర్యాదులు అణు ఇంధనశాఖ, అంతరిక్ష పరిశోధన వ్యవహారాలు |
| రావ్ ఇంద్రజీత్‌సింగ్ | అర్థగణాంకశాఖ, పథక అమలు కార్యాచరణశాఖలు |
| అర్జున్‌రామ్ మేఘవాల్ | కేంద్ర న్యాయశాఖ, పార్లమెంటరీ వ్యవహారాలు |
| జాదవ్ ప్రతాప్‌రావ్ గణపతిరావ్ | ఆయుష్, ఆరోగ్య కుటుంబసంక్షేమశాఖ |
| జయంత్ చౌదరి | వృత్తినైపుణ్యం ఔత్సాహిక పారిశ్రామిక మంత్రిత్వశాఖ విద్యాశాఖలో సహాయ మంత్రి |

**సహాయ మంత్రులు**

| | |
|---|---|
| జితిన్‌ప్రసాద | వాణిజ్యశాఖ, ఎలక్ట్రానిక్స్, ఐటిశాఖలు |
| శ్రీపాద్ యశోనాయక్ | విద్యుత్, సాంప్రదాయేతర ఇంధన వనరులశాఖ |
| పంకజ్ చౌదరి | ఆర్థికశాఖ |
| కృషన్‌పాల్ | సహకారశాఖ |
| రామ్‌దాస్ అథవాలే | సామాజిక న్యాయం, సాధికారత |
| రామ్‌నాథ్ ఠాకూర్ | వ్యవసాయం రైతు సంక్షేమం |
| నిత్యానంద్‌రాయ్ | హోంశాఖ |
| అనుప్రియ పటేల్ | ఆరోగ్య కుటుంబ సంక్షేమం రసాయనాలు ఎరువులు |
| వి.సోమన్న | జలశక్తి, రైల్వేలు |
| డా.చంద్రశేఖర్ పెమ్మసాని | గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖలు |
| ప్రొఫెసర్ ఎస్‌పి సింగ్ బాఘెల్ | మత్స్యపశుసంవర్థకశాఖలు, డైయిరీ, పంచాయితీరాజ్ |
| సుశ్రీ శోభా కరాంద్లజే | ఎంఎస్‌ఎంఇశాఖ, కార్మిక ఉపాధి కల్పన |
| కీర్తివర్థన్‌సింగ్ | పర్యావరణం, అటవీ, వాతావరణ మార్పులు, విదేశాంగ వ్యవహారాలు |
| బి.ఎల్.వర్మ | వినియోగ వ్యవహారాలు, ఆహారం, ప్రజాపంపిణీ,సామాజిక న్యాయం, సాధికారత |
| శంతను ఠాకూర్ | ఓడరేవులు,షిప్పింగ్ జలవనరులు |
| సురేష్‌గోపి | పెట్రోలియం సహజవాయువు, పర్యాటకశాఖ |
| డా.ఎల్.మురుగన్ | సమాచార ప్రసారశాఖలు, పార్లమెంటరీ వ్యవహారాలు |
| అజయ్ తంటా | రోడ్డురవాణా, హైవేలు |
| బండి సంజయ్‌కుమార్ | హోంశాఖ సహాయ మంత్రి |
| కమలేష్ పాశ్వాన్ | గ్రామీణాభివృద్ధిశాఖ |
| భగీరథ్‌చౌదరి | వ్యవసాయం రైతు సంక్షేమం |
| సతీష్‌చంద్రదూబే | బొగ్గు, గనులశాఖ |
| సంజయ్‌సేథ్ | రక్షణశాఖ |
| రవ్‌నీత్‌సింగ్ | ఆహారశుద్ధి, రైల్వేలు |
| దుర్గాదాస్ ఉయికే | గిరిజన వ్యవహారాలు |
| రక్షా నిఖిల్ ఖడ్సే | యువజన వ్యవహారాలు క్రీడలు |
| సుకాంత మజుందార్ | విద్య, ఈశాన్యరాష్ట్రాల అభివృద్ధి |
| సావిత్రి ఠాకూర్ | మహిళాశిశుసంక్షేమం అభివృద్ధి |
| తోకన్‌సాహు | గృహనిర్మాణం, పట్టణాభివృద్ధి వ్యవహారాలు |
| రాజ్‌భూషణ్ చౌదరి | జలశక్తి |
| భూపతిరాజు శ్రీనివాస వర్మ | భారీపరిశ్రమలు, ఉక్కు శాఖ |
| హార్ష్‌మల్హోత్రా | కార్పొరేట్ వ్యవహారాలు, రోడ్డురవాణా, హైవేలు |
| నిముబాయ్‌జయంతిబాయ్ బంబానియా | వినియోగ వ్యవహారాలు, ఆహారం ప్రజాపంపిణీ |
| మురళీధర్ మహోల్ | సహకార, పౌరవిమానయానశాఖ |
| జార్జికురియన్ | మైనార్టీ వ్యవహారాలు, మత్స్యశాఖ, పశుసంవర్థక,డైయిరీ |
| పవిత్ర మార్గరీటా | విదేశాంగ వ్యవహారాలు, టెక్స్‌టైల్స్ |

# భారీగా ఏర్పాట్లు

>> కోసం గన్నవరం మండలం కేసరపల్లి ఐటిపార్కు సమీపంలో ప్రమాణస్వీకారోత్సవానికి అధికారులు గత మూడురోజులుగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈకార్యక్రమానికి దేశప్రధాని మోడీతోపాటు, పలురాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్రమంత్రులు హాజరుకానుండటంతో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేస్తున్నారు. బహిరంగసభకు వేదిక, గ్యాలరీలు ఏర్పాటు చేస్తున్నారు. ఏర్పాట్లను రోడ్లభవనాలశాఖ ప్రధాన కార్యదర్శి, కార్యక్రమం సమన్వయకర్త పి.ఎస్.ప్రద్యుమ్న పర్యవేక్షిస్తున్నారు. సోమవారం ఉదయం ఆయన ప్రధాన వేదిక వద్ద ఏర్పాట్లపై రాష్ట్ర ఉన్నతాధికారులు వీరపాండ్యన్, ఉద్యానకమీషనర్ ఎస్‌ఎస్.శ్రీధర్, జిల్లాకలెక్టర్ డికె.బాలాజీ, పలువురు ఐఏఎస్, ఐపిఎస్ అధికారులతో సమీక్షించి చేపట్టాల్సిన ప్రత్యేక చర్యలపై పలు సూచనలిచ్చారు. వివిఐపిలు హాజరుకానున్న దృష్ట్యా ప్రత్యేక భద్రతాచర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమానికి వచ్చే అతిధులకు వసతి, పాస్‌లుజారీ చేయాలని, విద్యుత్‌సరఫరాలో అవాంతరాలు లేకుండా చూడాలని ఆదేశించారు.ప్రముఖులకు, మీడియా, ప్రజలకు పాస్‌లు జారీచేయాలని అవసరమైన సిట్టింగ్ ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రధానవేదిక పుష్పాలంకరణ పక్కాగా అందంగా ఉండాలని ఉద్యాన అధికారులకు సూచించారు. పార్కింగ్ ప్రదేశాల్లో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు సరిపడా పోలీసులను కేటాయించాలని, ప్రధాని, గవర్నర్, సిఎంలు ప్రయాణించే మార్గాల్లో రాకపోకలకు అంతరాయం లేకుండా కట్టుదిట్టమైన భద్రతఏర్పాటు చేయటం తోపాటు, బారికేడింగ్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రధానవేదికతోపాటు, వివిఐపిలు ప్రయాణించే మార్గాల్లో సిసికెమెరాలు ఏర్పాటు చేసి నిరంతరం నిఘా ఉంచాలన్నారు. బహిరంగసభ వద్ద ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేసి అవసరమైన మందులు, అంబులెన్స్‌లను అందుబాటులో ఉంచాలని ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. సియం ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ప్రజలు వీక్షించేందుకు అన్ని జిల్లాల్లో ఎల్‌ఈడి తెరలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ గీతాంజలీశర్మ, పలువురు పోలీస్ ఉన్నతాధికారులు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

**ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యేలు :**

సిఎం ప్రమాణస్వీకార బహిరంగసభ ఏర్పాట్లను గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకటరావు, తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్‌లు సోమవారం ఉదయం పరిశీలించారు. చంద్రబాబును ముఖ్యమంత్రిగా చూడాలని రాష్ట్రమంతా ఎదురు చూస్తున్నదని ఈసందర్భంగా యార్లగడ్డ పేర్కొన్నారు. కొంతమంది వైఎస్సార్సీ నాయకులు, కార్యకర్తలు సైతం రాష్ట్రానికి చంద్రబాబు నాయకత్వం అవసరమని భావించి మొన్న జరిగిన ఎన్నికల్లో తమ కూటమి అభ్యర్థులకు భారీమెజార్టీ ఇచ్చారని తెలిపారు.

# వైఎస్సార్సీకి రాజీనామా

>> సభ్యులు శ్రీధరన్న,వారి సోదరులు గిరిధర్ రెడ్డిలు కృషి చేశారని తెలిపారు.ఎందరో రిటైర్మెంట్ అయిన ఉద్యోగులు,రాజకీయ పలుకుబడి కలిగిన పెద్ద నాయకులు డబ్బు సంచులతో తిరిగి మేయర్ అవకాశం మాకు కల్పించాలని శ్రీధరన్న చుట్టూ తిరిగిన సందర్భంలో నేను ప్రత్యేక సాక్షి అని అన్నారు,శ్రీధరన్న మాత్రము మమ్ములను నమ్ముకున్న వారికే మేయర్ పదవి ఇవ్వాలని ఖచ్చితంగా వారికి చెప్పారు.వారు వెను తిరిగి వెళ్లిపోయారు.15 సంవత్సరాలు ఆయన్నే నమ్ముకుని ఉన్న మాకు మేయర్ అవకాశం కల్పించారు. అలాగే మాలాంటి ఎందరో కార్యకర్తలకు రాజకీయ అవకాశాలు కల్పించారని వివరించారు.రూరల్ ఎమ్మెల్యే శ్రీధరన్న వైఎస్సార్సీని వీడినప్పుడు కూడా ఆయనతోనే ఉంటానని స్పష్టం చేశామన్నారు.కొన్ని ప్రత్యేక పరిస్థితులో అప్పట్లో అధికార పార్టీ నేతల ఒత్తిళ్లతో వైఎస్సార్సీలోకి వెళ్ళాల్సి వచ్చిందన్నారు.శ్రీధరన్నపై ఐ ప్యాక్ టీమ్ ఒక స్క్రిప్ట్ రాసి రోజు మా ఛాంబర్‌కు వచ్చి ప్రెస్ మీట్ పెట్టి తిట్టాలని డిమాండ్‌తో మాపై ఒత్తిడి తెచ్చినా మేము శ్రీధరన్న పై ఎటువంటి విమర్శలు చేయలేదని చెప్పారు.

శ్రీధరన్నతో ఉన్నప్పుడు కౌన్సిల్ హాల్ మేయర్‌ను ఇబ్బందులకు గురిచేసిన సంగతి అందరికీ తెలిసిన విషయమే అన్నారు. మేము వైఎస్సార్సీలో చేరిన నాలుగు రోజులకే అక్కడ పరిస్థితులు అర్థమైపోయాయని ఆదాల ప్రభాకర్ రెడ్డి పెద్ద మనిషికాదని,ఆయన పెద్ద మనిషి ముసుగులో ఉన్న వారన్న విషయాన్ని కూడ తెలుసుకోలేక పోయామని బాధను వ్యక్త పరిచారు.ఆయన కూడా కనీసం నాలుగు రోజులు కూడా మమ్ములను గౌరవించలేదని చెప్పారు.

## వారం - వర్జ్యం

తేది : 11-06-2024, మంగళవారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
జ్యేష్ఠమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం,
పంచమి సా.5.27,
ఆశ్లేష రా.11.38,
వర్జ్యం ఉ.11.30-1.14,
దు.ఉ.8.19-9.12, 2) రా.12.06-12.59
శుభ సమయం : ఉ.10.30-11.18,
సా.5.30-6.30
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం:** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వున్నా అవసరాలకు డబ్బు అందుతుంది. అనుకోని అవకాశాలు లభిస్తాయి.

**వృషభం :** కొత్త కార్యక్రమాలు చేపట్టి విజయవంతంగా పూర్తి చేస్తారు. సేవాకార్యక్రమాలలో పాల్గొంటారు.

**మిథునం:** ముఖ్యమైన పనుల్లో విజయం సాధిస్తారు. కీలక నిర్ణయాలలో జీవిత భాగస్వామి సలహాలు తీసుకుంటారు.

**కర్కాటకం :** దూరపుబంధువులను కలిసి కష్టసుఖాలను పంచుకుంటారు. వివాహ ఉద్యోగ యత్నాలు సాగిస్తారు.

**సింహం:** వృత్తి, వ్యాపారాలలో ఊహించని మార్పులు వుంటాయి. నూతన కార్యక్రమాలు చేపడతారు.

**కన్య :** విందు, వినోదాలు, శుభ కార్యాలలో చురుకుగా పాల్గొంటారు. పాతబాకీలు వసూలవుతాయి.

**తుల :** వృత్తి, వ్యాపారాలలో లాభాలు పొందుతారు. శ్రమకు తగిన ఫలితం పొందుతారు.

**వృశ్చికం:** అనుకోని ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి. విందు, వినోదాలు, శుభకార్యాలలో చురుకుగా పాల్గొంటారు.

**ధనుస్సు:** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు అనుకోని ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి.

**మకరం:** ఋణాలు తీరుతాయి. మానసిక ప్రశాంతత పొందుతారు. విలువైన ఆభరణాలు కొనుగోలు చేస్తారు.

**కుంభం:** పయాణాలు లాభసాటిగా సాగుతాయి. దూరపు బంధువులను కీలక సమాచారం, అందుతుంది.

**మీనం :** ముఖ్యమైన వ్యవహారాల్లో ఆటంకాలు ఎదురైనా అధిగమించి ముందుకు సాగుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

11-6Pg3exHMNWJQEC.qxd:11-6Pg3exHMNWJQEC.qxd 1/1/02 6:14 AM Page 1



# అసత్యాలతో నమ్మించి అధికారంలోకి రాలేదు

## గత ఎన్నికల్లో చెప్పినవన్నీ చేశాం: వైఎస్‌జగన్



**విజయవాడ,జూన్10,ప్రభాతవార్తప్రతినిధి:** అసత్యాలతో ప్రజలను నమ్మించి అధికారంలోకి రావాలనే ఆలోచనతో తామేప్పుడు వ్యవహరించలేదని ఏపీ అపధర్మ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి వ్యాఖ్యానించారు.గత ఎన్నికల్లో చెప్పింది దాదాపు పూర్తి స్దాయిలో చేసామన్నారు. ఈ ఎన్నికల్లో అంతకన్నా మెరుగ్గా సంక్షేమాన్ని అందిస్తామని,తాము చేయగలిగింది మాత్రమే చేస్తామని స్పష్టం చేసారు.అమలు చేయలేని వాగ్దానాలు చేయలేమని తెలిపామన్నారు.మనం పనిచేస్తామని విశ్వసించిన ప్రతి ఒక్క లబ్దిదారు మనతోనే ఉన్నారు.మనం పనిచేస్తేనే ఓటు వేయమని అడిగాం,చేసామని నమ్మిన వారు ఓటువేసరు. రాష్ట్రంలో ఒక్కరిగా పోరాటం తాము పోటీ చేసామన్నారు.ప్రజలు అయినప్పటికి తమకు అండగా ప్రజలు నిలిచారన్నారు.ఏపీ అపధర మ్రముఖ్యమంత్రి సోమవారం అందు బాటులో పలువురు పార్టీనేతలు, గెలిచిన అభ్యర్దులు, ముఖ్యులతో మాట్లాడారు. 40శాతం మంది ప్రజలు మనతో ఉన్నారు. పోరాట స్పూర్తితో ముందుకు వెళ్ళాలనుకునే మనకు ఎన్ని సీట్లు లభించాయన్నది ముఖ్యం కాదు.మనం ఇప్పుడు విపక్షంలో నిలిచి ప్రజల తరుపున పోరాడానికి సిద్దపడద్దామన్నారు. టీడీపీ అరాచ కాలు ఎన్నికల ముందు నుంచి ఈ రాష్ట్రంలో జరుగుతున్నాయి. ఎన్నికల పోలింగ్ రోజున, తరువాత వారి దాడులు జరిగాయి.వీటిలో ఇద్దరు కీలక కార్యకర్తలు మరణించారు.మనకు నష్టం కలిగించి,వారు ఇబ్బంది పడినట్లు వాళ్ళ మాధ్యమాల ద్వారా నమ్మించారు.చేయలేని అనేక పనులు చేస్తామన్నారు. దేశంలో విద్యా.వైద్యం, స్త్రీసంక్షేమం., ఆరోగ్యశ్రీ, ఆరోగ్య ఆసరా పథకాలను విజయవంతంగా అమలు చేసారు. విద్యాసంస్దల్లో మార్పులు తెచ్చామన్నారు.వీటి అమలుకు అడ్డంకులు సృష్టించిన వారే అధికారం లోకి వచ్చారు. అయినప్పటికి మనం చలించ వద్దు, ప్రజలకు మంచి చేసే పనులు అడ్డుకుంటే పోరాటం చేసైనా వాటిని అమలు చేద్దాం. అయిదేళ్ళు విపక్షంలో, అంతకు కాలంలో ఎన్నో ఇబ్బందులు వాటన్నింటి ఎదుర్కొం దామన్నారు. ఎప్పటికి దేవుని దయ ప్రజల దీవెనలు మన కుంటాయని వ్యాఖ్యానించినట్లు చెబుతున్నారు.



## లోకేష్‌ను కలిసిన ఎమ్మెల్యేలు, పార్టీ నేతలు

**అమరావతి, జూన్ 10, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా లోకేష్‌ను సోమవారం పలువురు ఎమ్మెల్యేలు, పార్టీ ముఖ్యనేతలు కలిసి అభినందనలు తెలిపారు. సార్వత్రిక ఎన్నికల్లో ఘనవిజయం సాధించినందుకు పరస్పరం అభినందనలు తెలుపుకున్నారు. భారీ మెజారిటీతో గెలిచిన ఎమ్మెల్యేలు, ఎన్నికల్లో కష్టపడి పనిచేసిన నాయకులు, కార్యకర్తలను లోకేష్ అభినందించారు. ఉండవల్లి నివాసంలో తనను కలవటానికి వచ్చిన కార్యకర్తలను లోకేష్ ఆప్యాయంగా పలకరించి, అందరితో ఫొటోలు దిగారు.

# తిరుమల సమాచారం

## భక్తజనసంద్రంగా తిరుమల

### - సర్వదర్శనానికి 20గంటలుపైనే

**తిరుమల,జూన్ 10 ప్రభాతవార్తప్రతినిధి:** వేసవిసెలవులు ముగింపుకు వస్తుండటం... వరుససెలవులతో ఏడుకొండలు భక్తజన సంద్రంగా మారాయి. గత నెలరోజులుగా పరిస్థితి ఇలాగే కొనసాగుతున్నా సోమవారం ఉదయానికే తిరుమలలో అన్ని కంపార్టుమెంట్లు నిండిపోయి ఆలయం వెలుపల భక్తుల క్యూలైన్లు చేరాయి. స్వామివారి దర్శనం కోసం భక్తులు భారీగా చేరుకుంటున్నారు. టోకెన్‌లేని భక్తులకు వెంకన్న దర్శనానికి 20గంటలపైగానే భక్తులు నిరీక్షించాల్సిన పరిస్థితి ఉంది. ఈ రద్దీ ఇలాగే వారంరోజుల వరకు కొనసాగుతుందని టిటిడి వర్గాల అంచనా.

సోమవారం సాయంత్రానికి 48వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు.

# ఇక ప్రత్యక్ష రాజకీయాలకు దూరం

## మాజీ ఎంపి కేశినేని నాని కీలక నిర్ణయం



**విజయవాడ,జూన్10,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ మాజీ ఎంపీ కేశినేని శ్రీనివాస్(నాని) ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉండాలనే కీలక నిర్ణయం తీసుకున్నారు.2014,2019లో తెలుగుదేశం పార్టీని లోక్‌సభకు ఎన్నికైన నాని 2024 ఎలక్షన్స్‌లో వైకాంగ్రెస్ పార్టీ అభ్యర్ధిగా పోటీ చేసి పరాజయం పాలయ్యారు.స్వయనా తమ్ముడు కేశినేని శివనాధ్(చిన్ని) ఆయనపై తెలుగుదేశం పార్టీ అభ్యర్ధిగా పోటీ చేసి రెండు లక్షల ఓట్లు పైచిలుకు మేజార్టీతో గెలుపొందారు. తాను రాజకీయాల నుంచి దూరంగా ఉన్నా ప్రజలకు అందుబాటులో ఉంటానని,విజయవాడ అభివృద్దిలో అంతర్భాగంగా ఉంటానని ఆయన ఎక్స్‌సామాజిక మాధ్యమం(ట్వీటర్లు)లో ట్వీట్ చేసారు.ఎంపీగా విజయవాడ అభివృద్ధి శక్తివంచన లేకుండా పనిచేసాను.ఫ్లైవోవర్ల నిర్మాణం, ఎన్నో కీలక అభివృద్ధి పనులు చేసానన్నారు.,“ జాగ్రత్తగా ఆలోచించి, ఆలోచించిన తరువాత నేను రాజకీయాలకు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నాను,నా రాజకీయ ప్రయాణాన్ని ముగించాను.రెండు పర్యాయాలు విజయవాడ ప్రజలకుపార్లమెంటు సభ్యునిగా విజయవాడ ప్రజలకకు సేవ చేయడం అపురూపమైన గౌరవమన్నానరు.విజయవాడ ప్రజల స్థైర్యం,దృఢ సంకల్పం నాకు ఎంతో స్పూర్తినిచ్చాయి. వారి తిరుగులేని మద్దతకు కృతజ్ఞుతలని” నాని ట్వీట్‌లో పేర్కొన్నారు.నేను కొత్త అధ్యాయానికి వెళుతున్నప్పుడు,నేను ప్రతిష్టాత్మకమైన జ్ఞాపకాలను ,అమూల్యమైన అనుభవాలను నాతో తీసుకుని వెళ్తున్నారు.

# చట్టబద్ధంగా వ్యవహారిస్తాం.. చట్టం పవరేంటో చూపిస్తాం

## చంద్రబాబు పాలనలోనే పోలీసుకు నిజమైన స్వేచ్ఛ

### మీడియా సమావేశంలో టిడిపి నేత పట్టాభి



**అమరావతి, జూన్ 10, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజలు మక్కెలు విరగొట్టి 11 సీట్లతో మోకాళ్లపై వైఎస్సార్సీని కూర్చొబెట్టినా.. ఆపార్టీ పిల్ల సైకోల అరాచకాలు ఆగటం లేదని టిడిపి జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ అన్నారు. కర్నూలుజిల్లాలో టిడిపి నేత గిరినాథ్‌ను వైఎస్సార్సీ సైకో మూకలు దారుణంగా హతమార్చారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో హింసకు వైఎస్సార్సీ పిల్లసైకోలే కారణమని అన్నారు. సోమవారం పార్టీ కేంద్ర కార్యాలయంలో పట్టాభి మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో వైఎస్సార్సీ అల్లరిమూకల ఆగడాలు ఆగటం లేదన్నారు. ఈ పిల్ల సైకోలకు ఐపిసి సెక్షన్ల పవర్‌ఏంటో చూపిస్తామని అన్నారు. తప్పు చేసిన వారిని వదిలిపెట్టేది లేదన్నారు. చట్టం ప్రకారం తప్పకుండా కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. దాడులు చేయటం టిడిపి సంస్కృతి కాదని అన్నారు. హింసను చంద్రబాబు ప్రోత్స హించరని, ప్రజాస్వామ్య పరిరక్షణకు టిడిపి, కూటమి నేతలు కట్టుబడి ఉన్నారని అన్నారు. గత అయిదేళ్లుగా సైకోలుగా ముద్రవేయించుకున్న వైఎస్సార్సీ నాయకులు మీడియా ముందుకు వచ్చి నంగనాచులుగా మాట్లాడుతున్నారని అన్నారు. ఏ పాపం ఎరుగనన్నట్టు మాట్లాడుంటే రాష్ట్ర ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారని అన్నారు. జూన్ 4 ..జగన్ నియంత పాలనకు ముగింపు పలికిన రోజని అన్నారు. ఆరోజు రాష్ట్ర ప్రజలు దీపావళి జరుపుకున్నారని అన్నారు. రాష్ట్ర ప్రజలంతా నారా చంద్రబాబునాయుడు అను నేను..అనే వ్యాఖ్యలు వినటానికి ఎదురుచూస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో తమపై దాడులు జరుగుతున్నాయని పిల్లసైకోలు అపుడే ఏడవటం , రకరాలుగా డ్రామాలు మొదలుపెట్టారన్నారు. బొమ్మిరెడ్డిపల్లిలో టిడిపి నాయకులు గిరినాథ్‌చౌదరిని అత్యంత కిరాతంగా నడిరోడ్డుపై వైఎస్సార్సీ మూకలు హతమార్చారన్నారు. మాజీ ఎమ్మెల్యే కంగాటి కుటుంబ సభ్యులు, అనుచరలు ఈ దారుణానికి పాల్పడ్డారని ఆరోపించారు. హింసను ప్రేరేపిస్తున్నది ఎవరు? ఈ దారుణ హత్యకు ఏం సమాధానం చెబుతారని అన్నారు. మీడియా ముందుకు వచ్చి నంగనాచి కబుర్లు చెబుతున్న గుడివాడ నాని, పేర్ని నానిలు ఇపుడు ఏం చెబుతారు? అంటూ నిలదీశారు. ఒకపక్క ప్రజలు 11 సీట్లతో మిమ్మల్ని మోకాళ్లపై కూర్చొబెట్టినా ఇంకా బుద్ది తెచ్చుకోకుండా దారుణాలు, హత్యలు, సైకో చేష్టలు కొనసాగిస్తూ, గవర్నర్‌కు వద్దకు వెళ్లి ప్రజాస్వామ్యాన్ని రక్షించాలంటూ విన్నపాలు చేస్తున్నారని అన్నారు. టిడిపి నేతలను దారుణంగా హతమార్చడమా? ప్రజాస్వామ్యాన్ని రక్షించటం అంటే ..అని ప్రశ్నించారు. పిల్ల సైకోలకు టిడిపి తరపున హామీ ఇస్తున్నామని, రాష్ట్రంలో ఎక్కడా కూడ భౌతిక దాడులు జరగవని, మీ ఇళ్లపై దాడులకు తెగబడరని అన్నారు.

# నేటి నుంచి సీమలో ఇరవై రోజుల పాటు పలు రైళ్లు రద్దు

**గుంతకల్లు రైల్వే, జూన్ 10 ప్రభాతవార్త** రాయలసీమ జిల్లాల పరిధిలోని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్‌లో, రైలు మార్గానికి సంబంధించిన రోలింగ్ బ్లాక్‌పనులు జరుగుతున్నందున పలు రైలు సర్వీసులను ఇరవై రోజులపాటు రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. డివిజన్ పరిధిలోని తిరుపతి-కాట్పాడిల మధ్య తిరిగే నెంబర్ 07659 ప్రత్యేక మెమో ఎక్స్‌ప్రెస్, కాట్పాడి నుంచి తిరుపతిల మధ్య తిరిగే నెంబర్07582 ప్రత్యేక మెమో ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఈ నెల 11 నుంచి 30 వరకు ఇరవై రోజులపాటు రద్దు చేసినట్లు తెలిపారు.

# హోటళ్లపై కొరవడిన అధికారుల నిఘా!

## - నాణ్యత పాటించని ఫుడ్ సెంటర్‌లు - రోగాలపాలవుతున్న వినియోగదారులు



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూన్ 10, ప్రభాతవార్త :** కొత్తపేట మండల కేంద్రంలో టిఫిన్ సెంటర్లు, బిర్యానీ సెంటర్లు ఈ మధ్య ఎక్కువ య్యాయి. అధికారుల పర్యవేక్షణ కొరవడటంతో ఇష్టానుసారం హోటల్స్ నిర్వాహకులు టిఫిన్లు, బిర్యానీలు తయారు చేసి అమ్ముతున్నారు. కల్తీ నూనెలు, రంగులు, కెమికల్స్ వేసి బిర్యానీ తయారు చేస్తున్నారు. అలాగే మటన్ బిర్యానీకి సంబంధించి ప్రభుత్వం అమనుతి ఉన్న కబేలా నుంచి తీసుకువచ్చిన మాంసాన్ని కాకుండా ఇతరత్రా ద్వారా సేకరించిన వాటితో బిర్యానీ వండుతున్నారు. అలాగే కొన్ని రోజుల పాటు ఫ్రిజ్‌లలో నిల్వ ఉంచిన మాంసాన్ని సైతం వాడుతున్నారు. దీంతో ఆయా పదార్థాలను తిన్న ప్రజలకు అనేక ఉదర సంబంధిత వ్యాధులు వసు _న్నాయి. భార్యాభర్తలు ఇద _రూ ఉద్యోగాలకు లేదా ఫ్యాక్టరీల్లో వర్క్ చేసేందుకు వెళ్లడం తదితర కారణాల రీత్యా ఆహారాన్ని ఇంట్లో తయారు చేసుకునే తీరిక చాలా మందికి ఉండటం లేదు. ఇలాంటి వాళ్లు బయట ఫుడ్ సెంటర్‌లను ఆశ్రయిస్తున్నారు. ఇదే అదునుగా భావిసు _న్న హోటళ్ల నిర్వాహకులు ప్రభుత్వ ప్రమాణాలు పాటించకుండా బిర్యానీలు, టిఫిన్లను తయారు చేసి విక్రయిసు _న్నారు. టిఫిన్ సెంటర్లలో పూరీలు బజ్జీలు వేసే ఆయిల్ ఎప్పటికప్పుడు మార్చాల్సి ఉంటుంది. కానీ హోటల్స్ నిర్వాహకులు ఆయిల్స్ మార్చకుండా పదేపదే వాడటంతో హానికర రసాయనాలు అందులో ఏర్పడతాయని సైంటిస్టులు, డాక్టర్లు చెబుతూ వస్తున్నారు. అలాగే టిఫిన్స్ తయారు చేసే మాస్టర్స్ సైతం కనీస శుభ్రత పాటించకుండా వాటిని తయారు చేస్తున్నారు. అయినా సరే ప్రజలు రుచినే చూసు _న్నారు గాని ఆరోగ్యాన్ని పట్టి _ంచుకోవడం లేదు. కెమికల్ _ _ కలిసిన ఆహారాన్ని తీసుకోవడం వల్ల చిన్న వయసులోనే చాలా మంది యువకులు గ్యాస్ ట్రబుల్ _ పేగు సంబంధిత క్యాన్సర _కు గురవుతున్నారు. ఇదంతా తెలిసిన హోటల్ నిర్వాహకులు మాత్రం శానిటేషన్, నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదు. అలాగే ఫుడ్ సేఫ్టీ అధికారులు కానీ, పంచాయతీ, వెటర్నరీ అధికారులు గాని హోటల్స్ వైపు కన్నెత్తి కూడా చూడటం లేదు.

ఇప్పటికైనా సంబంధిత అధికారులు హోటల్స్‌లో తనిఖీలు చేసి నిబంధనలను పాటించని, వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# ప్రధాని నరేంద్ర మోడీకి శుభాకాంక్షలు తెలిపిన వైఎస్ జగన్

**విజయవాడ,జూన్10,ప్రభాతవార్తప్రతినిధి:** భారత ప్రధానిగా మూడవ పర్యాయం ప్రమాణ స్వీకారం చేసిన నరేంద్రమోడీకి ఏపీ అపధర్మ సీఎం జగన్ కూడా మోదీకి విషెస్ తెలియజేశారు. ఎక్ వేదికగా “వరుసగా మూడో పర్యాయం భారత ప్రధానమంత్రిగా పదవీ ప్రమాణస్వీకారం చేసిన నరేంద్ర మోదీ గారికి నా హృదయపూర్వక శుభాభినందనలు” అంటూ ట్వీట్ చేశారు. ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో నరేంద్ర మోదీతో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రమాణస్వీకారం చేయించారు. నేడు అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు.తన కార్యాలయంలో పలు ప్రాధాన్యతతో కూడిన ఫైల్స్‌పై సంతకాలు చేసారు.ముఖ్యంగా సంక్షేమపథకాల లబ్దిదారులకు మరింత ప్రయోజనం చేకూర్చే ఫైల్స్‌పై సంతకాలు చేసారు.ప్రధాని నరేంద్ర మోదీతో పాటు మంత్రివర్గ సభ్యులు కూడా ప్రమాణం చేశారు. ఏపీ నుంచి కేంద్ర మంత్రి వర్గంలో స్దానం పొందిన కింజరపు రామమ్మోహన్‌నాయుడు, డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, భూపతిరాజు శ్రీనివాసవర్మను అభినందించారు.

# బాలకృష్ణ సేవాకార్యక్రమాలు ప్రశంసనీయం

## - టిడిపి జాతీయ కార్యాలయంలో బాలయ్య జన్మదిన వేడుకల్లో నేతలు



సోమవారం టిడిపి జాతీయ కార్యాలయంలో నందమూరి బాలకృష్ణ పుట్టినరోజు వేడుకల్లో గుమ్మడిగోపాలకృష్ణ, కాట్రగడ్డ ప్రసాద్, వర్ల రామయ్య తదితరులు

**అమరావతి, జూన్ 10, ప్రభాతవార్త ప్రతి నిధి:** హిందూ పురం ఎమ్మెల్యే, ప్రముఖ నటుడు నందమూరి బాలకృష్ణ పుట్టిన రోజు వేడుకలను సోమవారం టిడిపి జాతీయ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య బాలయ్య బర్త్‌డే కేక్‌ను కట్‌చేసి పంచిపెట్టారు. కార్యక్రమంలో ఎపి నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, సినీనిర్మాత, దక్షిణభారత నిర్మాతల సంఘం అధ్యక్షుడు కాట్రగడ్డ ప్రసాద్ తదితరులు మాట్లాడుతూ, బాలకృష్ణ సేవా కార్యక్రమాలను ప్రశంసించారు. బాలకృష్ణ ఎమ్మెల్యేగా హిందూపురం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. సమాజ హితమైన సినిమాలతో బాలకృష్ణ మరింత పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. బాలకృష్ణ సేవలు చిరస్థాయి కావాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎపి రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ అధ్యక్షురాలు నన్నపనేని రాజకుమారి బాలకృష్ణకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ, కాపు మల్లికార్జున యాదవ్‌తోపాటు పలువురు పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈసందర్భంగా కార్యాలయం సందడిగా మారింది.

# మా పొట్టకొట్టొద్దంటూ మద్యం దుకాణ ఉద్యోగులు సిఎంకు లేఖ

**విజయవాడ, జూన్ 10, ప్రభాతవార్త :** రాష్ట్రంలో మద్యం విక్రయాల్లో నూతన విధానాన్ని తీసుకువచే _ందుకు రాష్ట్రప్రభుత్వం యోచిస్తుండటంతో గత ఐదేళ్ళుగా మద్యం దుకాణాల్లో పనిచేస్తున్న మా పొట్టకొట్టొద్దు అంటూ మద్యం దుకాణాల్లో పనిచేస్తున్న అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు సోమవారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు లేఖ రాసారు. ఆం ధ్రప్రదేశ్ స్టేట్ బేవరేజెస్ కార్పోరేషన్ కాంట్రాక్ట _ అండ్ అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు తాటిపాక మధు మాట్లాడుతూ గత ప్రభుత్వం ఐదేళ్ళ క్రిందట మధ్యం విక్రయాల్లో మార్పులు చేస్తూ ప్రభుత్వం ద్వారా మద్యం విక్రయాలు జరిపేలా రాష్ట్రవ్యాప్తంగా 3600 దుకాణాలు ఏర్పాటు చేసిందన్నారు. ఇందులో పనిచేసేందుకు జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో 12వేలమంది డిగ్రీ చదువుకున్న నిరుద్యోగులను ఎంపిక చేసి అవుట్‌సోర్సింగ్ పద్దతిలో సూపర్‌వైజర్లు, సేల్స్‌మోన్‌లుగా ఉద్యోగాలు కల్పించారని తెలిపారు. వీరందరికీ ఉద్యోగభద్రత కల్పిస్తామని గత ప్రభుత్వం హామీ ఇచ్చిందని చెప్పారు. తాజాగా జరిగిన ఎన్నికల్లో కూటమి ఘనవిజయం సాధించటంతో కొత్తప్రభుత్వం ఏర్పాటు అవుతుండగా, మద్యం విక్రయాల్లో మార్పులు చేసి ప్రభుత్వ దుకాణాలను తీసివేసి వేలం ద్వారా దుకాణాలను ప్రయివేటు వ్యక్తులకు కేటాయించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయని ఇదే జరిగితే ఐదేళ్ళుగా పనిచేస్తున్న తమ పరిస్థితి ఏమిటని, తామంతా ఉపాధికోల్పోయి రోడ్డున పడతామని ఆందోళన వ్యక్తం చేసారు. మద్యం దుకాణాల ఏర్పాటు విషయంలో ఏనిర్ణయం తీసుకున్నా తమకు సమ్మతమేనని, కాని ఐదేళ్ళుగా పనిచేస్తున్న తమకు ఉపాధి లేకుండా చేయవద్దని విజ్ఞప్తిచేసారు. తమను ప్రభుత్వశాఖల్లోకి తీసుకుని ఉద్యోగ భద్రత కల్పించాలని లేఖద్వారా విన్నవించారు. ఈకార్యక్రమంలో డి.రాంబాబు, కె.రామకృష్ణ, జే.నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.



# అంబరాన్ని దాటిన అవినీతి

## కీలక డాక్యుమెంట్లు గల్లంతుపై విచారణ జరపాలి

### - సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

**విజయవాడ,జూన్10,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో జగన్ ప్రభుత్వ హాయంలో అవినీతి.అక్రమాలపై వెంటనే సమగ్ర విచారణ జరిపి,బాధ్యులపై తక్షణం చర్యలు తీసుకోవాలని సీపీఐ రాష్ట్రసమితి కార్యదర్శి,మాజీ ఎంఎల్ఏ కె.రామకృష్ణ డిమాండ్ చేసారు.జగన్ ప్రభుత్వ అవినీతి అంబరాన్ని దాటి సాగిందన్నారు.సీపీఐ రాష్ట్ర సమితి కార్యాలయం నుంచి విడుదలైన ప్రకటనలో రామకృష్ణ జగన్ ప్రభుత్వ అక్రమాలపై ధ్వజమెత్తారు.అన్ని వర్గాలపై పెత్తనం సాగించిన జగన్ పేదలకు తీరని అన్యాయం చేసాడన్నారు.మద్యం విధానంలో మార్పు పేరుతో రూ.వేల కోట్లు అవినీతికి పాల్పడ్డారన్నారు. ఇసుక,మైనింగ్, ఎక్సైజ్ తదితర శాఖల్లో భారీ కుంభకోణాలు జరిగాయన్నారు. అవినీతి,అక్రమాలతో ప్రజాధనం దుర్వినియోగమైందన్నారు. సీఎం జగన్ ప్రత్యక్షంగా అవినీతి,అక్రమాలో ఇన్‌వాల్వు అయ్యారన్నారు. వీటిని ఆయన సమర్ధించే ప్రయత్నం చేసారన్నారు. నూతన ప్రభుత్వ ఏర్పాటు సమయంలో ఫైళ్ళు మాయం ఆందోళనకరమన్నారు. దీనిపై తక్షణమే స్పందించాలన్నారు. గత ప్రభుత్వ విధానాలు కారణంగా అన్ని వర్గాలు ఇబ్బందులు పడ్డారన్నారు.ఈ అంశాలను నూతన ప్రభుత్వం గుర్తించాలన్నారు. ప్రజావసరాలకు అనుగుణంగా న్యాయం చేయాలన్నారు.

రాష్ట్రానికి రావాల్సిన నిధులు,విభజన హామీలు, ప్రత్యేక హోదా తదితరంశాలపై గురిపెట్టి పనిచేయాలన్నారు.

# తొలకరి ప్రారంభమైనా పూడిక తీయని పంట కాలువలు

## చెత్తాచెదారంతో నిండిన వైనం - పట్టించుకోని అధికారులు



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా, జూన్ 10:** తొలకరికి వరినాట్లు వేసే దిశగా రైతాంగం సిద్ధపడుతున్నారు... అయితే ఈ వరినాట్లు సందర్భంగా వ్యవసాయ భూముల్లో ప్రధాన పంట కాలువలు పూడిక, చెత్తా చెదారంతో నిండి దర్శనమిస్తున్నాయి.. ఇవన్నీ ఉన్నతాధికారులకు తెలిసినా పట్టించుకున్న దాఖలాలు ఉండటం లేదు. ఆ వివరాలు ఇలా ఉన్నాయి.. కడియం మండలంలోని వివిధ గ్రామాలకు వ్యవసాయ భూములకు అవసరమైన ప్రధాన పంట కాలువ మడికి నుండి దుళ్ళ మీదుగా ఏడిద వరకు విస్తరించి ఉంది. అయితే ఈ కాల్వ గత కొన్ని సంవత్సరాలుగా మట్టి చెదారాలతో నిండిపోయి దర్శనమిస్తున్నాయి. ఈ కాలువ మీద ఆధారపడి అనేక వందల మంది వరి సాగు చేయడం కూడా జరుగుతోంది. గతంలో అనేకమార్లు కలెక్టర్ దృష్టికి రైతులు తీసుకుని వెళ్లడం జరిగింది. అయినా ఉన్నతాధికారులు వీటిని ప్రక్షాళన చేసే విధంగా చర్యలు తీసుకోలేదు. ఈ సమస్య వల్ల తొలకరి వరిసాగుకు నీరు అందకపోతే ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని రైతులు వాపోతున్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు పట్టించుకుని తక్షణమే కాలువ పూడిక తీసి తొలకరి సాగుకు నీరు అందేలా తగు చర్యలు చేపటా _లని రైతులు కోరుతున్నారు.



# పోలీసు కస్టడీలో నాపై హత్యాయత్నం

## - గుంటూరుజిల్లా ఎస్పీకి ఎమ్మెల్యే

### రఘురామకృష్ణరాజు ఫిర్యాదు

**అమరావతి, జూన్ 10, ప్రభాతవార్త ప్రతినిధి:** గతంలో వైఎస్సార్సీ ప్రభుత్వ హాయాంలో తనపై కస్టోడియల్ టార్చర్ జరిగిందని మాజీ ఎంపి, ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు సోమవారం గుంటూరు జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. పోలీసు కస్టడీలో ఉన _ప్పుడు తనపై హత్యాయత్నం జరిగిందని ఆయన తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆ ఘటనకు ప్రధానంగా సిఐడి మాజీ చీఫ్ సునీల్‌కుమార్, ఐపిఎస్ అధికారి సీతారామాంజనేయులు, మాజీ సిఎం జగన్‌మోహన్‌రెడి _, అప్పటి సిఐడి అదనపు ఎస్పీ విజయ్ పాల్ ముఖ్యబాధ్యులని తన ఫిర్యాదులో తెలిపారు.

తన ఒంటిపై ఉన్న గాయాలపై గుంటూరు జిజిహెచ్ సూపరింటెండ్ డాక్టర్ ప్రభావతి తప్పుడు నివేదిక ఇచ్చారని రఘురామకృష్ణరాజు పేర్కొన్నారు. అంతే కాకుండా అప్పటి సిఎం జగన్‌ను విమర్శిస్తే తనను లేపేస్తానని సిఐడీ మాజీ చీఫ్ సునీల్ కుమార్ బెదిరించారని తెలిపారు. కావున తన ఫిర్యాదుపై పూర్తిస్థాయి విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని గుంటూరు జిల్లా ఎస్పీని కోరారు.

# రక్తచరిత్ర రాస్తూనే ఉన్న జగన్

## - వైఎస్సార్సీ ఫ్యాక్షన్ దాడులకు చెక్‌పెడతాం: లోకేష్

**అమరావతి, జూన్ 10, ప్రభాతవార్త ప్రతినిధి:** వైఎస్సార్సీ ఓడిపోయినా జగన్ రక్తచరిత్ర రాస్తూనే ఉన్నారని టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా లోకేష్ పేర్కొన్నారు. కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలం బొమి మ్మరెడ్డిపల్లెకు చెందిన టిడిపి నేత గౌరీనాథ్ చౌదరిని దారుణంగా హత్యచేయించారని ఆరోపించారు. వైఎస్సార్సీ ఫా _క్షన్ పాలన వద్దని జనం ఛీకొట్టినా, బాబాయ్‌ని చంపినట్టే జనాన్ని చంపుతూ ఉన్నారన్నారు. హత్యా రాజకీయాలు ఇకనైనా జగన్‌రెడ్డి ఆపకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయన్నారు. గౌరీనాథ్ చౌదరి కుటుంబానికి టిడిపి అండగా ఉంటుందని తెలిపారు.

నిందితులను వదిలే ప్రసక్తే లేదని చెప్పారు. వైఎస్సార్సీ ఫ్యాక్షన్ దాడులకు చెక్‌పెడతామని అన్నారు.

# చంద్రబాబు కోసం కొత్త కాన్వాయ్ అంటూ వస్తున్న వార్తలు నిజం కాదు - టిడిపి స్పష్టీకరణ

**విజయవాడ,జూన్10,ప్రభాతవార్తప్రతినిధి:** టీడీపీ అధినేత చంద్రబాబు జూన్ 12న ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న నేపథ్యంలో, ఆయన కోసం కొత్త కాన్వాయ్ వాహనాలు కొనుగోలు చేశారంటూ వార్తలు వచ్చాయి. తాడేపల్లిలోని ఇంటెలిజెన్స్ ఆఫీసులో 11 వాహనాలు సిద్ధంగా ఉన్నాయని, అందులో రెండు జామర్ వాహనాలు ఉన్నాయని, అవి 393 నెంబర్ ప్లేట్లతో ఉన్న నలుపు రంగు టయోటా వాహనాలు అని ఆ వార్తల్లో పేర్కొన్నారు. అయితే, ఈ వార్తలను తెలుగుదేశం పార్టీ ఖండించింది. ‘ కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబు గారి కోసం కొత్త కాన్వాయ్ కొనుగోలు అంటూ సర్క్యులేట్ అవుతున్న వార్తలు పూర్తిగా అవాస్తవం’ అని స్పష్టం చేసింది. సోషల్ మీడియాలో దీనికి సంబంధించి చక్కర్లు కొడుతున్న వార్తలను అధికారులు ఖండించారని టీడీపీ వెల్లడించింది. చంద్రబాబు కాన్వాయ్ కోసం పాత వాహనాలనే వినియోగిస్తారని, అవి ఎప్పటి నుంచో ఉపయోగిస్తున్నవేనని వివరించింది.

ఇక ఈ నెల 12న సీఎంగా ప్రమాణం స్వీకారం చేసిన తరువాత చంద్రబాబు కుటుంబ సభ్యులతో కలిసి అదే రోజు రాత్రి తిరుపతి చేరు కుంటారు. అక్కడే బసచేసి తిరుమల శ్రీవెంకటేశ్వరున్ని 13వ తేదిన కుటుంబ సమేతం దర్శించుకుంటారు. పూజలు నిర్వహిస్తారు. మొక్కులు తీర్చుకుంటారు

వార్త

పూర్వీకుల ఘనత మీద బతికే వారిని మృతవీరుల జాబితాలో చేర్చవచ్చు.

-లాసన్

# 'ధర'ల మంటలు!

అదుపు అజ్ఞాలేకుండా పెరిగిపోతున్న ధరలను నియంత్రిస్తాం, నల్లబజారుదారులపై ఉక్కుపాదం మోపుతామంటూ ఎవరు అధికారంలోకి వచ్చినా చెప్పే మాటలే చెప్తున్నారు తప్ప ఆచరణలో మాత్రం చేయలేకపోతున్నారు. స్వరం మారుతున్నదే తప్ప పాటమాత్రం పాతదే అన్నట్లుగా ఉంది ధరల నియంత్రణలో పాలకుల ధోరణి. ఏపార్టీ అధికారంలోఉన్నా మెతకవైఖరి అవలంబిస్తున్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ధరల విషయంలో ఆవేదన, ఆందోళన వ్యక్తం చేసి రోడ్ల పైకి వచ్చి ఉద్యమాలు చేపట్టిన నాయకులే అధికారంలోకి రావడంతోనే మారిపోతున్నారేమోననిపిస్తున్నది. ఇటీవల అదుపులేకుండా పెరిగిపోతున్న నిత్యావసర వస్తువుల ధరలతో సామాన్యులు విలవిల్లాడిపోతున్నారు. ఒక్క రోజు ఉన్న ధర మరుసటి రోజు ఉండడంలేదు. ఒక పట్టణంలో ఉన్నధర మరో నగరంలో ఉండడం లేదు. ధరలు కొండెక్కడానికి గలకారణాలు, కారకులెవరో ఎవరికి చెప్పుకోవాలో, చర్యలు ఎవరు తీసుకుంటారో దిక్కుతోచక సన్నజనంతోపాటు మధ్యతరగతి ప్రజలు కొట్టుమిట్టాడుతున్నారు. పోని పంటల దిగుబడి తగ్గి డిమాండ్ పెరిగి ధరలు పెరిగాయన్నంటు కూడా లేదు. గత ఐదారేళ్లుగా సకాలంలో వర్షాలు పడుతూనే ఉన్నాయి. దిగుబడులు పెరుగుతూనే ఉన్నాయి. నిత్యం అవసరమయ్యే బియ్యం సంగతినే తీసుకుందాం. తెలుగు రాష్ట్రాలతోసహా దేశవ్యాప్తంగా వరి ధాన్యం దిగుబడులు విపరీతంగా పెరిగాయి. నిల్వలు చేసుకునేందుకే గోదాములు సరిపోవడం లేదు. కానీ బియ్యం ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. గతంలో ఎప్పుడూలేని విధంగా ఈసారి నాణ్యత కలిగిన బియ్యం ప్రస్తుతం మార్కెట్లో గతంలో ఎప్పుడూలేని విధంగా అరవై రూపాయలకుపైగా ఎగబాకింది. ఒక్క బియ్యమే కాదు. ఉప్పు, పప్పు లాంటి సరుకులు కూడా ఆకాశాన్ని అంటుతున్నాయి. కందిపప్పు కిలో రెండువందలకుపైగా పెరిగిపోయింది. ఇదిఅది అనికాదు. అన్నీ ఆకాశాన్ని అంటుతున్నాయి. పోనీ ఉత్పత్తి చేస్తున్న రైతులకు గిట్టుబాటు ధర వస్తుందంటే అదీ లేదు. అక్కడ పెట్టుబడులు పెరుగుతున్నాయి. పండించిన పంటలకు ధరలు తగ్గిపోతున్నాయి. ఈ వ్యత్యాసం పెరిగి గిట్టుబాటుకాక అన్నం పెట్టే రైతులే అన్నానికి జరక్కా ఆత్మాభిమానం చంపుకోలేక బలవన్మరణాలకు గురవుతున్నారు. రైతుల వద్ద పంట ఉన్నప్పుడు వాటిధరలు విపరీతంగా పడిపోతున్నాయి. వారి వద్ద నుంచి గోదాముకు చేరుకో గానే ఒక వ్యూహం ప్రకారం కృత్రిమ కొరతసృష్టించి ఇష్టానుసారంగా ధరలు పెంచుకుంటున్నారు. ఇదేదో కొత్తగా వచ్చిందని చెప్పడంలేదు. ఎప్పటి నుంచో జరుగుతున్నది. రాను రాను పెరిగిపోతున్నది. ఇందులో కొందరు దళారులు వ్యాపారస్తుల కీలకపాత్ర ఉందన్న విషయం అధికారులతో సహా పాలకులకు కూడా తెలియందికాదు. కొందరు దళారులు కమిషన్ రూపంలో కోట్లాది రూపాయలు భోంచేస్తున్నారు. చట్టప్రకారం లైసెన్సులు పొందినా నిబంధనలను అతిక్రమించి అటు రైతులను, ఇటు వినియోగదారులను దోపిడీ చేస్తున్నారు. ఇలా దోపిడీకి గురికాకుండా నివారించి రైతులకు గిట్టుబాటుధర ఇప్పించి వినియోగదారులకు సరైనధరలకు నిత్యావసర వస్తువుల ను అందించడంలో కీలకపాత్ర వహించాల్సి న మార్కెట్ కమిటీలు అటు రైతులు, ఇటు వినియోగదారులకు భక్షక కంపెనీలుగా తయారయ్యాయి. దళారులను అదుపు చేయకపోగా కొన్ని చోట్ల వారితోనే కుమ్మక్కైపోతున్నారు. అనేక సందర్భాల్లో ఈ విషయాలు బయటపడ్డాయి. రైతులు తిరగబడ్డారు. ధర్నాలు చేశారు. కొన్నిచోట్ల దాడులు కూడా జరిగాయి. అయినా ఏమాత్రం ఫలితాలు ఉండడం లేదు. అందుకు ప్రధాన కారణం ప్రజాస్వామ్యం, ప్రజాస్వామ్యం అంటూ వేదిక లెక్కి అరిచే పెద్దలే మార్కెట్ కమిటీల విషయంలో అదే ప్రజాస్వామ్యాన్ని భూస్థాపితం చేయడమే. నామినేషన్ పద్ధతి ఎప్పుడు, ఎవరు, ఎందుకు ప్రవేశపెట్టారో కానీ మార్కెట్ కమిటీలు రైతులపాలిట శాపాలుగా పరిణమించాయి. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నిక కావాల్సి న రైతుల ప్రతినిధులకు బదులు బంధుమిత్రులనో, అనుచరులనో రాజకీయ కార్యకర్తలనో ఈ కమిటీల్లో నేతలు నియమించుకుంటున్నారు. మార్కెట్ కమిటీలు ఇలారాజకీయ పునరావాసకేంద్రాలుగా రూపాంతరం చెందాయి. నేతల దయా దాక్షిణ్యాలతో ఎంపికైన పాలకమండళ్లు దళారుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేసే పరిస్థితులు ఏర్పడ్డాయి. దీంతో రైతులవద్ద నుంచి వచ్చిన సరుకుల ధరలను నియంత్రిస్తున్నారు. అవసరం అనుకుంటే పోటీగా ఇతర ప్రాంతాల నుంచి సరుకులు తెప్పించి స్థానిక రైతుల ఉత్పత్తులను దెబ్బతీస్తున్నారు. రైతుల పేరుతో గ్రామాల్లో సరుకులు నిల్వ చేసుకొని కృత్రిమ కొరత సృష్టించి ధరలు పెరిగిన తర్వాత మార్కెట్‌కు తరలిస్తున్నారు. ఇలా ఇష్టానుసారంగా ధరలు పెరిగిపోతున్నాయి. ఈ బాగోతమంతా బహిరంగంగా జరుగుతున్నా కోట్లాదిమంది ప్రజలు ఇబ్బందులు పడుతున్నా పాలకుల హెచ్చరికలు కమిటీలు, సమీక్షలు, సమావేశాలతో కాలం గడుపుతున్నారే తప్ప ఏమీ చేయలేకపోతున్నారు. గతంలో ఇలాంటి పరిస్థితి వచ్చినప్పుడు అప్పటి ముఖ్యమంత్రి స్వయంగా చొరవ తీసుకొని అక్రమ నిల్వలపై దాడులు చేయించడంతో ఒక్కసారిగా ధరలు తగ్గుముఖం పట్టాయి. ఏదిఏమైనా అదుపు లేకుండా పెరిగిపోతున్న ఈ ధరలు జనజీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. బడుగు, పేదవర్గాలే కాదు, మధ్యతరగతి ప్రజలు అల్లాడిపోతున్నారు. పరిమితిలేని ఆదాయం గలవారి గురించి చింతలేదుకానీ రెక్కాడితే డొక్కాడని ప్రజలు, నెలసరి జీతగాళ్లు, పరిమితి ఆదాయం గల వారి పరిస్థితి అయోమయంగా తయారవుతున్నది. ఇతర మార్గాల్లో ఆదాయం ఉంటే తప్పసంసారాన్ని నడపలేని పరిస్థితులు దాపురించాయి. ఇప్పటికైనా పాలకులుధరల నియంత్రణ విషయంలో ప్రత్యేకదృష్టిపెట్టాల్సి న అవసరముంది.

నొప్పించేమాటలు, అసూయ, దురాశ, కోపం వంటి దుర్లక్షణాలు మానండి. అదే న్యాయ సంగతమైన మార్గం అవుతుంది.



తిరువళ్ళువర్

మీ శత్రువు కోసం మీరు రాజేసిన నిప్పు మీ శత్రువు కంటే మిమ్మల్నే ఎక్కువగా కాలుస్తుంది.



ఫ్రాన్సిస్ బేకన్

# ప్రజావాక్కు



## ప్రాణాలు తీస్తున్న ర్యాగింగ్

**కళాశాలలు,** విశ్వవిద్యాలయాలు కోర్సులకు నోటిఫికేషన్లు చూడగానే, తల్లిదండ్రులు వారికుమార్తెలను కొన్ని విద్యా సంస్థల్లో ర్యాంక్ వచ్చినా అక్కడహాస్టల్‌లో చేర్పించేందుకు భయపడుతున్నారు. గతంలో ఏదో చిన్న తమాషాగా ఉన్న ర్యాగింగ్ ప్రస్తుతం ప్రాణాలుతీసుకునే దుస్థితికి వచ్చింది. విద్యార్థులకు ఎక్కువగా డబ్బు ఇవ్వడం, వారు చేసిన తప్పులను వెనకేసుకు రావడం పెద్ద కారణం. సినిమాల్లో విలన్ మాదిరి తోటి విద్యార్థినులను వేధించడం, వికృత చేష్టలతో పైశాచిక ఆనందం పొందడం అలవాటైంది. మెడికల్ కాలేజీమెట్లకి ఎదురుగా ర్యాగింగ్ నిషేధించబడింది అన్న సూచన ఉన్నా జూనియర్ విద్యార్థులు, తల్లిదండ్రులు సంఘాలు ఏమి కట్టడి చేయలేక వాటి నుండి తప్పించుకొని మెలగండి అని చెప్తున్నారు. ఈ విషయంలో ఎవరికి వారు ఆత్మవిమర్శ చేసుకోవాలి.

-బొల్లోజు మేఘనాథం, విశాఖపట్నం

## ఇవిఎంల ట్యాంపరింగ్

**ఎలక్షన్** కమిషన్‌వారు ఈ ఇవిఎంలను ప్రవేశపెట్టినప్పటి నుంచి కూడా ఎన్నికలు జరిగిన ప్రతిసారి ఈ ఇవిఎంలా ట్యాంపరింగ్ అనేది ఓ హాట్‌టాపిక్‌లా ప్రజల హృదయాల్లో నానుతూనే ఉంది అనేది పచ్చినిజం. ఒకవిధంగా చెప్పాలంటే మెజారిటీ ప్రజల అభిప్రాయం ప్రకారం ఈ ఇవిఎంలా పుణ్యమా అని ఒక పార్టీకి ఓటు వేస్తే మరో పార్టీకి ఓటు పడుతుందని వారంతా గగ్గోలు పెడుతున్నప్పటికీ నిమ్మకు నిరేత్తినట్లుగా వ్యవహరిస్తూనే ఉన్నారు ఎలక్షన్ కమిషన్‌వారు. ఇటీవల ముగిసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో వైస్సార్సీపార్టీ కనీవినీ ఎరుగని రీతిలో ఘోర ఓటమి చవిచూడడం వెనుక ఈవిఎంల పాత్ర కచ్చితంగా ఉంది.

-బుగ్గన మధుసూదనరెడ్డి, నంద్యాలజిల్లా

## విశ్వ రహస్యాల అన్వేషణలో భారత్

**భారత** సంతతికి చెందిన సునీతా విలియమ్స్ మూడవ సారిరోదసీ ప్రయాణం చేయడం స్ఫూర్తిదాయకమైన విషయం. రోదసియానంచేసేలా మనప్రభుత్వాలుఉన్నత చదువులు చదివినవారిని, శాస్త్రవేత్తలను ప్రోత్సహించాలి. హైస్కూలు, స్థాయినుంచే విద్యార్థులకు సైన్స్‌పై ఆసక్తి పెంచేలా ఉపాధ్యాయులు బోధించాలి. మనదేశంలో కూడా విద్యార్థినిలు అంతరిక్ష శాస్త్రవేత్తలుగా ఎదగాలి.

-అరుణ్‌కుమార్, నాగర్ కర్నూల్

## ఉత్తరాంధ్ర జిల్లాల అభివృద్ధికి అవకాశం

కేంద్ర మాజీ మంత్రి, దివంగత ఎర్రన్నాయుడి కుమారుడిగా రాజకీయాల్లోకి వచ్చిన రామ్మోహన్‌నాయుడు వరుసగా మూడోసారిశ్రీకాకుళం నుంచి ఎపిగాఎన్నికయ్యారు. ఉత్తరాంధ్ర నుంచి వరుసగాగెలుస్తున్న యువనేతగా, పార్లమెంటరీ వ్యవహారాల్లో అనుభవం ఉన్న నాయకుడిగా, తెలుగు, హిందీ, ఆంగ్ల భాషల్లో ప్రావీణ్యంతో రాష్ట్రానికిసంబంధించిన ప్రత్యేక హోదా, విభజన సమస్యలు, రైల్వేజోన్ ఏర్పాటు, పెండింగ్ ప్రాజెక్టులు తదితర అంశాలపై ప్రశ్నలు లేవనెత్తడం ద్వారా పార్లమెంట్ చర్చల్లో పాల్గొన్న ఆయన ఇప్పటికే తనదైన ముద్రవేశారు. వీటన్నింటిని పరిగణనలోకితీసుకుని చంద్రబాబు రామ్మోహన్‌నాయుడికి కేంద్రకేబినెట్ బెర్తు ఖరారు చేశారు. సామాజికంగా, ఆర్థికంగా, వెనుకబడిన ఉత్తరాంధ్ర జిల్లాల నుండి కేంద్ర మంత్రివర్గంలో ప్రాతినిధ్యం కల్పించడం ద్వారా చాలా సంవత్సరాలుగా అపరిష్కృతంగా ఉన్న సాగునీటి ప్రాజెక్టులు, పరిశ్రమలు ఏర్పాటు, ఉద్యోగ, ఉపాధి కల్పనకు అవకాశం లభించింది.

-అప్పన్న గొనప, విశాఖపట్నం

## నిరుద్యోగాన్ని రూపుమాపాలి

ప్రపంచంలోనే ఇప్పుడు అత్యధిక జనాభా ఉన్న దేశంగా భారత్ అవతరించడం సంతోషకరం. అయితే మనదేశంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా వసతులు పెరగడం లేదు. ప్రజల సంఖ్యపెరుగుతోంది కానీ వారికి ఉద్యోగ ఉపాధులు ఉండడం లేదు. దీంతో నిరుపేద, పేద, మధ్యతరగతి దిగువ మధ్యతరగతి జీవుల జీవనం ఏరోజుకారోజు అస్తవ్యస్తంగానే ఉంటున్నది. ప్రభుత్వబడ్జెట్‌లో ఆరోగ్యం, విద్యవంటి ప్రాధాన్యత గల రంగాలకు నిధులు కేటాయింపు నామమాత్రంగా ఉండడం వల్ల మానవ వనరులపై ప్రభావం చూపుతుందని మేధావుల విశ్లేషణ. వ్యవసాయరంగం కూడా కుదేలైపోయింది. ప్రభుత్వాలు తమకు ఎదురవుతున్న సవాళ్లను అధిగమించి నిరుద్యోగాన్ని రూపుమాపేందుకు చర్యలు తీసుకోవాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## రోడ్ల మరమ్మతు చేపట్టాలి

**చాలా చోట్ల** రోడ్లు బాగా దెబ్బతిన్నాయి. పలుచోట్ల రోడ్లపై గుంతలు ఏర్పడ్డాయి. దెబ్బతిన్న రోడ్ల వల్ల ప్రజలు ఇబ్బందిపడుతున్నారు. బిటి రోడ్లుగా మార్చుటకు కంకర వేసి వదిలేయడంతో కంకర పైకి రావడంతో దానిపై వాహనాలు నడపడం కష్టంగా మారింది. ఈ రోడ్లను వెంటనే బాగు చేయాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# తోలు వలుస్తున్న టోల్‌టాక్స్!

*ఉదాహరణకి ఆంధ్రప్రదేశ్ ఎన్. టి.ఆర్ జిల్లా కీసర గ్రామంవద్ద టోల్‌గేట్, చిల్లకల్లు గ్రామం వద్ద ఉన్న టోల్‌గేట్ మధ్య దూరం కేవలం 22 కి.మీ మాత్రమే. అంటే ఒక వాహనదారుడు 50కి.మీ దూరంలో రెండు పర్యాయాలు టోల్‌టాక్స్ చెల్లించాల్సి వస్తోంది. ఇంత ఖర్చు చేసినా వాహనదారులకు మాత్రం టోల్‌గేట్‌ల వద్ద వేచిఉండే పరిస్థితి మెరుగుపడలేదు. టోల్‌గేట్ నిర్వాహకు లు నాసిరకం సెన్సార్‌లు వినియోగించడం వల్ల, తరచూ పనిచేయకపోవడంతో పెద్దఎత్తున వేచి ఉండాల్సి వస్తోంది. పండుగల సమయంలో అయితే గంటల కొద్దీ వాహనాలు వరుసలో నిలిచిపోతున్నాయి. ఈ అంశాన్ని ఆసారాగా చేసుకొని టోల్‌గేట్ విధానానికి బదులుగా జిపిఆర్ఎస్ విధా నాన్ని ప్రవేశపెట్టి వాహనం జాతీయ రహదారి ఎక్కిన వెంటనే ఎంత దూరం ప్రయాణం చేస్తే అంత దూరానికి టాక్స్ వసూలు చేస్తామని చెబుతున్నారు. ఇక జిపిఆర్ఎస్ ఏర్పాటు పేరిట మరల ఎంత దోపిడీ చేస్తారో చూడాలి.*



అన్నవరపు బ్రహ్మయ్య
సీనియర్ పాత్రికేయులు

ఇటీవల మళ్లీ టోల్‌గేట్ ధరలు పెంచారు. ప్రజల నుంచి తీవ్ర స్థాయిలో నిరసన వ్యక్తం అవుతున్నప్పటికీ కేంద్రప్రభుత్వం నిసిగ్గుగా టోల్‌టాక్స్‌లు, ధరలు పెంచుకొంటూ పోతోంది. టోల్ ధరలు పెంచక ముందు వరకు కేంద్రప్రభుత్వానికి యేడాదికి దాదాపు 80వేల కోట్ల రూపాయల ఆదాయం లభించేది. రానున్న అయిదేళ్లలో టోల్‌టాక్స్ పరిధిలోకి 27వేల కిలోమీటర్లను తీసుకురావడంతోపాటు యేడాదికి లక్ష కోట్ల రూపాయల ఆదాయం పొందే విధంగా ఏర్పాటు చేస్తున్నట్లు ఎన్నికలకు ముందు కేంద్ర ఉపరితల రవాణా మంత్రివర్యులు గడ్కారీ స్వయంగా పార్లమెంటులో ప్రకటించారు. నిజానికి 2004 సంవత్సరానికి ముందు వరకు భారతదేశంలో టోల్‌విధానం లేదు. 2004లో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత స్వర్ణచతుర్భుజి పేరిట జాతీయ రహదారుల విస్తరణ కార్యక్రమం చేపట్టిన నాటి నుండి ఈ టోల్ విధానం అమల్లోకి వచ్చింది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 1.4లక్షల కి.మీ. జాతీయ రహదారులు ఉండగా, ఇందులో 24,996 కి.మీకు కిలోమీటరకు ఏడు రూపాయలు (గతంలో ఏడు రూపాయలు ఉండేది, ఇటీవల ఎనిమిది రూపాయలకు పెంచారు) వంతున వాహనాల నుంచి టోల్‌టాక్స్ వసూలు చేస్తున్నారు. కొన్ని రహదారుల్లో కేంద్రప్రభుత్వానికి చెందిన నేషనల్ హైవే ఆథారిటీ సంస్థ వసూలు చేస్తుండగా, మరికొన్ని చోట్ల బిఓటి పద్ధతిలో రహదారులు నిర్మించిన సంస్థలు టోల్ ఛార్జీలు వసూలు చేస్తున్నాయి. టోల్‌టాక్స్ విధానం అమల్లోకి వచ్చిన సందర్భంలో దేశవ్యాప్తంగా లారీ యజమానులు ఆందోళన వ్యక్తం చేయగా, కొత్తగా నిర్మించిన రహదారులలో రహదారుల నిర్మాణం కోసం చేసిన అప్పు తీరేంత వరకు అంటే 10-15 ఏళ్లు మాత్రమే వసూలు చేస్తామని ఆ తర్వాత టోల్‌టాక్స్ ఉండదని కేంద్రప్రభుత్వం నచ్చ చెప్పింది. కాని వాస్తవంలో 15ఏళ్లు దాటిన తర్వాత కూడా వసూలు చేస్తూనే ఉన్నారు. టోల్‌టాక్స్ కేంద్రప్రభుత్వానికి మంచి ఆదాయ వనరుగా మారడం టోల్ ఆదాయంపై మరింత ఆశపెరిగింది. రెండేళ్ల క్రితం వరకు నాలుగు లైన్లు అంతకుమించి లైన్లు ఉన్న రహదారులకు మాత్రమే టోల్ గేట్‌లు ఏర్పాటు చేసి రుసుము వసూలు చేసేవారు. గాని తాజాగా కేవలం రెండు లైన్ల రహదారులకు కూడా టోల్ గేట్లు ఏర్పాటు చేస్తున్నారు. టోల్‌గేట్ల కారణంగా రవాణాలో తీవ్ర జాప్యం జరుగుతోందని, కావాలంటే టోల్‌గేట్ల వల్ల ప్రభుత్వానికి లభించే ఆదాయాన్ని డీజిల్, పెట్రోల్‌పై టోల్ సెస్ విధించి టోల్ కేంద్రాలు తొలగించాలని లారీ యజమానుల సంఘం కేంద్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిందని ఆ సంఘం నేతలు పేర్కొన్నారు. విచిత్రం ఏమిటంటే ఈ ప్రతిపాదనకు ప్రభుత్వం అంగీకరించకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది. ప్రజలు గమనించాల్సి న అంశం మరో ముఖ్యమైన అంశం ఏమిటంటే జాతీయ రహదారుల అభివృద్ధికిగాను కేంద్రప్రభుత్వం ప్రత్యేకంగా ఇప్పటికే పెట్రోలియం ఉత్పత్తులపై రోడ్ డెవలప్‌మెంట్ సెస్‌ను విధిస్తోంది. ప్రస్తుతం ప్రజలు ప్రతి లీటర్ డిజిల్, పెట్రోల్ ధరలో ఏడు రూపాయలను జాతీయ రహదారుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వానికి చెల్లిస్తున్నారు. ఈ టాక్స్ ద్వారా 2018-19 సంవత్సరంలో 17వేల కోట్ల రూపాయలు వసూలు చేసింది. ఈ మొత్తం నిధులు కేంద్రప్రభుత్వానికే చెందుతాయి. నిబంధ





నల ప్రకారం ఈ నిధులను రహదారుల అభివృద్ధికి వినియోగించాల్సి ఉంది. అయితే ఇందుకు విరుద్ధంగా ఈ నిధులను ఇతర అవసరాలకు వినియోగిస్తున్నారు. ఇదే సమయంలో కొత్త వాహనం కొనుగోలు చేసే ప్రతి కొనుగోలుదారుడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన జిఎస్టీ చెల్లిస్తున్నారు. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వాలకు రోడ్‌టాక్స్ చెల్లిస్తున్నారు. (రాష్ట్ర ప్రభుత్వాల టాక్స్ విషయానికి వస్తే ఒక్కొక్క రాష్ట్రంలో ఒక్కొక్క విధానం అమలువుతోంది). తెలుగు రాష్ట్రాల్లో ద్విచక్ర వాహనం కొనుగోలు చేసేవాహన ధరను బట్టి 9శాతం, నాలుగు చక్రాల వాహనం విషయానికి వస్తే 10లక్షల లోపు ధర కలిగిన వాహనాలకు 12 శాతం, 10 లక్షలు ధర దాటిన వాహనాలకు 14 శాతం రోడ్‌టాక్స్‌ను వసూలు చేస్తున్నారు. అంటే 10 లక్షల రూపాయల ఖరీదు చేసే వాహనం కొనుగోలు చేస్తే రోడ్ టాక్స్ నిమిత్తం లక్షకు 14వేలు వంతున లక్షా 14వేల రూపాయలు ప్రజల నుంచి వసూలు చేస్తున్నారు. ఒక వాహనం ఉండగా మరో వాహనం కొనుగోలు చేస్తే అదనంగా రెండు శాతం వసూలు చేస్తారు. అంటే ఇప్పటికే మనకు స్కూటర్ ఉండి, కొత్తగా కారుకొనుగోలు చేస్తే లక్షకి రెండు శాతం వంతున 20వేల రూపాయలు అదనంగా వసూలు చేస్తారు. రాష్ట్ర ప్రభుత్వాలకు చెల్లించే రోడ్‌టాక్స్‌ను రహదారుల నిర్మాణానికి వినియోగించడం ప్రభుత్వాల బాధ్యత. కానీ వాహనాల ద్వారా వచ్చే ఆదాయాన్ని ఇతరత్రా అవసరాలకు వాడుకుంటూ టోల్‌పేరిట మరల టాక్స్ వసూలు చేస్తున్నారు. చిత్తం వచ్చినట్లు టోల్‌టాక్స్‌లు పెంచడమే కాకుండా ఫాస్ట్‌టాగ్ లేని వాహనాలకు రెట్టింపు వసూలు చేస్తున్నారు. అసలు ఫాస్ట్‌టాగ్ విధానం వెనుక కార్పొరేట్ సంస్థలకు మేలు చేసే కుట్రదాగి ఉంది. పైగా ఫాస్ట్‌టాగ్ పేరిటఅకౌంట్లు ఎయిర్‌టెల్, జియోలతోపాటు వివిధ ప్రైవేట్ బ్యాంక్‌లలో ఓపెన్ చేసి వందల రూపాయలు డిపాజిట్ చేయాల్సి వస్తోంది. 2017 సంవత్సరంపు లెక్కల ప్రకారం భారత దేశంలో దాదాపు 25 కోట్లకుపైగా వాహనాలు ఉన్నాయి. ఈ వాహన యజమానులు ఒక్కొక్కరు తమ అకౌంట్లో కనీసం 200 రూపాయలు డిపాజిట్ చేసినా ఆయాబ్యాంక్‌లు, ఎయిర్‌టెల్ వంటి సంస్థలవద్ద ఎటువంటి వడ్డీ చెల్లించాల్సి న అవసరం లేని 5060 కోట్ల రూపాయల ప్రజల డబ్బు నిల్వ ఉండిపోతోంది. కొన్ని సంస్థలు డిపాజిట్ 500 రూపాయలుగా వసూలు చేసేపక్షంలో ఎంత డబ్బు ఆయా సంస్థలకు ఆయాచితంగా లభిస్తుందో అర్థం చేసుకోవచ్చు. కార్పొరేట్ సంస్థలకు వేలకోట్ల రూపాయలు సమకూర్చి పెట్టడంలో భాగంగానే కేంద్రప్రభుత్వం ఫాస్ట్‌టాగ్ విధానాన్ని అమల్లోకి తీసుకువచ్చింది. నిబంధనల ప్రకారం టోల్‌గేట్‌లమధ్య కనీసం 50.కి.మి దూరం ఉండాలి. కానీ దేశంలో అనేక ప్రాంతాలలో 30 లేదా 40కి.మీ దూరంలో కూడా టోల్ గేట్‌లు ఏర్పాటు చేశారు. ఈ కారణంగా కూడా ప్రజలు దోపిడీకి గురవుతున్నారు. ఉదాహరణకి ఆంధ్రప్రదేశ్ ఎన్.టి.ఆర్ జిల్లా కీసర గ్రామంవద్ద టోల్‌గేట్, చిల్లకల్లు గ్రామం వద్ద ఉన్న టోల్‌గేట్ మధ్య దూరం కేవలం 22 కి.మీ మాత్రమే. అంటే ఒక వాహనదారుడు 50కి.మీ దూరంలో రెండు పర్యాయాలు టోల్‌టాక్స్ చెల్లించాల్సి వస్తోంది. ఇంత ఖర్చు చేసినా వాహనదారులకు మాత్రం టోల్‌గేట్‌ల వద్ద వేచి ఉండే పరిస్థితి మెరుగుపడలేదు. టోల్‌గేట్ నిర్వాహకులు నాసిరకం సెన్సార్‌లు వినియోగించడం వల్ల, తరచూ పనిచేయకపోవడంతో పెద్దఎత్తున వేచి ఉండాల్సి వస్తోంది. పండుగల సమయంలో అయితే గంటల కొద్దీ వాహనాలు వరుసలో నిలిచిపోతున్నాయి. ఈ అంశాన్ని ఆసారాగా చేసుకొని టోల్‌గేట్ విధానానికి బదులుగా జిపిఆర్ఎస్ విధానాన్ని ప్రవేశపెట్టి వాహనం జాతీయ రహదారి ఎక్కిన వెంటనే ఎంత దూరం ప్రయాణం చేస్తే అంత దూరానికి టాక్స్ వసూలు చేస్తామని చెబుతున్నారు. ఇక జిపిఆర్ఎస్ ఏర్పాటు పేరిట మరల ఎంత దోపిడీ చేస్తారో చూడాలి.

# మానవుని చేతలతో పర్యావరణ ప్రకోపం

ఐ.ప్రసాదరావు

పంచభూతాలుగా పిలువబడే నింగి, నేల, నిప్పు, గాలి, నీరునే సూక్ష్మంగా పర్యావరణం అని పేర్కొనవచ్చు. వీటి మధ్య సమతుల్యత దెబ్బతినడాన్నే పర్యావరణ కాలుష్యం అని చెప్పవచ్చు. పారిశ్రామిక విప్లవం అనంతరం ప్రపంచవ్యాప్తంగా పర్యావరణ అసామతుల్యం ఏర్పడి, ఈ భూమి మీద నివసించే మానవులతోపాటు ఇతర జీవరాశులు అన్ని పెనుప్రమాదం లోపడ్డాయి. ముఖ్యంగా కాలుష్యం పెరుగుతున్నది. రుతువులు కాలాలు గాడితప్పాయి. వర్షాకాలం ఎండాకాలంగా, ఎండాకాలం వర్షాకాలంగా మారిపోయింది అంటే అతిశయోక్తికాదు. దీనికంతటికి ప్రధాన కారణం మానవుని స్వార్థంతో ప్రకృతి వనరులు దోపిడీ చేస్తున్నారు. అభివృద్ధి పేరుతో అడవులు కొండలు గుట్టలు ధ్వంసం చేస్తూ ప్రపంచంలోని సకల జీవుల మనుగడను ప్రశ్నార్థకం చేస్తున్నారు. అక్రమ మైనింగ్, ఇసుక మాఫియా, మడ అడవులు ధ్వంసం, ప్రకృతి వనరులు ఇష్టారాజ్యంగా దోచేస్తూ మానవుని మనుగడను ప్రమాదంలో పడేస్తున్నారు. జీవవైవిధ్యం కోల్పోతున్నాం. చిన్నచిన్న జీవరాశులు పిచ్చుకలు, తేనెటీగలు వంటివి కనుమరుగు అవుతున్నాయి. శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధిచెందడంతో మానవ నాగరికత అభివృద్ధి చెందడంతోపాటు అదే సమయంలో మనుగడకు ప్రమాద ఘంటికలు మోగుట ప్రారంభమైంది. పెరుగుట విరుగుట కొరకే అనే నానుడి నిజమే అనిపిస్తుంది. ప్రతీ మానవుని జీవితం, జీవరాశి మనుగడ ప్రకృతితో మమేకమై ఉంది. పర్యావరణం మీద ఈ భూమి మీద సమస్త జీవుల మనుగడ,



అభివృద్ధి ఆధారపడి ఉంది అని ఇకనైనా గ్రహించాలి. ఇప్పటికే అభివృద్ధి పేరుతో బ్రెజిల్‌లోని అమెజాన్ అడవులు విధ్వంసం ప్రారంభమయింది. 33 శాతం ఉండవలసిన అడవులు నేడు 21శాతం చేరుట ప్రకృతి ప్రకోపానికి కారణం అని గ్రహించాలి. రియల్‌ఎస్టేట్ వ్యాపారం విరివిగా జరుగుతుంది. దీనికితోడు అభివృద్ధిచెందిన దేశాలు ఆధిపత్య ధోరణితో, సామ్రాజ్యవాద భావనతో ఇతర దేశాలను తమ ఆధీనంలో ఉంచుకోవటం కోసం, ప్రకృతి సంపద దోచుకునే ఉద్దేశ్యంతో తరచూ యుద్ధాలకు, దాడులకు తెగబడుతూ పర్యావరణ కాలుష్యానికి ఆజ్యంపోస్తున్నాయి. కర్బన్ ఉద్గారాలు హెచ్చు స్థాయిలో గాలిలోకలుస్తూ వాతావరణ కాలుష్యాన్ని పెంచుతున్నాయి. ప్రపంచ ఆరోగ్యసంస్థ నివేదిక ప్రకారం ప్రతీ సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా 70 లక్షల మంది గాలి కాలుష్యంతో మరణిస్తున్నారు అని తెలిపింది. ప్రకృతి విధ్వంసం పరాకాష్ఠకు చేరింది. భవిష్యత్తు మానవ, జీవరాశుల మనుగడ ప్రమాదం అంచున నిలబడి ఉంది. ఇకనైనా అందరూ ఆలోచన చేయాలి. ఇక ఈ శతాబ్దంలో ఉద్భవించి, ప్రపంచవ్యాప్తంగా విస్తరించిన, ప్లాస్టిక్ మొత్తం యావత్ ప్రపంచానికి ముఖ్యంగా పర్యావరణ కాలుష్యానికి పెను సవాల్‌గా నిలిచింది. ప్లాస్టిక్ వ్యర్థాలు, కంప్యూటర్ వ్యర్థాలు (ఈ-వేస్ట్) మెడికల్, ఆహార వ్యర్థాలు ఈ భూగోళం అంతా విస్తృతంగా వ్యాప్తి చెందుతూ రకరకాల కాలుష్యాలకు కారణం అవుతుంది. ఇక రేడియేషన్ ప్రభావం పర్యావరణాన్ని పాడుచేస్తూ, ప్రజల ఆరోగ్యంతో చెలగాటంఆడుతున్నది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అన్నిదేశాలు పర్యావరణ, అటవీ చట్టాలు సక్రమంగా అమలు చేసి, భవిష్యత్తు తరాలకు జీవులకు మంచి వాతావరణం అందించాలి.

# టిడిపి మద్దతుతో రాష్ట్రానికి మేలు జరిగేనా?

సుంకవల్లి సత్తిరాజు

దేశవ్యాప్తంగా గత మార్చి 16వ తేదీన ప్రారంభమైన ఎన్నికల మహా క్రతువు జూన్4వ తేదీతో పరిసమాప్తమైనది. నరాలు తెగే ఉత్కంఠతతో ఎదురు చూసిన ఎన్నికల ఫలితాలు అభ్యర్థుల తలరాతలను మార్చేశాయి. పాలకుల పీఠాన్ని కదిలించాయి. తమకు ఎదురు లేదని శాసించిన నాయకులను శంకరగిరి మాన్యాలు పట్టించాయి. కేంద్రంలోను, రాష్ట్రాల్లోను తమకు తిరుగులేదని భావించిన నాయకుల భవితవ్యాన్ని మార్చేశాయి. తిరుగులేని ఆధిపత్యాన్ని చెలాయిస్తూ, అత్యంత శక్తివంతమైన నాయకుడిగా ప్రపంచం చేత గుర్తించబడిన నరేంద్రమోడీ సైతం బిజెపికి తగినంత మెజారిటీ తీసుకురాలేకపోయారు. అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్‌లో బిజెపి దారుణంగా దెబ్బతిని, గత ఎన్నికల్లో సాధించిన 30 సీట్లను కోల్పోయి, కేవలం 37 సీట్లకే పరిమితం కావడం, అయోధ్య రాముడు కొలువైన ఫైజాబాద్ లోక్‌సభ స్థానాన్ని ప్రత్యర్థి పార్టీకి అప్పగించడం, మోడీ పోటీ చేసిన వారణాసిలో సైతం గతంలో కంటే మెజారిటీ గణనీయంగా తగ్గడం మోడీ వ్యక్తిగత ప్రతిష్టకు భంగకరంగా మారింది. ఇదే సందర్భంలో 80 సీట్లు గల ఉత్తరప్రదేశ్‌లో ఇండియా కూటమి 43సీట్లు సాధించడం విశేషం. ఉత్తరప్రదేశ్‌తోపాటు, రాజస్థాన్, హర్యానా, పంజాబ్, మహారాష్ట్రల్లో కూడా బిజెపికి ఎదురుదెబ్బ తగిలింది. మధ్యప్రదేశ్, హిమాచల్‌ప్రదేశ్, ఢిల్లీలో బిజెపి క్లీన్‌స్వీప్ చేయగా, ఢిల్లీలో ఆప్ పరాజయం కేజ్రీవాల్ పట్ల ప్రజలకున్న అభిప్రాయాన్ని తేటతెల్లం చేసింది. రాజస్థాన్, పంజాబ్, తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో ఇండియా కూటమి ప్రభావం చూపింది. తెలంగాణలో భారత రాష్ట్ర సమితి ఖాతా తెరవలేదు. చాలా చోట్ల డిపాజిట్లు కోల్పోయింది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలైన భారతీయ రాష్ట్రసమితికి ఈఫలితాలే మూలిగే నక్కపై తాటి పండు పడ్డ చందంగా మారాయి. అహంకార రాజకీయాలకు ఈ ఘోర ఓటమి ఒకగుణపాఠం. గతంలో తెలంగాణలో నాలుగు స్థానాలు గెలుచుకున్న బిజెపి ఇప్పుడు 8 స్థానాలను గెలుచుకుంది. గతంలో మూడు స్థానాలు గెలిచిన కాంగ్రెస్ ఈసారి 8 స్థానాలు గెలుపొందింది. తెలంగాణాలో బిజెపి, కాంగ్రెస్ పార్టీలు చెరో ఎనిమిది లోక్‌సభ స్థానాలను గెలుపొంది, గతంలోకంటే తమ పరిస్థితిని మెరుగుపరుచుకున్నాయి. కర్ణాటకలో గతంలో కంటే కాంగ్రెస్ ఎక్కువ లోక్‌సభ స్థానాలు గెలుచుకున్నప్పటికీ ప్రస్తుతం అక్కడ అధికారంలో ఉన్న కారణంగా ఈ ఫలితాలు అసంతృప్తిని కలిగించాయనడంలో సందేహం లేదు. కర్ణాటకలో బిజెపి కూడా ఆశించినంత మేర ఫలితాలు సాధించలేదు. మధ్యప్రదేశ్‌లో విజయ దుందుభి మోగించింది. ఒడిశాలో నవీన్ పట్నాయ్ నేతృత్వంలోని 24 సంవత్సరాల బిజెడి పాల నకు బిజెపి చరమగీతం పాడింది. తమిళనాడులో స్టాలిన్ ఆధ్వర్యంలోని డియంకె తన సత్తా చాటి ఇండియా కూట మికి బలిమిని చేకూర్చింది. మహారాష్ట్రలో కూడా బిజెపి ఈసారి 20సీట్లను కోల్పోయి కేవలం 21 స్థానాలకు పరిమి తమైనది. పశ్చిమ బెంగాల్‌లో మమతా బెనర్జీ ఆధిపత్యాన్ని మోడీ నిలువరించలేకపోయారు. ఇక ఆంధ్రప్రదేశ్‌లో తెలుగు దేశంపార్టీ శాసన సభ ఎన్నికల్లో చరిత్రసృష్టించింది. ఒంటరిగానే 135అసెంబ్లీ సీట్లను, 16 లోక్‌సభ స్థానాలను గెలుచు కోవడం సాధారణ విషయం కాదు. బిజెపి, జనసేన పార్టీలతో కూడిన ఎన్డీయే కూటమి ఆంధ్రప్రదేశ్‌లో 164అసెంబ్లీ, 21 లోక్‌సభ స్థానాలను గెలుచుకుని సంచలనం సృష్టించింది. ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలో ఉన్న వై.సి.పి కేవలం 11 అసెంబ్లీ స్థానాలు గెలుచుకొని, ప్రతిపక్ష హోదాను కూడా సాధించలేకపోయింది. కేవలం 4లోక్‌సభ సీట్లను గెలుచుకుని తన పూర్వ వైభవంకోల్పోయింది. ఇక ఆంధ్రప్రదేశ్‌లోనూ, కేంద్రంలోనూ త్వరలో ప్రభుత్వాలు ఏర్పడబోతున్నాయి. 2024 ఎన్నికలకు ముందుచోటు చేసుకున్న అనేక పరిణామాల నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ జనసేనతో కలిసి బిజెపినేతృత్వంలోని ఎన్డీయే కూటమిలోచేరి అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో చారిత్రాత్మక విజయం సాధించడం జరిగింది. 543స్థానాలు లోక్‌సభలో బిజెపి తర్వాత ఎన్డీయే కూటమిలో 16సీట్లతో అతిపెద్ద పార్టీగా తెలుగుదేశం ఆవిర్భవించింది. బీహార్ ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్ ఆధ్వర్యంలోని జెడియు 12 సీట్లతో తర్వాత స్థానంలో నిలిచింది. అయితే 18వ లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి గతంలో మాదిరిగా స్పష్టమైన ఫలితాలను సాధించలేకపోయింది. మిత్రపక్షాల సాయంలేకుండా కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే స్థితిలో లేదు. ఇండియా కూటమి సాధారణ మెజారిటీ 39 సీట్ల దూరంలో ఉంది. బిజెపి సొంతంగా ప్రభుత్వం ఏర్పాటు చేసే స్థితిలోలేకున్నా, ఎన్డీయే మిత్రపక్షాలతో కలిసి 293 సీట్లతో మోడీ మూడవ సారి ప్రధానిగా బాధ్యతలు స్వీకరించారు. ఎన్డీయే సమావేశానికి ముందు చంద్రబాబు, నితీశ్‌కుమార్‌లను ఇండియా కూటమి సంప్రదించినట్లు వార్తలు వెలువడినా ఎన్డీయేవైపే తెలుగుదేశం మొగ్గుచూపిం ది. చంద్రబాబు, నితీశ్‌కుమార్‌ల తమకున్న మొత్తం 28సీట్లతో బయటకొచ్చి, ఇండిపెండెంట్లు, ఇతరులకు గల 17 సీట్లతో ఇండియా కూటమితో కలిసి కేంద్రంలో ప్రభుత్వ ఏర్పాటు చేసే అవకాశం ఉన్నా, చంద్రబాబు ఎన్డీయే కూటమి పట్ల మక్కువ చూపడంఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా చంద్రబాబుకు తప్పని సరి. ఇండియా కూటమిలోని భిన్నవైరుధ్యాలు గల తృణమూల్ కాంగ్రెస్, సమాజ్ వాది పార్టీ, డిఎంకెలాంటి పార్టీల వలన భవిష్యత్తులో ఎదురయ్యే ఇబ్బందులను ముందే పసిగట్టిన చంద్రబాబు ఇండియా కూటమికి దగ్గరకాలేకపోయారనే రాజకీయ విమర్శలకు వాదన. గతంలో జరిగిన పరిణామాలు ఈ విషయాన్ని తేటతెల్లం చేస్తున్నాయి. ఈవిషయాన్ని గుర్తించే చంద్రబాబు ఎన్డీయేకు మద్దతునిస్తూ కేంద్ర ప్రభుత్వ ఏర్పాటులో మరోమారు కింగ్‌మేకర్‌గా అవతరించారు. కాంగ్రెస్ కూటమికూడా ప్రభుత్వ ఏర్పాటుకుదూరంగా ఉన్నట్టు ప్రకటించడంతో ఎన్డీయే ప్రభుత్వ ఏర్పాటు సులభతరమైనది. గతంలో వాజ్‌పాయ్ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వానికి చంద్రబాబు ప్రభుత్వం పూర్తిస్థాయిలో మద్దతునిచ్చి, కేంద్ర సహకారంతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధిపథంలో నడిపించిన విషయం విదితమే. అయితే మోడీ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌ను గతపదిసంవత్సరాలుగా పట్టించుకోలేదనే విమర్శల నేపథ్యంలో ప్రస్తుతంచంద్రబాబు మద్దతుతో మరో పర్యాయం మోడీ కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న దృష్ట్యా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రయోజనాలను కేంద్రం పట్టిం చుకుంటుందా? రాష్ట్ర విభజన వలన నష్టపోయిన ఆంధ్ర ప్రదేశ్‌కుప్రత్యేక హోదా లభిస్తుందా? అమరావతి రాజధాని నిర్మాణానికి సాయం చేస్తుందా? పోలవరానికి సహకరించి న నిధులు సమకూర్చుతుందా? విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ నిర్ణయాన్ని మార్చుకుంటుందా? అప్పుల కుప్పగా మారిన రాష్ట్రానికి నిధులు సమకూర్చుతుందా? రుణ పరిమితిని పెంచి ఆదుకుంటుందా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఏదిఏమైనప్పటికీ కేంద్ర సహకారం లేకుండా రాష్ట్రం నిలదొక్కుకునే పరిస్థితులు లేవు. ఈ నేపథ్యంలో కేంద్రం, ఆంధ్రప్ర దేశ్ విషయంలో తగిన శ్రద్ధ చూపడం అవసరం. జూన్ 12వ తేదీన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయబోతున్న చంద్రబాబుపై ఎన్నో బాధ్యతలున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో ఆర్థిక పరిస్థితులను గాడిలో పెట్టడం ఆషామాషి వ్యవహారం కాదు. రాజధాని లేనిరాష్ట్రంలో రాజధాని నిర్మించడం, పోలవరం ప్రాజెక్టును పూర్తిచేయడం యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం, ఎన్నికల వాగ్దానాలు నెర వేర్చడం చంద్రబాబు ముందున్న లక్ష్యాలు. ఈ లక్ష్యాలను నెరవేర్చడం కత్తిమీద సాము లాంటిది. కొత్త ముఖ్యమంత్రి ఎలా తన ముందున్న సమస్యలను అధిగమిస్తారో వేచి చూడాలి.

11-6p6exHMNWJQE.qxd:11-6p6exHMNWJQE.qxd 1/1/02 7:25 AM Page 1



# మోడీ మూడో సర్కారులో ఏడుగురు మహిళా మంత్రులు



**న్యూఢిల్లీ, జూన్ 10:** ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలో ఆదివారం ఏర్పడిన మూడో ప్రభుత్వంలో 72 మంది కేంద్రమంత్రులు ఉన్నారు. వీరిలో ఏడుగురు మహిళలు. గతంలో ఆర్థిక, రక్షణ శాఖలు నిర్వహించిన రాజ్యసభ సభ్యురాలైన నిర్మలాసీతారామన్‌తోపాటు జార్ఖండ్‌లోని కోడెర్మా ఎంపిగా రెండుసార్లు గెలిచిన అన్నపూర్ణాదేవి కేబినెట్ మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. గత ప్రభుత్వంలో అన్నపూర్ణాదేవి విద్యాశాఖ సహాయమంత్రిగా ఉన్నారు. కాగా, ఉత్తరప్రదేశ్‌లో బిజెపి మిత్రపక్షమైన అప్నాదళ్ (సోనేవాల్) అధినేత్రి అనుప్రియా పటేల్ కేంద్ర సహాయ మంత్రిగా ఆదివారం ప్రమాణస్వీకారం చేశారు. మోడీ తొలి ప్రభుత్వంలో ఆరోగ్యయ కుటుంబ సంక్షేమ శాఖ సహాయమంత్రిగా ఆమె పనిచేశారు. మోడీ రెండో ప్రభుత్వంలో వాణిజ్యం, పరిశ్రమల శాఖ సహాయమంత్రిగా ఉన్నారు. ఈ లోక్‌సభ ఎన్నికల్లో ఆమె పార్టీ గెలిచిన ఎంపి స్థానాల సంఖ్య రెండు నుంచి ఒకటికి పడిపోయింది.

మరోవైపు 30 యేళ్ల రక్షాఖడ్సే మరో కేంద్ర సహాయమంత్రిగా ఆదివారం ప్రమాణస్వీకారం చేశారు. మహారాష్ట్రకు చెందిన రాజకీయ నేత ఏక్‌నాథ్ ఖడ్సే కోడలైన ఆమె రేవర్ నుంచి మూడుసార్లు ఎంపిగా గెలిచారు. గతంలో సర్పంచ్‌గా, జిల్లా పరిషత్ సభ్యురాలిగా ఆమె పనిచేశారు.

కర్ణాటక నుంచి రెండుసార్లు బిజెపి ఎంపిగా విజయం సాధించిన శోభా కరంద్లాజే కూడా కేంద్ర సహాయమంత్రిగా ఆదివారం ప్రమాణస్వీకారం చేశారు. గత ప్రభుత్వంలో కూడా ఫుడ్ ప్రాసెసింగ్, పరిశ్రమలు, వ్యవ సాయం, రైతుల సంక్షేమ శాఖల సహాయం మంత్రిగా ఆమె ఉన్నారు.కాగా, మధ్యప్రదేశ్‌లోని ధార్ ఎంపి స్థానం నుంచి రెండుసార్లు ఎంపిగా గెలిచిన సావిత్రి ఠాకూర్ ఆదివారం కేంద్ర సహాయమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. మోడీ మూడో ప్రభుత్వంలో తొలిసారి మంత్రి పదవిని ఆమె చేపట్టారు. మధ్యప్రదేశ్‌లోని భావ్‌నగర్ ఎంపిగా గెలిచిన 57 యేళ్ల నిముబెన్ భంబనియా కూడా తొలిసారి కేంద్ర సహాయ మంత్రిగా ఆదివారం ప్రమాణస్వీకారం చేశారు. మాజా ఉపాధ్యాయురాలైన ఆమె గతంలో భావ్‌నగర్ మేయర్‌తోపాటు స్థానిక బిజెపిలో పలు పదవులు చేపట్టారు. మరోవైపు మోడీ మూడో ప్రభుత్వంలో కేంద్రమంత్రులుగా ఏడు గురు మహిళలు ఉండగా, గత ప్రభుత్వం పది మంది మహిళా మంత్రులు ఉన్నారు. ఈ యేడాది లోక్‌సభ ఎన్నికల్లో మొత్తం 74 మంది మహిళలు ఎంపిలుగా గెలిచారు. అయితే 2019లో ఎన్నికైన 78మందితో పోలిస్తే ఈసారి మహిళా ఎంపిల సంఖ్య స్వల్పంగా తగ్గింది.



## షేక్ హాసీనాను కలిసిన సోనియా కుటుంబం

**న్యూఢిల్లీ, జూన్ 10:** బంగ్లాదేశ్‌ప్రధాన మంత్రి షేక్ హాసీనా కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ అధ్యక్షు రాలు సోనియా గాంధీని కలుసుకున్నారు. డిల్లీలో ఆమె బసచేసిన నివాసానికి వెళ్లిన సో నియా ఆమెను ఆప్యాయంగా ఆలింగనం చేసు కున్నారు. అక్కడే ఉన్న ఎఐసిసి మాజీ అధ్య క్షుడు ఎంపి రాహుల్‌గాంధీ, సోనియా కుమార్తె ఎఐసిసి ప్రధానకార్యదర్శి ప్రియాంక గాంధీలు కూడా హాసీనాకు నమస్కరించి ఆలింగనం చేసుకున్నారు. నేతలమధ్య సుదీర్ఘసమయం ఇండో బంగ్లాదేశ్ బంధంపై చర్చలు జరిగాయి. పరస్పర నమ్మకం, సహకారం, పరస్పర అభి వృద్ధికి సంబంధించిన అనేక అంశాలు వారిమధ్య చర్చకు వచ్చాయి. ఎన్డీయే నాయకునిగా నరేం ద్రమోడీ మూడోసారి ప్రధానిగా ప్రమాణం చేసిన వేడుకకు బంగ్లాప్రధాని తన ప్రతినిధిబృందంతో హాజరయ్యారు. 76 ఏళ్ల షేక్ హాసీనా ఈ ఏడాది జనవరిలోనే ప్రధానమంత్రిగా ఎన్నిక య్యారు. కొత్తప్రభుత్వం కలిసి పని చేస్తామని రెండు దేశాలమధ్య అభివృద్ధి పరస్పర సహకారం మరింత పటిష్ఠంచేసుకునే విధంగా భారత్ బంగ్లా స్నేహబంధం కొనసాగుతుందని ఆదేశ విదేశాంగ మంత్రి హసన్ మహమూద్ వెల్లడిం చారు. ప్రమాణస్వీకారం తర్వాత ప్రధాని మోడీని తమ దేశానికి రావాలని హాసీనా ఆహ్వా నించారు. అం తకుముందు భారతరత్న పుర స్కార గ్రహీత పార్టీ సీనియర్ నాయకుడు ఎల్‌కె అద్వానిని ఆయన నివాసంలో మర్యాద పూర్వ కంగా కలుసుకున్నారు.

## నిశ్శబ్ద సునామీలో వైఎస్సార్సీ కొట్టుకుపోయింది

**- రాష్ట్రంలో తొలి అన్న క్యాంటీన్ ప్రారంభించిన ఎమ్మెల్యే బాలయ్య**



వృద్ధురాలికి అన్నం తినిపిస్తున్న బాలయ్య

**హిందూపురం, జూన్ 10 ప్రభాతవార్త** ఆంధ్ర ప్రదేశ్‌లో ప్రజలు నిశ్శబ్ద సునామీ సృష్టించారని అందులో వైసిపి కొట్టుకుపోయిందని స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అభివర్ణించారు. తన జన్మదినం సందర్భంగా సోమవారం వివిధ కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఎన్టీఆర్ ఆరోగ్య రథాన్ని ప్రారంభించిన అనంతరం రాష్ట్రంలో తొలి అన్న క్యాంటీన్‌ను పునఃప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడ వృద్ధులకు స్వయంగా బాలకృష్ణ అన్నం, మిఠాయిలు తినిపించారు. ఈ సందర్భంగా బాలయ్య మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి బాటన నడిపించే సమయం ఆసన్నమైందని చంద్రబాబు పాలనలో రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు. అనంతరం జెవిఎస్ ప్యాలెస్‌లో వేలాది మంది అభిమానుల మధ్య ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను కట్ చేశారు. జై బాలయ్య నినాదాలతో ఆ పరిసర ప్రాంతాలు మారుమ్రోగాయి. నియోజకవర్గం వ్యాప్తంగా పార్టీ శ్రేణులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు.

## గుంటూరు లాం ఫారంలో ప్రారంభమైన మిరప విత్తనాలు అమ్మకం

**- ఉద్యాన పరిశోధనా స్థానం ప్రధాన శాస్త్రవేత్త (హార్టీ),హెడ్ గిరిధర్ వెల్లడి**

**అమరావతి, జూన్ 10, ప్రభాతవార్త ప్రతినిధి:** గుంటూరు లాం ఫారంలో ఈనెల 13 తేదీ నుంచి ఎల్‌సిఎ-625, ఎల్‌సిఎ-643 మిరప రకాల ఫాండేషన్ విత్తనం అమ్మకాలు జరపనున్నట్టు పరిశోధనా స్థానం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ కె.గిరిధర్ తెలిపారు. వీటిలో ఎల్‌సిఎల-643 రకం కాయలు బాగా పొడవుగా, లావుగా అధిక ఘాటు, రంగు కలిగి ఎండిన కాయలు బ్యాడిగ రకం వలే ముడతలు కలిగి ఉంటుందని తెలిపారు. ఈ రకం పచ్చిమిరప మరియు ఎండు మిరపకు అనువైనదిగా తెలిపారు. ఎల్‌సిఎ-625 రకం కాయలు మధ్యస్థ పొడవుతో ఉండి, అధికమైన ఘాటుతో మంచి రంగును కలిగి ఉంటాయని తెలిపారు. కోత ఆలస్యమైనప్పటికీ కాయ రంగును కోల్పోదని తెలిపారు. కాయ నిల్వలో కూడా 2,3 నెలలు రంగును కోల్పోకుండా ఉంటుందని వివరించారు. బెట్టను తట్టుకోగల రకమని, ఎద పెట్టి నాటుకోవటానికి వీలుగా అనుకూలంగా ఉండే రకమని తెలిపారు. విత్తనాలు కొనదలిచ్చిన రైతులు నేరుగా ఉద్యాన పరిశోధనా స్థానం, లాం ఫాంలో ప్రతి రోజు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటలలోపు విత్తనం లభ్యత ఉన్నంత వరకు పొందవచ్చని తెలిపారు. కాగా రెండో శనివారం, ప్రతి ఆదివారం శెలవుదినాలని తెలిపారు. కిలో విత్తనం ధర రూ.1,200 అని తెలిపారు. పైన తెలియజేసిన మిరప విత్తనాలు కేవలం ఉద్యాన పరిశోధనా స్థానం, లాంఫారం నుంచి మాత్రమే పొందగలని పేర్కొన్నారు. కాగా అవేపేర్లతో బయట ఎవరైనా ఈ విత్తనాలు అమ్మజూపినట్లయితే రైతులు వాటిని ఖరీదు చేసిమోసపోవద్దని గిరిధర్ విజ్ఞప్తి చేశారు. మరిన్ని వివరాలకు 99898 09443, 73826 33661 ఫోన్లను సంప్రదించవచ్చని తెలిపారు.

## వైజాగ్ వెళ్లే వాహనాలను చిల్లకల్లు నుండి దారి మళ్లింపు



**జగ్గయ్యపేట, జూన్ 10, ప్రభాతవార్త :** రాష్ట్ర నూతన ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం గన్నవరం వద్ద ఏర్పాటుచేస్తున్న సందర్భంగా వైజాక్‌కు వెళ్ళే వాహనాల దారి మళ్ళింపు ఏర్పాట్లను ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం చిల్లకల్లు పోలీసులు నిర్వహిస్తున్నారు. ఈనెల 12వ తేదీ ప్రమాణ స్వీకారం ఉన్నందున హైదరాబాద్ వైపు నుండి విశాఖపట్నం వైపు వెళ్ళే వాహనాలను జగ్గయ్యపేట మండలం చిల్లకల్లు వద్ద విజయవాడవైపుకు వెళ్ళనీయ కుండా వత్స వాయి,

బోనకల్లు వైపుకు ట్రాఫిక్ మళ్ళించేందుకు పోలీసులు ఏర్పాట్లు చేశారు. భారీ వాహనాల దారి మళ్ళింపు ప్ర క్రియ రెండు రోజులపాటు ఉంటుందని చిల్లకల్లు ఎస్ఐ సతీష్ తెలిపారు.

# జనసేనకు ఎన్ని?

>> దగ్గరల్లోని ఐటీపార్కు ప్రాంత మైదానంలో ఏర్పాటు చేసే భారీ బహిరంగసభలో సిఎంగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు.ఇప్పటికే ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు వేగవంతంగా జరుగుతున్నాయి.ఇక మంత్రివర్గంలో జిల్లాల వారికి ఎవరెవరికి అవకాశం కల్పించాలనే దానిపై చంద్రబాబు కసరత్తు ముమ్మరం చేసారు.సీనియర్ నేతలతో చర్చలు ఆరంభించారు.ఇప్పటికి జెఎస్పీకి ఎన్ని మంత్రి పదవులు ఇవ్వాలి,బిజెపి నుంచి ఎందరికి అవకాశం కల్పించాలనే అంశంపై ఆయన ఆ రెండు పార్టీల నాయకులతో చర్చించి ఒక అవగాహనకు వచ్చారు.పవన్‌తో కలిపి జనసేనకు నాలుగు మంత్రి పదవులు ఇచ్చే అవకాశం ఉందంటున్నారు.భారతీయ జనతా పార్టీకి ఒక మంత్రి పదవి దక్కే అవకాశం ఉందంటున్నారు.జనసేనలో మండలి బుద్ధప్రసాద్, కొణతాల రామకృష్ణ, నాదెండ్ల మనోహర్‌లకు కచ్చితంగా మంత్రి పదవి దక్కుతుందనే ప్రచారం జరుగుతుంది. మిగిలిన ఒకరు ఎవ్వరో వెల్లడి కావాల్సి ఉంది,బిజెపి నుంచి యలమంచిలి సత్యనారాయణ (సుజన చౌదరి)/ సత్యకుమార్‌లో ఒక్కరికి ఛాన్స్ లభించే అవకాశం ఉందంటున్నారు. భాగస్వామ్య వర్గాలకు మంత్రి పదవులు కేటాయించిన తరువాత టిడిపిలో 20మందికి మంత్రి పదవులు లభించే అవకాశం ఉంది.అచ్చెన్ననాయుడు,గోరంట్ల బుచ్చయ్య చౌదరి వంటి ఇద్దరు ముగ్గురు సీనియర్స్‌కు తప్పించి మంత్రివర్గంలో సీనియర్ నేతలకు అవకాశం దక్కకపోవచ్చు అంటున్నారు.ఎక్కువగా యువకులకు, వారిలో కనీసం ముగ్గురు తగ్గకుండా మహిళలకు అవకాశం కల్పించాలనుకుంటున్నా రంటున్నారు. నందిగామ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య, వంగలపూడి వనితల్లో ఒకరి స్త్రీ శిశుసంక్షేమ శాఖ ఇస్తారంటున్నారు.అయితే జగ్గయ్యపేట శాసనసభ్యుడు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) గతంలో రెండు పర్యాయాలు ఎంఎల్‌ఏగా చేసారు.ఇప్పుడు తాజాగా ఎంఎల్‌ఏగా ఎన్నికయ్యారు. టిడిపి రాష్ట్ర కోశాధికారిగా ఉన్న తాతయ్యకు వైశ్యసామాజిక వర్గంలో మంచిపట్టు ఉంది.ఆయనకు మంత్రి పదవి ఇస్తే సౌమ్యకు మంత్రి పదవి దక్కే అవకాశంలేదు.ఏలూరు జిల్లా నుంచి మాజీ మంత్రి పార్ధసారధికి,ఎన్టీఆర్ జిల్లా నుంచి విజయవాడ తూర్పు ఎంఎల్ఏ గద్దెరామ్మోహనరావు/ వసంత కృష్ణప్రసాద్/ బొండా ఉమామహేశ్వరరావుల్లో ఒక్కరికి అవకాశం దక్కేవీలుంటుందంటున్నారు.కృష్ణాజిల్లాలో బందరు శాసనసభ్యుడు కొల్లు రవీంద్రకుగాని,పెనమలూరు శాసనసభ్యుడు బోడే ప్రసాద్‌గాని అవకాశం లభించే అవకాశం ఉంది.చంద్రబాబు పార్టీ పరంగా కాకుండా మంత్రివర్గంలో పార్లమెంటు నియోజకవర్గానికి ఒక్కటి తగ్గకుండా మంత్రి పదవులు ఇచ్చే ఆలోచన చేస్తున్నారంటున్నారు. ఏపీలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి,బిజెపీ,జనసేన కూటమికి మొత్తం అసెంబ్లీ స్థానాలు 175లో 164 లభించాయి,వీటిలో జనసేనకు 21 స్థానాలు,బిజెపికి 8 స్థానాలు లభించాయి.వీరి నుంచి సీఎంతో కలిపి 26 మంది మంత్రివర్గం ఏర్పాటు కావాల్సి ఉంది.మొదట మంత్రివర్గంలో పవన్ చేరతారా? అనే అంశంపై అనుమానాలు వ్యక్తమైనప్పటికి,ఆయన ఢిల్లీలో ఎన్డీఏ ప్రభుత్వ ప్రమాణ స్వీకారం అనంతరం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రమంత్రి వర్గంలో చేరుతున్నట్లు స్పష్టం చేసారు.ఈ క్రమంలో పవన్‌తో పాటు బిజెపి నాయకత్వం రాష్ట్ర మంత్రివర్గ నిర్మాణం విషయంలో పూర్తి స్వేచ్ఛను చంద్రబాబుకు ఇస్తున్నట్లు ప్రకటించారు.అంతే కాకుండా అవసరమనుకుంటే ఒక్కటి,రెండు మంత్రి పదవులు వదులకోవడానికి జనసేన సముఖత తెలిపింది.అటువంటి సందర్భంలో స్పీకరు/ డిప్యూటీ స్పీకరు అవకాశాలు కల్పించాలని కోరినట్లు చెబుతున్నారు.ఇక చంద్రబాబు టిడిపి నుంచి మంత్రి పదవులు ఎంఎల్‌ఏలకే ఇస్తారా!,ఎంఎల్‌సీలకు అవకాశం కల్పిస్తారా చర్చనీయాంశంగా ఉంది.

## దుర్గమ్మ సేవలో ప్రముఖులు- నిత్యాన్నదానానికి విరాళం

**ఇంద్రకీలాద్రి, జూన్ 10, ప్రభాత'వార్త' :** దుర్గమ్మను సోమవారం రాష్ట్ర దేవదాయ శాఖ ప్రధాన కార్యదర్శి ఆర్ కరికాల వల్లవన్, ఏపి ప్రభుత్వ ఆరోగ్య, వైద్య మరియు కుటుంబ సంక్షేమశాఖ కార్యదర్శి ఎం రవిచంద్ర వంటి ప్రముఖులు దర్శించుకున్నారు. వారికి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఒ కెఎస్ రామారావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారికి దుర్గమ్మ ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు. దుర్గమ్మ ఆలయంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి నూజివీడుకు చెందిన లీలవెంకట సత్య సుబాష్ మరియు ఆయనకుటుంబ సభ్యులు రు.1,10,116ల విరాళాన్ని సోమవారం అందించారు. వారికి దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారికి దుర్గమ్మ ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

**- భక్తులను రంజింపచేసిన నృత్యనీరాజనం:** దుర్గమ్మ ఆలయంలో జరిగే నృత్యనీరాజనం భక్తులను రంజింపచేసింది. ఈ కార్యక్రమంలో మంజుశ్రీ నృత్యాలయ కు చెందిన కె మంజుశ్రీ శిష్యబృందం నృత్య ప్రదర్శన సోమవారం భక్తులను అలరించింది.

గణేశ పంచరత్నం, అదివో అల్లదివో, రాజరాజేశ్వరి అష్టకం, కాలభైరవాష్టకం, అష్టలక్ష్మి, శివపంచాక్షరి స్తోత్రం, పలుకేబంగారుమాయెనా, కాళింగనర్తన, తిల్లానా, శివతరంగం, నవదుర్గస్తోత్రం, నారాయణీయం, ఒకపరి ఒకపరి, గజవదనా, భో శంభో వంటి ప్రముఖ కీర్తకనలకు భక్తులను అలరిస్తూ కళాకారులు నృత్య అభినయం ప్రదర్శించారు.



రవిచంద్ర దంపతులకు దుర్గమ్మ చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

## ఊపిరి పోసుకుంటున్న అమరావతి

>> చర్యలు తీసుకుంటున్నారు. అమరావతికి వచ్చే రోడ్ల గతంలో ధ్వంసం చేశారు. వీటని తిరిగి నిర్మించేందుకు టెండర్లను ఆహ్వానిం చాలని నిర్ణయించారు. సగంలో నిలిచి పోయిన భవనాలను యుద్ధ ప్రాతి పదికపై పూర్తి చేయడానికి కంట్రాక్టలతో సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికే ఈ ప్రాంతంలో సచివాలయం, హైకోర్టు పనిచేస్తోంది. టిటిడి ఆధ్వర్యంలో నిర్మించిన వెంకటేశ్వర ఆలయం దాదాపుగా పూర్తి అయ్యింది. ఈ పనులన్నీ ఒకటి రెండు నెలల్లో పూర్తి చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. అధికారుల బృందం అమరావతిలోనే బస చేసి పనులను పర్యవేక్షిస్తోంది. అమరావతికి శంకుస్థాపన చేసి 9 సంవత్సరాలు గడిచింది. జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్న మరుక్షణం నుంచి ఇక్కడ పూర్తి స్థాయిలో పనులు అర్థాంతరంగా నిలిపివేశారు. చంద్రబాబునాయుడు హయాంలో సుమారు 20 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. సిఆర్‌డిఏ ఆధ్వర్యంలో సుమారు 28 మంది రైతుల నుంచి 34 వేల 385 ఎకరాలు సేకరించారు. అమరావతి అభివృద్ధికి ముందుకు వచ్చిన రైతులకు ఏటా ఎకరానికి 50 వేల రూపాయల చొప్పున చెల్లించాలని, ఏటా పది శాతం ఈ మొత్తాన్ని పెంచాలని నిర్ణయించారు. అయితే గత ఐదు సంవత్సరాలుగా రైతులకు ఎలాంటి మొత్తం చెల్లించలేదు. అదేవిధంగా ఈ భూములపై ఆధారపడ్డ కూలీల కుటుంబాలకు నెలవారీ పింఛన్ ఇవ్వాలని అంగీకరించినా వారికి కూడా డబ్బు ఇవ్వలేదు. 2015లో అక్టోబర్ 22న ప్రధాని నరేంద్రమోడీ అమరావతికి శంకుస్థాపన చేశారు. 2017 నుంచి సచివాలయం, ఇతర ప్రభుత్వ కార్యాలయాలు అందుబాటులోకి వచ్చాయి. 2019 నుంచి హైకోర్టులో కార్యకలాపాలు ప్రారంభమయ్యాయి. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ క్వార్టర్స్ పనులు దాదాపు 80 శాతం పూర్తయ్యాయి. ఐఎఎస్, ఐపీఎస్ అధికారుల కోసం నిర్మించిన నివాసాలు 90 శాతం పూర్తయ్యాయి. కిందిస్థాయి ఉద్యోగుల కోసం నిర్మించిన నివాసగృహాలు కూడా 60 శాతం పూర్తయ్యాయి. జడ్జీల కోసం నిర్మించి కాలనీలో గృహాలు 25 శాతం పూర్తయ్యాయి. అమరావతిలో మొత్తం నిర్మించిన భవనాల్లో 30 శాతం వరకు కేవలం విద్యుత్ కనెక్షన్లు, పైప్‌లైన్లు వేస్తే సరిపోతుంది. అలాంటి స్థితిలో ఒక్కసారిగా నిర్మాణాలు ఆగిపోవడంతో అవి శిథిలావస్తకు చేరుకునే పరిస్థితి ఏర్పడింది. మరో రెండేళ్లలో పూర్తి స్థాయిలో అమరావతి ఒక రాజధానిగా రూపాంతరం పొందుతుందన్న సమ యంలో జగన్ ముఖ్యమంత్రి కావడం, ఎక్కడికక్కడ పనులు నిలిపివేయడం జరిగింది. దీనితో ప్రజల ధనంతో నిర్మాణాలు చేపట్టిన సుమారు 20 వేల కోట్ల రూపాయలు వృథా కావడమే కాకుండా, అభివృద్ధికి కోసం భూములు ఇచ్చిన రైతుల పరిస్థితి అయోమయంగా తయారైంది. సుమారు నాలుగున్నర ఏళ్ల పాటు రైతులు రోడ్డెక్కి ఉద్యమాలు చేశారు. ఈ ఉద్యమాన్ని కూడా అడ్డుకోవడానికి అప్పటి ప్రభుత్వం ప్రయత్నించగా హైకోర్టు మద్దతుగా ఉద్యమం సాగింది. జగన్ మూడు రాజధానుల నినాదం ముందుకు తీసుకువచ్చినా అయిదేళ్లలో ఒక్క అంగుళం కూడా ముందుకు కదలలేదు. చివరకు హైకోర్టు జోక్యం చేసుకుని ఆరు నెలల్లోగా నిర్మాణాలు పూర్తి చేయాలని ఆదేశించినా వాటిని కూడా అమలు చేయలేదు. రాష్ట్రం విడిపోయిన తరు వాత తెలంగాణలో అద్భుతమైన రీతిలో సచివాలయం నిర్మాణం చేసుకుని పాలన అక్కడి నుంచే ప్రారంభించగా అందుకు భిన్నమైన రీతిలో రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌కు మచ్చ ఏర్ప డింది. ఎట్టకేలకు చంద్రబాబు నాయుడు తిరిగి ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసు కోనున్న తరుణంలో అమరావతి పున రుద్ధరణ పనులు ప్రారంభం అయ్యాయి.

# ఆ సీనియర్స్‌కు మళ్లీ అవే మంత్రిత్వశాఖలు..

### మరికొందరికి మారిన శాఖలు

**న్యూఢిల్లీ, జూన్ 10:** ప్రధానిమోడీ మూడోసారి పాలన పగ్గాలుచేపట్టిన తర్వాత తన మంత్రిత్వశాఖల చేర్పులు, కూర్పులు మార్పుల్లో సీనియర్లను అలాగే కొనసాగిం చారు. మోడీని వెన్నంటి 2014నుంచి నిలిచిన బడా నాయకులందరికీ గత మంత్రివర్గంలో నిర్వహించిన శాఖలనే కొనసాగించారు. వీరంతా మోడీకి అత్యంత విధేయులుగా ఉంటూ ఎన్డీయేపై ఎలాంటి విమర్శలు వచ్చినా వెనువెంటనే ప్రతివిమర్శల దాడికి దిగి మోడీని అనుక్షణం కంటికి రెప్పలా చూసుకునేవారు. అందు కేనేమో ప్రధాని మోడీ ఈసారి వారి శాఖలజోలికి కూడా వెళ్లలేదు. దీనికితోడు 100 రోజుల కార్యాచరణ, విదేశీ ప్రత్యక్షపెట్టుబడుల పెంపు, పన్నుల సరళీకరణ, ఆర్థిక వృద్ధి, రక్షణ వ్యవహారాలు అంతర్గత భద్రతతో పాటు సరిహద్దుల్లో భద్రత వంటివి కీలకం కావడంతో వీట న్నింటినీ సీనియర్లవద్దనే అలాగే కొనసాగించారు. అదే విధంగా పౌరసత్వసవరణ చట్టం, పౌరపట్టిక అమలు వంటివి కూడా ఇపుడు మోడీ ముందున్న తక్షణ బాధ్యతలు. వీటిని అమలుచేయాలి అంటే ఈశాఖల్లో పనిచేసిన పాతమంత్రుల సహకారం ఎంతైనా అవస రం. అందుకే ప్రధాని మోడీ దూరదృష్టితో ఆలోచించి పాతవారిని ఆశాఖల్లోనే కేటాయించారు. ప్రధాని మోడీ తర్వాత రెండోస్థానంలో నిలిచిన రక్షణశాఖకు మళ్లీ రాజ్‌నాథ్‌సింగ్ నేతృత్వం వహిస్తున్నారు. అలాగే గత ప్రభుత్వంలో 370వ అధికరణం రద్దు, పౌరసత్వ



సవరణ బిల్లు, ఒకేదేశం ఒకే ఎన్నిక, జమూకాశ్మీర్ లో ప్రత్యేకపాలన వంటివాటిని సమర్థంగా అమలు చేసేం దుకు తోడ్పాటునిచ్చిన అమిత్‌షాను హోంమం త్రిత్వశాఖ, సహకారశాఖల్లోనే కొనసాగించారు. మహా రాష్ట్రనేత నాగ్‌పూర్‌కేంద్రంగా ఎంపిగా గెలుస్తూ వస్తున్న నితిన్‌జైరామ్ గడ్కరీకి పాతప్రభుత్వంలోని శాఖలే వచ్చాయి. రోడ్డురవాణా, హైవేల శాఖమంత్రిగా కొన సాగేందుకు నిర్ణయించారు. మోడీ తొలికేబినెట్‌లో వైద్యఆరోగ్యశాఖ నిర్వహించి తర్వాత బిజెపి జాతీయ అధ్యక్ష పదవిని నిర్వహించిన జగత్‌ప్రకాష్ నడ్డాకు ఈ సారి మళ్లీ అదేశాఖ వచ్చింది. స్వర్గీయ మంత్రి అరు ణ్‌జైట్లీ తర్వాత ఆశాఖను సమర్థవంతంగా నిర్వహించిన మంత్రిగా నిర్మలా సీతారామన్‌కు పేరుంది. ప్రత్యక్ష ఎన్నికల్లో ఆమె పోటీచేయకపోయినా రాజ్యసభనుంచి ఆమె మంత్రివర్గంలో ప్రాతినిధ్యం వహిస్తున్నారు. గత కేబినెట్‌లో నిర్వహించిన ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాలే మళ్లీ ఆమె పర్యవేక్షిస్తున్నారు. అదేవిధంగా డాక్టర్ సుబ్ర హ్మణ్యం జైశంకర్ కూడా రాజ్యసభనుంచి వచ్చినవారే. ఆయనకు యధావిధిగా విదేశీ వ్యవహారాలశాఖనే అప్ప గించారు. అలాగే గత కేబినెట్‌లో పనిచేసిన పియూష్ వేద్ ప్రకాష్ గోయల్‌కు మళ్లీ అదేశాఖ వచ్చింది. వాణిజ్య మంత్రిత్వశాఖను సమర్థవంతంగా నిర్వహిం చారు. 2019 కేబినెట్‌లో మానవ వనరులు, విద్యా శాఖను నిర్వహించిన ధర్మేంద్రప్రధాన్‌కు మళ్లీ అదేశాఖ రాగా హర్‌దీప్‌సింగ్‌పూరీని కూడా పెట్రోలియం సహజ వాయుమంత్రిత్వశాఖలు వరించాయి. అదేవిధంగా గత కేబినెట్‌లో రైల్వేలు, ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ శాఖలు నిర్వహించిన అశ్విని వైష్ణవ్‌కు ఆశాఖలకు తోడు ఈసారి సమాచార ప్రసారమంత్రిత్వశాఖ కూడా దక్కింది. అలాగే గత కేబినెట్‌లో నిర్వహించిన శాఖలు కాకుండా ఇతరశాఖలకు వెళ్లిన మంత్రులు కూడా ఉన్నారు. గత కేబినెట్‌లో న్యాయశాఖ నిర్వహించి అనంతరం పద వినుంచి తప్పుకున్న ఈశాన్యరాష్ట్రాలమంత్రి కిరెన్ రిజిజు ఈసారి పార్లమెంటరీ వ్యవహారాలు, మైనార్టీ వ్యవహారాల శాఖకు వచ్చారు. అలాగే గత కేబినెట్‌లో జి.కిషన్‌రెడ్డి ఈశాన్యరాష్ట్రాల అభివృద్ధి, పర్యాటకశా ఖలు నిర్వహిస్తే ఈసారి బొగ్గు,గనులు శాఖకు తరలి వెళ్లారు. అలాగే మన్సుక్ మాండవీయ వైద్య ఆరోగ్య కుటుంబసంక్షేమశాఖలు పర్యవేక్షించారు. ఈసారి ఆయనకు కార్మిక ఉపాధికల్పన యువజన వ్యవహా రాలు, క్రీడలశాఖను అప్పగించారు. రాజస్థాన్‌నుంచి ఎన్నికైన సీనియర్‌నాయకుడు గజేంద్రసింగ్ షెకావత్ గత ప్రభుత్వంలో జలశక్తి జలవనరులశాఖను నిర్వహిస్తే ఈసారి కేవలం సాంస్కృతికశాఖ, పర్యాటకశాఖలకు నియమితులయ్యారు. అలాగే భూపేంద్రయాదవ్ కార్మిక శాఖనుంచి పర్యావరణపరిరక్షణ, అటవీశాఖ, వాతావ రణ మార్పులుశాఖను చేపట్టారు. గత కేబినెట్‌లో పౌర విమానయానశాఖను నిర్వహించిన గ్వాలియర్ యువ రాజు జ్యోతిరాదిత్య ఎం సింధియా ఈసారి కమ్యూని కేషన్లు, ఈశాన్యరాష్ట్రాల అభివృద్ధి శాఖను స్వీకరిం చారు. మోడీ 2.0లో పార్లమెంటరీ వ్యవహారాలు శాఖ పర్యవేక్షించిన ప్రహ్లాద్‌జోషికి ఈసారి వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం ప్రజాపంపిణీ, పునరుత్పత్తి విద్యుత్ శాఖలు కేటాయించారు.

## పోరాడి ఓడిన బంగ్లాదేశ్, నాలుగు పరుగుల తేడాతో దక్షిణాఫ్రికా గెలుపు

**న్యూయార్క్, జూన్ 10:** టి20 ప్రపంచ కప్‌లో 21వ మ్యాచ్ అత్యంత ఆసక్తికరంగా సాగింది. దక్షిణాఫ్రికా, బంగ్లాదేశ్‌లమధ్య జరిగిన ఈ మానయచ్‌లో చివరివరకూ బంగ్లాజట్టు పోరాడినా కేవలం నాలుగు పరుగుల తేడాతో ఓటమి చవిచూసింది. తొలుత బ్యాటింగ్‌చేపట్టిన దక్షిణాఫ్రికాను బంగ్లాదేశ్ బౌలర్లు తక్కువ స్కోరుకే కట్టడిచేయగలిగారు. ఆరు వికెట్ల నష్టానికి 113 పరుగులుచేసింది. ఆ తర్వాత బ్యాటింగ్‌చేపట్టిన బంగ్లాదేశ్ ఏడు వికెట్ల నష్టానికి నిర్ణీత 20 ఓవర్లలోకేవలం 109 పరుగులు మాత్రమే చేయగలిగింది. దీనితో దక్షిణాఫ్రికా 4 పరుగుల తేడాతో విజయం సాధించినట్లయింది. టి20 టోర్నీలో ప్రత్యర్థులను తక్కువ స్కోరుకు కట్టడిచేస్తున్న దక్షిణాఫ్రికాకు న్యూయార్క్ పిచ్‌పై షాక్ తగిలింది. ఈ మ్యాచ్‌లో బంగ్లా బౌలర్లు సఫారీలను నిలువరించారు. తంజిమ్ హసన్ షకిబ్ 18 పరుగులిచ్చి మూడు వికెట్లు తీసాడు సంచలన స్పెల్ వేయడంతో దక్షిణాఫ్రికా టాప్‌గన్స్ పెవిలియన్‌కు పరుగులు తీసారు. 23 పరుగులకే దక్షిణాఫ్రికా నాలుగు కీలక వికెట్లు పడినదశలో హెన్రిచ్‌క్లాసెన్ 46, డేవిడ్ మిల్లర్29 పరుగులుచేసి అడ్డుగోడలా నిలిచారు ఐదో వికెట్‌కు 79 పరుగులుజోడించి జట్టుపరువు నిలిపారు. దాంతో నిర్ణీత 20 ఓవర్లలో దక్షిణాఫ్రికా ఆరువికెట్ల నష్టానికి 113 పరుగులుచేయగలిగింది. టాస్ గెలిచిన దక్షిణాఫ్రికా బానయటింగ్ తీసుకుంది. బౌన్స్ అవుతున్న పిచ్‌పై బంగ్లా పేసర్లు వికెట్లవేట మొదలుపెట్టడంతో ఎక్కువసేపు ఎవ్వరూ క్రీజులో నిలవలేదు. ఓపెనర్ రీజా హెండ్రిక్స్‌ను ఎల్బీగా వెనక్కిపంపిన షకిబ్ మరో ఓపెనర్ క్వింటన్‌డికాక్‌ను 18 పరుగులవద్ద బౌల్డ్‌చేసి సఫారీజట్టుకు పెద్దషాకిచ్చాడు. 19 పరుగులకే రెండు



వికెట్లు కోల్పోయిన సఫారీని తస్కిన్ మరో షాక్ ఇచ్చాడు. కెప్టెన్ ఎయిడెన్ మార్క్‌రమ్‌ను నాలుగుపరుగులవద్దనే బౌల్డ్‌చేసాడు. కాసేపటికే యువకిశోరం ట్రిస్టన్‌స్టబ్స్ పైతం ఔట్‌కావడంతో సఫారీకి కష్టాలు తప్పలేదు. అప్పుడు హీరో డేవిడ్‌మిల్లర్ 29 పరుగులకు జతగా హెన్రిచ్‌క్లాసెన్ బంగ్లా బౌలర్లను ధీటుగా ఎదుర్కొన్నారు. జట్టు స్కోరు పెంచేందుకు భారీ షాట్లు ఆడి 100ను దాటించారు. తస్కిన్ అహ్మద్ ఓవర్‌లో డేంజరస్ క్లాసెన్ రిషద్‌బౌలింగ్‌లో మిల్లర్‌లు బౌల్డ్‌కావడంతో సఫారీ జట్టు మరో 30వరకూ పరుగులుచేయలేక 113కే పరిమితం అయింది.తర్వాత బ్యాట్‌చేపట్టిన బంగ్లాదేశ్ ఛేదనలో తొలివికెట్ నష్టపోయింది. ఓపెనర్ తంజిద్ హసన్ తొమ్మిదిపరుగులకే ఔట్ అయ్యాడు. దాంతో బంగ్లాకు మొదటి వికెట్‌పడింది. టార్గెట్‌చిన్నదే అయినా కెప్టెన్‌నజ్ముల్‌హుసేన్ శాంటో 9, సీనియర్ ప్లేయర్ లిట్టన్‌దాస్ 10లు ఆచితూచి ఆడుతున్నారు. దాంతో పవర్‌ప్లేలో బంగ్లాదేశ్ వికెట్‌నష్టానికి 29 పరుగులుచేసింది. ఇంకా జట్టు విజయానికి 85 పరుగులుచేయాలి. చివరి ఓవర్‌లో ఏడు బంతులకు 11 పరుగులు అవసరమైన దశలో చివరి రెండు బంతులవద్దనే మ్యాచ్‌కీలకంగా మారింది.

## ఆదివాసి నిరుద్యోగులకు జిఓ నం.3 తరహా జీఓలతోనే న్యాయం

### 5వ షెడ్యూల్ ప్రాంతంలో ప్రత్యేక డీఎస్సి ప్రకటించాలి -నూతన ప్రభుత్వానికి దండకారణ్య ఉద్యోగ సమితి : రాష్ట్ర అధ్యక్షుడు సమరెడ్డి మాణిక్యం విజ్ఞప్తి

పాడేరు,జూన్10,ప్రభాతవార్త



5వ షెడ్యూల్ ప్రాంతంలో ప్రత్యేక (స్పెషల్) డిఎస్సి నోటిఫికేషన్ ప్రకటించి వేలాది మంది ఆదివాసీ నిరుద్యోగులను ఆదు కోవాలని దండకారణ్య ఉద్యోగ సమితి రాష్ట్ర కమిటీ అధ్యక్షులు సమరెడ్డి మాణిక్యం విజ్ఞప్తి చేశారు. పాడేరులో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాణిక్యం మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటుకానున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మెగా డిఎస్సీకి నోటిఫికేషన్ జారిచేసే విషయంలో మొదటి సంతకం చేస్తామని ఎన్నికలముందు హామీ ఇచ్చిన నేపథ్యంలో చంద్రబాబు హామీని దండకారణ్య ఉద్యోగ సమితి సంపూర్ణంగా స్వాగతిస్తున్నామని కానీ 5వ షెడ్యూల్ ప్రాంతానికి మినహా ఇస్తూ ఈ 5వ షెడ్యూల్ ప్రాంతానికి నూటికి 100% ఉద్యోగాలు ఆదివాసులకే కల్పిస్తూ ప్రత్యేక (స్పెషల్) డిఎస్సీ తీయాలని దండకారణ్య ఉద్యోగ సమితి కోరుతున్నామన్నారు. కాబోయే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు అరకువేలి బహిరంగ సభలో మాట్లాడుతూ రద్దయినా జీఓ నెం.03 పునరుద్ధరించడం కానీ ప్రత్యామ్నాయ ఏర్పాట్ల తో ఈ ప్రాంత ఉద్యోగాలు నూటికి నూరుశాతం ఆదివాసులకే ఇస్తామన్నా తన హామీని నెరవేర్చుటకు పూర్తిస్థాయి మెజారిటీ నేటి ప్రభుత్వానికి ఉంది కనుక తన హామీని అమలుచేస్తారని మాణిక్యం ఆశభావాన్ని వ్యక్తం చేశారు. నేటి ప్రభుత్వానికి పూర్తిస్థాయి మెజారిటీ ఉన్నది అంతేకాకుండా కొత్తగా ఏర్పాటయ్యే గిరిజన సలహా మండలిలో కుడా పూర్తిస్థాయి మెజారిటీ ప్రభుత్వానికి ఉందని కనుక తక్షణమే రద్దయినా జీఓ.నెం.03 తరహా ప్రత్యామ్నాయ జీఓ తయారు చేసి చట్టబద్ధత కల్పించి ఆదివాసులకు న్యాయం చేయాలనీ దండకారణ్య ఉద్యోగ సమితి కోరింది. 5వ షెడ్యూల్ ఆదివాసులకు జీఓ నెం.275 లేదా జీఓ నెం.3 తరహా జీఓలు లేకుండా మెగా డిఎస్సీ గాని లేదా ఏ తరహా ఉమ్మడి ఉద్యోగ నియామకాలు చేపట్టిన ఆదివాసీ నిరుద్యోగులకు తీవ్రమైన నష్టం జరిగిపోతుందని కనుకనే జీఓ నెం.03 తరహా ప్రత్యామ్నాయ జీఓ తయారు చేయాల్సిన అవసరం ఉన్నదని ఈ విషయం పాలకులు పరిగణలోకి తీసుకోవాలని విన్నవిస్తున్నామన్నారు. ఇదిలా ఉండగా గత ప్రభుత్వం రాష్ట్రంలో కాంట్రాక్టు ఉద్యోగులుగా వారిని క్రమబద్ధీకరించటానికి జీఓ నెం.12 విడుదల చేసి కొంతమందిని మాత్రమే క్రమబద్ధీకరించారని మిగిలిన కాంట్రాక్టు ఉద్యోగులను కూడా క్రమబద్ధీకరించటానికి నూతన ప్రభుత్వం చర్యలు తీసుకొని న్యాయం చేయాలనీ ఆయన కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర సలహాదారు చెందా కేశవరావు మాట్లాడుతూ ప్రస్తుతం ఉద్యోగులుగా కొనసాగుతున్న వారందరిని కాలపరిమితితో సంబంధం లేకుండా అందరిని క్రమబద్ధీకరించి భవిష్యత్‌లో కాంట్రాక్టు ఉద్యోగ, ఔట్ సోర్సింగ్ నియామకాలకు తావులేకుండా శాశ్వత నియామకాలు మాత్రమే నియమించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కేశవరావు కోరారు. ఈ సమావేశంలో డీఈఓ రాష్ట్ర ఫైనాన్షియల్ కార్యదర్శి మెల్లాకి రాజబాబు, రాష్ట్ర ఉప కార్యదర్శి కిల్లో భీమరాజు, రాష్ట్ర సభ్యులు గంపరాయి ధనుంజయ్, కుంతురు అప్పలకొండ, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు చీకటి నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సవ ఆలయ కమిటికి వస్త్ర వ్యాపార సంఘం ఘన సన్మానం

పాడేరు,జూన్10,ప్రభాతవార్త



గత రెండు నెలలుగా శ్రీశ్రీశ్రీ మోద కొండమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు నిర్వాహణకు ఎంతో శ్రమించిన పాడేరు శ్రీశ్రీశ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఉత్సవ-ఆలయ కమిటీకి పాడేరు వస్త్ర వ్యాపార సంఘం ఆధ్వర్యంలో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు, సభ్యులకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. పాడేరు మెయిన్ రోడ్డులో ఉన్న శతకం పట్టు వద్ద వస్త్ర వ్యాపారుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా ఫ్యాన్స్ ఈవెంట్స్ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులను వస్త్ర వ్యాపార సంఘం సభ్యులు శాలువాలతో సన్మానించి ఘనంగా సత్కరించారు. ఉత్సవాలు విజయవంతానికి ఎంతో కష్టపడి కమిటీ సభ్యులకు సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కొట్టగుల్లి సింహాచలం నాయుడు, ఉత్సవ కమిటీ అధ్యక్షులు కొట్టగుల్లి రామారావు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, వెంకటరమణ, ప్రసాద నాయుడు, రాజబాబులకు సత్కరించగా ఈ సన్మాన కార్యక్రమం వస్త్ర వ్యాపార సంఘం సభ్యులు రొబ్బి శంకర్రావు, కొణతాల సతీష్, బి.త్రినాథ్, వైఎస్ రావు, మల్ల పరమేశ్వరరావు, వాసు కేజీయారాణి, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఉత్సవాల్లో భారీ అన్న సమారాధన

పాడేరు,జూన్10,ప్రభాతవార్త



శ్రీశ్రీశ్రీ పాడేరు మోదకొండమ్మ పండుగ సందర్భంగా శ్రీ మోద కిరణ్ మణికంఠ అన్నదాన ట్రస్ట్ ఆధ్వర్యంలో అమ్మవారిని దర్శించుకున్న మధ్యాహ్నం రాత్రి భక్తులందరికీ 4000 మందికి అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్నదాత ట్రస్ట్ శివరాత్రి శ్రీనివాస్ కుమార్ ముకుంద రావు, సురేష్, బోనంగిరమణ కొండలరావు, చిన్ని, సీతారామాస్వారు, సింహాచలం, రవి, చిన్ని, దేవుడు మరియు ఈ కార్యక్రమానికి విరాళాలు ఇచ్చిన దాతలు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. విరాళాలు ఇచ్చే దాతలు ఎవరైనా ఉంటే 9441585524 ఫోన్ పే చేయండి మీ పేరున గోత్రనామాలతో అమ్మవారి పూజ చేయించడం జరుగుతుందని శివరాత్రి శ్రీనివాస్ కుమార్ తెలిపారు.

## ఉత్తర నియోజకవర్గం శాసన సభ్యులు విష్ణుకుమార్ రాజుకు సనపల వరప్రసాద్ అభినందనలు

### ఉత్తర నియోజకవర్గంలో కూటమి సునామి పట్ల సనపల హర్షం

మాధవధార, జూన్ 10, ప్రభాతవార్త



ఉత్తర నియోజకవర్గంలో కూటమి సునామి పట్ల 50వ వార్డు తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు సనపల వరప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. విశాఖ ఉత్తర నియోజకవర్గం శాసన సభ్యులు విష్ణు కుమార్ రాజు గెలుపు పట్ల ఆయన నివాసంలో తెలుగు దేశం పార్టీ విశాఖ పార్లమెంట్ అధికార ప్రతినిధి, 50వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సనపల వరప్రసాద్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇటీ వల జరిగిన ఎన్నికలలో 47,500 మేజారిటీతో గెలుపొందిన విష్ణు కుమార్ రాజును వరప్రసాద్ ఘనం గా సత్కరించి అభినందనలు తెలిపారు. రానున్న రోజులలో విష్ణు కుమార్ రాజును మంత్రి వర్గంలో చూడాలని ఆశిస్తున్నట్లు వరప్రసాద్ తెలిపారు. విశాఖ ఉత్తర నియోజకవర్గంలో ప్రజలు కూటమికీ అత్యంత ఆదరణ ప్రకటించారని అన్నారు. ఎన్నికలలో కూటమికీ ప్రజలు బ్రహ్మరధం పట్టారని, సైకో పాలనకు ప్రజలు స్వస్తి పలికారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైశాకి స్పోర్ట్స్ పార్క్ సభ్యులు మళ్ల రామకృష్ణ, వల్లభనేని రాఘవయ్య, యడ్ల దేముడు, చింతాడ రామారావు, ఐవి కె.రాజు, చంద్రమౌళి, రఘురామ్ పాండా, తెలుగుదేశం పార్టీ నాయకులు సనపల రామచంద్ర రావు, చక్రి, పప్పల గౌరి, సీనియర్ న్యాయవాది సనపల నరసింహ స్వామి, ఉపాధ్యాయులు ఉమాపతి తదితరులు పాల్గొన్నారు.

## డోమంగిలో వైద్య శిబిరం

డుంబ్రిగుడ రూరల్, జూన్ 10, ప్రభాతవార్త



మండలంలోని గుంట గన్నెల పంచాయితీ డోమంగి గ్రామంలో హెల్త్ అసిస్టెంట్ రవీంద్ర ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. సోమవారం అనారోగ్యంతో ఉన్న గిరిజనులకు పరిసలించి వైద్య పరీక్షలను నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి వివిధ ప్రాంతాల నుంచి వైద్య శిబిరునికి హాజరై బిపి, షుగర్, రక్త పరీక్షలను, నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. వైద్య పరీక్షలపై సలహాలు సూచనలను అందజేశారు. ఎటువంటి గుర్తైన వెంటనే ప్రభుత్వాసుపత్రిలో వైద్య కోసం సంప్రదించాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఢిల్లీలో కేంద్రమంత్రి బండి సంజయ్‌ను కలసిన కరణంరెడ్డి నరసింగరావు

గాజువాక, జూన్ 11, ప్రభాతవార్త



న్యూఢిల్లీలో నూతనంగా ఏర్పడిన కేబినెట్‌లో కేంద్ర మంత్రి బండి సంజయ్‌కి చోటు దక్కడం పట్ల ఆనందం వ్యక్తం చేసిన గాజువాక బిజెపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు, న్యూఢిల్లీలో ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు రాష్ట్రాలలో ఎక్కువ శాతం ప్రజలు వున్న కాపు సామాజిక వర్గానికి చెందిన మున్నూరు కాపు నాయకులు బండి సంజయ్ కుమార్ సేవలను గుర్తించిన జాతీయ పార్టీకి ప్రధాని మోదీకి ఈ సందర్భంగా తమ తూర్పుకాపు సంఘం తరపున ధన్యవాదాలు తెలిపారు. గత ఏడాది అమెరికా అట్లాంటా నగరం నుండి వాషింగ్టన్ డిసి వరకు జరిగిన బండి సంజయ్ పర్యటనలో తాను పాల్గొన్నానని కేఎన్ఆర్ గుర్తు చేశారు. కార్యక్రమంలో పెదగంట్యాడ నాయకులు ములకలపల్లి ప్రకాష్ వెంకట్రావు పాల్గొన్నారు.

## శ్రీ నూకాంబికను దర్శించుకున్న జనసేన అధినేత

### మొక్కులు చెల్లించిన పవన్ కళ్యాణ్

అనకాపల్లి, జూన్ 10, ప్రభాతవార్త

జనసేన పార్టీ అధినేత, పిఠాపురం శాసనసభ్యుడు పవన్ కళ్యాణ్ సోమవారం ఉత్తరాంధ్ర ఇలవేల్పు అనకాపల్లి శ్రీ నూకాంబిక అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పార్టీ అధికారంలోకి వస్తే అమ్మవారిని దర్శించుకుంటానని అనకాపల్లి రోడ్ షోలో చెప్పిన మాట ప్రకారం పవన్ కళ్యాణ్ నూకాంబికను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. కాగా ఆయన అనకాపల్లి పర్యటన సమాచారాన్ని ఎంతో గోప్యంగా ఉంచారు. ఎలాంటి ఆర్భాటం లేకుండా పార్టీ నేతలకు కూడా సరైన సమాచారం ఇవ్వకుండా పవన్ కళ్యాణ్ అమ్మవారి ఆలయానికి విచ్చేశారు. దీంతో చాలామందికి ఆయన రాక సమాచారం తెలియలేదు. కొద్ది మందికి మాత్రం విషయం తెలిసి ఆలయానికి చేరుకున్నారు. టీడీపీ మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, టీడీపీ రాష్ట్ర బీసీ సాధికారక సమితి గవర కన్వీనర్ మళ్ళ సురేంద్ర, జనసేన పార్టీ నాయకులు విషయం తెలుసుకొని హుటాహుటిన ఆలయానికి తరలివచ్చారు. పవన్‌కు సాదరంగా స్వాగతం పలికారు. దుశ్శాలువ కప్పి ఘనంగా సత్కరించారు. అమ్మవారి చిత్రపటాన్ని బహుకరించారు. శ్రీ నూకాంబికను దర్శించుకున్న వెంటనే పవన్ కళ్యాణ్ ప్రత్యేక వాహనంలో వైజాగ్ బయలుదేరి వెళ్లారు. అక్కడినుంచి ప్రత్యేక విమానంలో పిఠాపురం వెళ్తారని సమాచారం. ఢిల్లీ నుంచి విశాఖ చేరుకున్న ఆయన అక్కడి నుంచి ముందుగా అనకాపల్లి నూకాంబిక అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో భీమరశెట్టి చిన్ని, ఆళ్ల రామచంద్రరావు, గల్లా కొండలరావు, పీలా గొల్లబాబు, మళ్ల శ్రీను, బొడ్డేడ జోగినాయుడు, పోలారపు త్రినాధ్, మళ్ళ సంతోష్, గొంతిన శ్రీనివాసరావు, వేగి గోపి, ఎస్.భానుచందర్ అఖి, పాల్గొన్నారు.

## బుద్దను సన్మానించిన దేశం నాయకులు

### కూటమి గెలుపుకు కీలకపాత్ర అంటూ ప్రశంసలు

అనకాపల్లి, జూన్ 10, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా, నియోజకవర్గంలో కూటమి గెలుపుకు విశేష కృషి చేసిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ద నాగజగదీష్ ను సోమవారం పార్టీ శ్రేణులు ఘనంగా సన్మానించారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ గత 5సంవత్సరాల నుండి తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకు రావడంలో జిల్లాలో అన్ని నియోజకవర్గాలు పర్యటించి వైసిపి అరాచకాలు దోపిడీలు అవినీతి అక్రమాలపై పోరాటాలు చేసి ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజల్లో బలంగా తీసుకు వెళ్లారని అన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో కూటమి అభ్యర్థి కొణతాల రామకృష్ణ బీజేపీ పార్లమెంట్ అభ్యర్థిగా సీఎం రమేష్ విజయానికి విశేషంగా కృషి చేశారని అన్నారు. ఇరువురు అభ్యర్థులు అత్యధిక మెజార్టీతో కొణతాల రామకృష్ణ శాసనసభ్యులుగా సీఎం రమేష్ పార్లమెంట్ సభ్యులుగా ఘన విజయం సాధించారని అన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని పార్లమెంట్ కార్యాలయంలో నాగ జగదీష్‌ని ఘనంగా పార్టీ శ్రేణులు నాయకులు కార్యకర్తలు తరలివచ్చి సత్కరించారని తెలుగుదేశం పార్టీ మీడియా కో-ఆర్డినేటర్ కొణతాల వెంకటరావు తెలిపారు. నాగ జగదీష్ మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీలో నేనొక కార్యకర్తగా ప్రవేశించి అంచెలంచెలుగా పార్టీలో కష్టపడ్డానని అన్నారు. నా సేవలు గుర్తించి ఆనాటి శాసనసభ్యులు దాడి వీరభద్రరావు శ్రీశ్రీశ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానం చైర్మన్‌గా, మున్సిపల్ కౌన్సిలర్‌గా, కౌన్సిల్ ప్రతిపక్ష నేతగా, వుడా డైరెక్టర్‌గా, పట్టణ శాఖ అధ్యక్షులుగా పదవులు కట్టబెట్టారని అన్నారు. తరువాత, నియోజకవర్గంలో సంక్షోభం రావడంతో కోర్ కమిటీ బాధ్యతలు నిర్వహించి స్థానిక సంస్థల సర్పంచులు ఎంపీటీసీ, జడ్పిటిసి విజయాన్ని సాధించామని, దీన్ని గుర్తించిన రాష్ట్ర అధిష్టానం జిల్లా ప్రధాన కార్యదర్శిగా, జిల్లా అధ్యక్షులుగా పని చేశానని అన్నారు. తెలుగుదేశం అధినేత జాతీయ పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, లోకేష్ బాబు నన్ను గుర్తించి శాసనమండలి సభ్యులుగా నియమించారని, నాకు ఆర్థిక బలం లేదని, అంగబలం లేదని, నాకున్నది కార్యకర్తలు నాయకులు సహకారం మాత్రమే ఉందని అన్నారు . పార్టీని నమ్ముకుని వారి ఆదేశాలకు అనుగుణంగా నేను పని చేస్తున్నానని, ఎల్లప్పుడూ తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు అందుబాటులో ఉంటానని, సత్కారాలు వద్దని చెప్పినా కార్యకర్తలు నాయకులు ప్రోత్సాహంతో తప్పలేదని వారి సహకారాన్ని మరిచి పోలేనని నేను ఉన్నంతకాలం తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలకు నాయకులకు విధేయుడుగా ఉంటానని నాగ జగదీష్ అన్నారు. ఈ కార్యక్రమంలో కోట్ని రామకృష్ణ బోడి వెంకటరావు కుప్పిలి జగన్ మల్ల శివన్నారాయణ మల్ల గణేష్ బొడ్డేడ మురళి జంపా మల్లికార్జునరావు కాండ్రేగుల సత్యనారాయణ విల్లూరి రమణబాబు పిల్లా తారకేశ్వరరావు కర్రి గోపి కాండ్రేగుల ముకుంద కొణతాల వాసు పెంటకోట శ్రీను గుడాల సత్యనారాయణ పూడి త్రినాథ్ దొడ్డి జగదీష్ కర్రి మల్లేశ్వరరావు కోట్ని ఉమాకాయల ప్రసన్నలక్ష్మి వేదుల సూర్యప్రభ, బీశెట్టి హేమ కూరాకుల భారతి పోలిమేర నాయుడు దూలం ప్రసాద్ కోట్ని రాంబాబు మారిశెట్టి శంకర్రావు సాలాపు నాయుడు చదరం శివ అప్పారావు దాడి అప్పారావు దొడ్డి జగదీష్ తదితరులు నాగ జగదీష్‌ను సత్కరించారు.

## దోస్తులే కాలయముళ్ళు..!

### విశాఖలో యువకుని దారుణ హత్య -మద్యం మత్తులో స్నేహితుల మధ్య వివాదమే కారణం..! -పోలీసుల అదుపులో నిందితులు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

దోస్తులే ఆ యువకుని పాలిట కాల యముళ్లయ్యారు.. మద్యం మత్తులో చిన్నపాటి వివాదం కారణంగా స్నేహితుడిపై దాడి చేసి హత్య చేశారు! కంచరపాలెం పరిధిలో ఐటీఐ జంక్షన్ సమీపంలో సోమవారం తెల్లవారుజామున కలకలం సృష్టించిన యువకుని దారుణ హత్యకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఊర్వశి జంక్షన్ సమీపంలోని నలంద నగర్‌లో నివాసముంటున్న గొల్ల శ్రీరామ్మూర్తికి భార్య, కుమార్తె మంజు(22), కుమారుడు ఉదయ్(20) ఉన్నారు. హతుడు ఉదయ్ ఇంటర్మీడియట్, ఐటిఐ చదువుకున్నాడు. ప్రస్తుతం ఇంటి వద్ద ఖాళీగా ఉదయ్ ఉంటున్నాడు. ఉదయ్ తండ్రి శ్రీరామమూర్తి వన్ టౌన్ ఏరియా సమీపంలోని స్కాట్లాండ్ సెక్యూరిటీ సంస్థలో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్నారు. ఇదిలా ఉండగా ఆదివారం సాయంత్రం 6గం.ల సమయంలో స్నేహితుడి పుట్టినరోజు పార్టీ ఉందని ఉదయ్ ఇంట్లో చెప్పి బయటకు వెళ్ళాడు. రాత్రి 8గం.లు దాటిన ఉదయ్ ఇంటికి రాకపోవడంతో తండ్రి శ్రీరామమూర్తి ఫోన్ చేయగా, అరగంటలో ఇంటికి వస్తానని ఉదయ్ బదులిచ్చాడు. తర్వాత తండ్రి నైట్ డ్యూటీకి వెళ్లిపోయారు. ఇది ఇలా ఉండగా సోమవారం తెల్లవారుజామున ఐటిఐ జంక్షన్ వద్ద స్నేహితుని పుట్టిన రోజు పురస్కరించుకొని మద్యం సేవించిన ఉదయ్, గజపతినగర్ కు చెందిన వాడాడ హేమంత్ కుమార్ (26) అలియాస్ గద్దల సాయి మధ్య గొడవ జరిగింది. అక్కడే ఉన్న ఊర్వశి జంక్షన్‌కు చెందిన సత్యాడ సాయికిరణ్(22) అలియాస్ బాబుసాయి కత్తి తీసి ఉదయ్‌ని చంపేయమని హేమంత్ కుమార్‌కు అందజేశాడు. వెంటనే హేమంత్ కుమార్ కత్తితో ఉదయ్‌ని చంపాలని అతని మెడ ఎడమ భాగాన దాడి చేసి పొడవడంతో తీవ్ర రక్తస్రావమయ్యి కింద పడిపోయాడు. వెంటనే స్నేహితులు అభిషేక్, హరీష్, కిరణ్ కలిసి అతనిని మోటారు బైక్‌పై కేజీహెచ్‌కి తీసుకొని వెళ్ళగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. తండ్రి శ్రీరామమూర్తి ఫిర్యాదు మేరకు పోలీసులు నిందితులపై హత్య, ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేశారు. సంఘటన స్థలానికి డీసీపీ మేకా సత్తిబాబు, ఏసిపి అన్నెపు నరసింహమూర్తి, సిఐ ఎస్.భాస్కర రావు, ఎస్సైలు దివ్యభారతి, రవికుమార్ చేరుకుని హత్య జరిగిన తీరును పరిశీలించారు. అయితే హత్య జరిగిన కొద్ది సమయానికే పోలీసులు ప్రధాన నిందితుడు హేమంత్ కుమార్, సహకరించిన సాయికిరణ్ లను అదుపులోకి తీసుకున్నారు. పశ్చిమ ఏసిపి అన్నెపు నరసింహమూర్తి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## వైఎస్ జగన్ కలిసిన గొల్ల బాబురావు

నక్కపల్లి, జూన్ 10, ప్రభాతవార్త



రాజ్యసభ సభ్యులు మాజీ ఎమ్మెల్యే గొల్ల బాబురావు సోమవారం తాడేపల్లిలోని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సోమవారం కలిశారు. పాయకరావుపేట నియోజకవర్గంతో పాటు అనకాపల్లి జిల్లా పరిస్థితులను జగన్మోహన్ రెడ్డితో మాట్లాడారు. ఇదే కాకుండా ఉత్తరాంధ్ర పెద్దలు బొత్స సత్యనారాయణ, పలువురు ముఖ్య నాయకులతో జరిగిన పరిస్థితులను చర్చించారు.

## యనమల రామకృష్ణుడిని కలసిన వంగలపూడి అనిత

నక్కపల్లి, జూన్ 10, ప్రభాతవార్త



మాజీ స్పీకర్ మాజీ మంత్రి శాసనమండలి ఫ్లోర్ లీడర్ యనమల రామకృష్ణుడుని విజయవాడ వారి స్వగృహంలో పాయకరావుపేట శాసనసభ్యురాలు రాష్ట్ర టీడీపీ మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత మర్యాద పూర్వకంగా కలిసి ఎన్డీఎ కూటమి విజయంలో కీలక పాత్ర పోషించిన రామ కృష్ణుడు కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు రామకృష్ణ పాయక రావుపేట నియోజకవర్గ శాసన సభ్యురాలు వంగలపూడి అనిత ను అభినందించారు. నియోజకవర్గ అభివృద్ధి విషయంలో తన వంతు సహకారాన్ని అందిస్తానని అనితకు హామీ ఇచ్చారు.

## భక్తులకు ఉచిత మజ్జిగ పంపిణీ

పాడేరు, జూన్10,ప్రభాతవార్త



పాడేరు శ్రీ శ్రీ శ్రీ మోద కొండమ్మ అమ్మవారి జాతర సందర్భంగా ఉత్సవాలకు వచ్చే భక్తులకు పాడేరు స్టేట్ బ్యాంక్ ఉద్యోగులు ఆధ్వర్యంలో సోమ వారం ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రాంచి మేనేజర్ పి.కిషోర్ కుమార్ మాట్లడుతూ సుదూర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు సోమ, మంగళవారాల్లో పాటు భక్తులకు ఉచిత మజ్జిగ పంపిణీ చేస్తున్నామన్నారు. కావున భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమానికి ఫీల్డ్ ఆఫీసర్ రవి కిరణ్, డిప్యూటీ మేనేజర్ కె.శ్రీనివాసరావు, కెస్ ఇన్‌చార్జ్ డి.శ్రీనివాసరావు, ప్రొబిషన్ ఆఫీసర్ అభిమన్యుతో పాటు అసోసెట్ (బ్యాంక్ సిబ్బంది) ఆఫీసర్స్ పాల్గొన్నారు.

## పీఎం కిసాన్ సమన్ నిధి 20 వేల కోట్లు విడుదల చేస్తూ ప్రధాని తొలి సంతకం

పాడేరు,జూన్10,ప్రభాతవార్త



భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తన మొదటి సంతకం రైతులు యొక్క పెట్టుబడికి సంబందించిన పీఎం కిసాన్ సమన్ నిధి ద్వారా 9.3 కోట్ల రైతులు బ్యాంకు ఖాతాలో జామకు 20 వేల కోట్లు విడుదల చేస్తూ మొదటి సంతకం చేసినందుకు గిరిజన రైతులు తరపున ప్రధానమంత్రి మోడీకి ప్రత్యేక ధన్యవాదాలు బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సల్లా రామకృష్ణ తెలిపారు. రైతులు సంక్షేమనికి కట్టుబడి ఉంటూ, పెట్టుబడికి 2014 సంవత్సరం నుంచి సంత్సరానికి రూ.6వేలు నేరుగా బ్రింగ్స్ ఖాతోలో జమచేస్తున్నారు. దీని వల రైతులు ఆనందంతో ఉంటూ, పెట్టుబడికి ఇబ్బందులు లేకుండా ఉంటున్నారని సల్లా రామకృష్ణ ఆనందం వ్యక్తం చేశారు.

## వైఎస్ జగన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన అల్లూరి జిల్లా అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి

పాడేరు,జూన్10,ప్రభాతవార్త



మాజీ ముఖ్యమంత్రి, వైసిపి అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిని తాడేపల్లి జగన్ క్యాంప్ కార్యాలయంలో పాడేరు తాజా మాజీ ఎమ్మెల్యే, అల్లూరి జిల్లా అధ్యక్షురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అల్లూరి జిల్లా పరిధిలో జరిగిన ఎన్నికల ప్రక్రియపై జగన్‌కు భాగ్యలక్ష్మి వివరించారు. ఈ కార్యక్రమంలో జల్లిపల్లి సుభద్ర, హైమావతి తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ ఉక్కు పరిరక్షణకు కృషి చేయాలని ఎంపి శ్రీభరత్‌కు వినతి

గాజువాక, జూన్ 10,ప్రభాతవార్త



విశాఖ ఉక్కు పరిరక్షణకు కృషి చేయాలని విశాఖ ఉక్కు టిఎన్‌టియుసి యూనియన్ నాయకులు విశాఖ ఎంపి శ్రీభరత్‌కు సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు. నగరంలో ఆయనను కలిసిన నాయకులు ఉక్కు సమస్యలు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశాఖ ఉక్కు ఉత్పత్తికి అవసరమైన ఇసుక, మాంగనీస్ ఐరన్ ఓరు(రామెటీరియల్)ను తక్షణమే కేటాయించాలని, అందుకు అవసరం నిమిత్తం విజయనగరం జిల్లాలో సారిపల్లె దగ్గర ఉన్న ఇసుక, గర్భాంమైన్స్ దగ్గర మాంగనీస్ గనులు కేటాయించే విదంగా కేంద్రాన్ని ఒప్పించి ఉక్కును పరిరక్షించాలని కోరుతూ శ్రీభరత్‌కు వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. ఉక్కుకు అప్పుల భారం తీరి నిర్వాసితులకు ఉద్యోగాలు రావాలంటే ప్రస్తుతం కేంద్రంలో కీలకపాత్ర పోషిస్తున్న తెదేపా, జనసేనకు మాత్రమే ఇది సాధ్యం అని అన్నారు. శ్రీభరత్ సానుకూలంగా స్పందించారని, సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు యూనియన్ నాయకులు తెలిపారు. వినతిపత్రం అందించిన వారిలో రాష్ట్ర టిఎన్‌టియుసి ప్రధానకార్యదర్శి కోగంటి లెనిన్ బాబు, స్టీల్ టిఎన్‌టియుసి ప్రధాన కార్యదర్శి నమ్మి సింహాద్రి, అధ్యక్షులు గుమ్మడి నరేంద్రకుమార్, స్టీల్ టిఎన్‌టియుసి నాయకులు పోట్ల శ్రీను, మండవ రఘుప్రసాద్ నామాల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సౌత్ జోన్ నేషనల్ ఉషూ టోర్నమెంట్‌కు ప్రియాంక మహేశ్వరి

నర్సీపట్నం, జూన్ 10, ప్రభాతవార్త



కర్ణాటక రాష్ట్రంలో విద్యగిరి, బాగల్కాట్లో ఈ నెల 11 నుండి 14వరకు జరగనున్న సౌత్ జోన్ ఉమెన్ నేషనల్ ఉషూ ఛాంపియన్‌షిప్ పోటీలకు నర్సీపట్నంకు చెందిన వేపాడ ప్రియాంక సీనియర్ 70కేజీల విభాగంలో, సబ్ జూనియర్ 45 కేజీల విభాగంలో స్థానిక ఎస్సీ హాస్టల్‌లో పదో తరగతి చదువుతున్న దవ్వాల మహేశ్వరి పాల్గొననున్నారు. ఈ నేషనల్ టోర్నమెంటుకు అయ్యే ఖర్చు అల్లాడ సురేష్ (జూనియర్ ఛాంబర్ ఆఫ్ ఇంటర్నేషనల్) ప్రెసిడెంట్ ఆఫ్ అల్లాడ చారిటబుల్ ట్రస్ట్ నర్సీపట్నం, నింజాస్ అకాడమీ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ వెలగా జగన్నాథ్ స్పాన్సర్ చేసి వీరిని పంపడం జరిగింది.

## సమాచార హక్కు చట్టం కొత్త కమిటీ ఎన్నిక



నర్సీపట్నం, జూన్ 10,ప్రభాతవార్త

నర్సీపట్నం మండల ప్రజాస్వామ్య పరిరక్షణ వేదిక సహచట్టం 2005 కొత్త కమిటీ ఎన్నిక నిర్వహించడం జరిగింది. మండల అధ్యక్షులుగా ఎ.రమణయ్య (రిటైర్డు ఎంఇఒ), ఉపాధ్యక్షులుగా వి. గౌరీనాయుడు, కోశాధికారిగా సిహెచ్. కన్నంనాయుడు, ప్రధాన కార్యదర్శిగా ఎస్ఎ.వల్లి, కార్యదర్శిగా కేకే.రాజు, కార్యదర్శి సభ్యులుగా షేక్ షహింసలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం పలు అంశాలను చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సిహెచ్. కన్నబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ జిలాని, ఎండి అన్వర్, కె.త్రినాధరావు తదితరులు పాల్గొన్నారు.

## 11న విద్యుత్ సరఫరాకు అంతరాయం



నర్సీపట్నం, జూన్ 10, ప్రభాతవార్త

నర్సీపట్నం ఇండోర్ సబ్ స్టేషన్ పరిధిలో ఈ నెల 11న విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని నర్సీపట్నం విద్యుతాశాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వీడీవీ.రామకృష్ణారావు తెలిపారు. లైన్, సబ్ స్టేషన్ మరమ్మత్తుల కారణంగా ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు పాలిటెక్నిక్ ఫీడర్ పరిధిలో గల శివపురం, పెద్ద చెరువు, గుర్రాలరోడ్డు, ధనిమిరెడ్డి వీధి, పాలిటెక్నిక్ కళాశాల ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తామన్నారు. కావున వినియోగదారులు సహకరించాలని కోరారు.

## ఘనంగా తెదేపా విజయోత్సవం

పీఎం పాలెం, జూన్ 10, ప్రభాతవార్త



విజయోత్సవం సందర్భంగా 7వ వార్డు, వాంబేకాలనీ తెలుగుదేశం పార్టీ తెలుగుమహిళా వరలక్ష్మి, హసీనా, ఎన్.లక్ష్మి నాయకులు ఆధ్వర్యంలో ఈశ్వరరావు, అచ్యుత్ రావు, లీలా, కుమారి, సంతోషి, రాణి, భారతి, మహాలక్ష్మి ఆదిలక్ష్మి, గోపి, రామారావు, బీజేపీ, జనసేన, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## విశాఖ ఎంపీ భరత్‌కు శుభాకాంక్షలు



భీమునిపట్నం, జూన్ 10, ప్రభాతవార్త

విశాఖపట్నం పార్లమెంట్ ఎన్నికల్లో సమీప అభ్యర్థిపై ఐదు లక్షల నాలుగు వేల మెజారిటీతో అఖండ విజయాన్ని సాధించి రాష్ట్రంలోనే అతిపెద్ద మెజార్టీగా విజయాన్ని నమోదు చేసుకున్న విశాఖ ఎంపీ భరత్ ను, పద్మనాభం మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు కే.నగేష్ కుమార్, విశాఖ పశుగణాభివృద్ధి చైర్మన్ గాడు వెంకటప్పడు కలిసి పుష్పగుచ్ఛంతో శుభాకాంక్షలు తెలిపారు.

## పంచకర్ల సందీప్‌ను సన్మానించిన పద్మనాభం జనసేన నాయకులు

భీమునిపట్నం, జూన్ 10, ప్రభాతవార్త




పద్మనాభం మండలం జనసేన నాయకులు అసెంబ్లీ ఎన్నికలలో కూటమి అభ్యర్థి గంట శ్రీనివాసరావుకి భారీ మెజార్టీని సమకూర్చుటలో చేసిన కృషికి పద్మనాభం జనసేన నాయకులను భీమిలి నియోజకవర్గం జనసేన ఇంచార్జ్ పంచకర్ల సందీప్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు సాలువాతో సందీప్ సత్కరించారు. ఈ ఈ కార్యక్రమంలో పద్మనాభ మండలం జనసేన అధ్యక్షులు కురిమిన రామస్వామి నాయుడు పద్మనాభ మండల జనసేన ప్రధాన కార్యదర్శి ముద్దాడ సురపుడు అన్ని గ్రామ పంచాయితీల జనసేన పార్టీ అధ్యక్షులు మండల కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఎన్నికైన వంశీకృష్ణ శ్రీనివాస్‌ను సోమవారం ఏపి ఛాంబర్ ఆఫ్ కామర్స్ వైస్ చైర్మన్ పి.శోభన్ ప్రకాష్, పైడా కృష్ణప్రసాద్, ఉమెన్స్ వింగ్ చైర్‌పర్సన్ డాక్టర్ గీతా కృష్ణ, ఈసీ మెంబర్ ములగాడ సుధీర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా పుష్పగుచ్ఛాన్ని అందజేశారు.
- ప్రభాతవార్త, విశాఖపట్నం

## ఎంవివిఎస్ మూర్తి సేవలు మరువలేనివి


8లో

- ఘన నివాళి అర్పించిన మనవడు, గీతం విద్యాసంస్థల అధినేత, విశాఖ ఎంపి శ్రీభరత్

### నూకాంబికను దర్శించుకున్న
## జనసేన అధినేత పవన్ కల్యాణ్


6లో

## ఈ ఫలితం.. వైసిపికి గుణపాఠం కావాలి


8లో



- విశాఖపట్నం టిడిపి ఎంపి శ్రీభరత్
- చట్టాన్ని ఎవరూ అతిక్రమించరాదు
- రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రం నుంచి నిధులు సాధిస్తాం
- రామోజీరావుకి సంతాపం తెలిపిన టిడిపి నేతలు, కార్యకర్తలు

## కమనీయం.. అప్పన్న కల్యాణం

భక్తులకు వేదాశీర్వచనాలు, ప్రసాదం, శేషవస్త్రాలు అందజేత


8లో

## గాజువాకను అభివృద్ధి పథంలో నడిపిస్తా

- అర్హులైన ప్రతిఒక్కరికీ ప్రభుత్వ పథకాలు : ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు


8లో

## ఆ12 మంది కార్పొరేటర్లు జంపేనా?

- ఎన్నికల ముందు చేసిన ప్రకటన నిజమేనా?- అవుననే అంటున్నారు పరిశీలకులు


8లో


## బుద్ధాను సన్మానించిన టిడిపి నేతలు

- కూటమి గెలుపునకు కీలకపాత్ర పోషించారంటూ ప్రశంసలు


6లో

### కూటమి నాయకత్వంతోనే ..
## రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి

- శారదాపీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి



విశాఖపట్నం, జూన్ 10, ప్రభాతవార్త

విశాఖ శ్రీ శారదాపీఠం సామాన్య భక్తుల వల్ల మాత్రమే వృద్ధి చెందిందని పీఠాధిపతులు స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి అన్నారు. రాష్ట్రంలో, దేశంలో నూతన ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన సందర్భంగా స్వామి వారు మీడియాతో మాట్లాడుతూ శ్రీ శారదా స్వరూప రాజశ్యామలా అమ్మవారి కృపతో దేశానికి దిశానిర్దేశం చేసే నరేంద్రమోదీ మూడవ సారి అధికారంలోకి రావడం చాలా ఆనందంగా ఉందని అన్నారు కేదార్నాథ్, బద్రినాథ్ లాంటి ప్రముఖ అధ్యాత్మిక క్షేత్రాలకు –మిగతా 8లో

## నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు

విలేకరుల సమావేశంలో దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్



8లో

### కాలుష్య రహిత నగరంగా...
## విశాఖను తీర్చిదిద్దుతాం

- నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి


8లో

### రెడ్‌క్రాస్, బ్రాండిక్స్ ఆధ్వర్యంలో..
## 19వ రక్తదాన శిబిరం


9లో

## ఘనంగా కొనసాగుతున్న మోదకొండమ్మ ఉత్సవాలు

- దర్శనం కోసం పెద్దసంఖ్యలో భక్త జనం రాక - కిక్కిరిసిన పట్టణ రహదారులు


8లో

## ఆంధ్రా ప్రీమియర్ లోగో ఆవిష్కరణ



9లో

## అట్టహాసంగా కల్కి థియేట్రికల్ ట్రైలర్ విడుదల


8లో

## దోస్తులే ... కాలయములు

- విశాఖ నగరంలో యువకుడు దారుణ హత్య- మద్యం మత్తులో స్నేహితుల మధ్య వివాదమే కారణం - పోలీసుల అదుపులో నిందితులు


6లో

## కాలుష్యరహిత నగరంగా విశాఖను తీర్చిదిద్దుతాం

విశాఖపట్నం, జూన్ 10, ప్రభాతవార్త

కాలుష్య రహిత నగరంగా విశాఖను తీర్చిదిద్దేందుకు నగర ప్రజలు సహకరించాలిని నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి విజ్ఞప్తి చేశారు సోమవారం ఆమె తమ క్యాంపు కార్యాలయం నుంచి ప్రజా రవాణా వ్యవస్థ అయిన ఏపీఎస్ ఆర్టీసీ బస్సులో ప్రయాణించి జీవిఎంసీ ప్రధాన కారా ్యలయానికి చేరుకొని అందరికీ ఆదర్శంగా నిలిచారు. ఈసందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ నగరంలో కాలుష్యం విపరీతంగా పెరుగుతున్న దృష్ట్యా కాలుష్య నియంత్రణకు యజీవిఎంసీ యంత్రాంగం వారంలో ఒక రోజు ప్రజా రవాణాలను ఉపయోగించాలనే నిర్ణయం మేరకు జీవిఎంసీ అధికారులు ఉద్యోగులు ప్రజా రవాణాలను ఉపయోగిస్తున్నారన్నారు. ఎకో-వైజాగ్ అభివృద్ధి నేపధ్యంలో ఎకో జీరో పొల్యూషన్ కార్యక్రమాలలో భాగంగా విశాఖ నగర పర్యావరణ పరిరక్షణకు కాలుష్య నియంత్రణకు జీవిఎంసీ అనేక అవగాహనా పరమైన కార్యక్రమాలు అనునిత్యం చేపట్టడం జరుగుతుందన్నారు. నగరంలో కాలుష్య నియంత్రణకు ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలు పరిశ్రమల యాజమాన్యాలు స్వచ్ఛంధ సంస్థలు నగర ప్రజలు సహకరించి వారంలో ఒక్కరోజు ప్రజా రవాణా వ్యవస్థను ఉపయోగించడం వలన విశాఖ నగరంలో కాలుష్యాన్ని పూర్తిగా నియంత్రించగలమని అందుకు అందరూ సహకరించాలని నగర మేయర్ విజ్ఞప్తి చేశారు.

## కూటమి నాయకత్వంతోనే రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి

7వ పేజీ తరువాయి..

రోడ్డు రవాణా మార్గాలు కల్పించిన మోడీ ప్రమాణ స్వీకారం చాలా సంతోషాన్నిచ్చిందన్నారు. స్వామివారు పుట్టిన జిల్లా శ్రీకాకుళం నుంచి అతి చిన్న వయసులోనే రామ్మోహన్‌నాయుడు కేంద్ర మంత్రి పదవి సాధించడం చాలా ఆనందంగా ఉందన్నారు. శ్రీ శారదా స్వరూప రాజశ్యామల అమ్మవారి ఆశీస్సులు చంద్రబాబు ప్రభుత్వంకి ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. కేంద్రంతో సత్సంబంధాలు కలిగి ఉండి అనుభవశాలి అయిన ఆయన నాయకత్వంలో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుం దన్నారు. అమరావతి రాజధాని ప్రకటన తరువాత ఆ ప్రాంతంలో శారదా పీఠం నిర్మాణానికి స్థలం కొనుగోలు చేసామని, త్వరలోనే మంచి ముహూర్తంలో నిర్మాణం ప్రారంభిస్తామన్నారు. రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా... అమ్మవారి ఆశీస్సులు, పీఠం సహాయ సహకారాలు వారికి ఉంటా యని, రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం నిత్యం యజ్ఞయాగాదులు నిర్వహిస్తామని స్వామి తెలిపారు.

## నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు

విశాఖపట్నం, జూన్ 10, ప్రభాతవార్త

సౌత్ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ జనసేన పార్టీ శివాజీపాలెం కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాకు ఇంతటి మెజారిటీతో గెలిపించిన సౌత్ నియోజకవర్గంలో ఉన్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలోకి నడిపిస్తానని చెప్పారు. అలాగే జగదాంబ నుంచి పూర్ణామార్కెట్ రోడ్డులో ప్రయాణం చేయడానికి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. త్వరలోనే ఆ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తానన్నారు. నియోజకవర్గంలో డ్రైనేజీ వ్యవస్థను ఆధునీకరణ చేస్తామని, ఇచ్చిన ప్రతి ఒక్క హామీ కూడా నెరవేరుస్తాం ప్రజలకు అభివృద్ధికి రాష్ట్ర సంక్షేమం కోసం మాత్రమే ఓటు వేశారు. అని తెలిపారు. ఇంట్లో కూర్చుని బటన్ నొక్కిత అనే నాయకులకు ప్రజలు తగిని బుద్ధి చెప్పారన్నారు. రాష్ట్రంలో ప్రజలకు సేవ చేసే నాయకుడు కావాలి తప్ప నేనే హిట్లర్ లా పాలిస్తా అంటే అవ్వదు అని హెచ్చరించారు. అందుకే రాష్ట్రం ప్రజలు కూడా ఎన్నకూడు లేని విధంగా తీర్పు ఇచ్చారు పవన్ ఆశయాలు కోసం నిరంతరం కృషి చేస్తా అని తెలిపారు. రాష్ట్రంలో అహకారంతో కూడుకున్న పరిపాలన చేశారు. కాబట్టే ఇంతటి ఘోర పరాజయన్ని చూశారు. మంత్రులను పురుగులును చూసినట్లు చూశారు. ధనుంజయరెడ్డి అక్కడ ఉన్న ప్రతి ఒక్కరూ మనుషులతో మాట్లాడరూ...వైసీపీ ప్రభుత్వం లో మద్యం ఇసుక విషయంలో పెద్ద కుంభకోణం జరిగింది. వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వం అనేక రకాలుగా రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. సజ్జలకు వైఎస్ఆర్ స్పీ పార్టీకి ఎంటి సంబంధం ఆయన కేవలం పార్టీకి సలహాదారుడు మాత్రమే అని అన్నారు. నాతో వ్నువారిపై దాడులు చేయించారు అని సీఎంఒ నుంచి కూడా ఫోన్లు చేయించారు. వ్యాపారాన్ని వ్యాపారం లా చేయండి కానీ దానిని రాజకీయం చేయకూడదు ఏయూ వీసీ ఎప్పుడు ఆయన వీసీ లాగా ప్రవర్తించలేదు అని తెలిపారు. గతంలో ఏయూ కార్యాలయాన్ని దేనికోసం ఉపయోగించారో నాకు తెలుసు అని అన్నారు.ఏయూ వీసీ ప్రసాద్‌రెడ్డి వైఎస్ఆర్‌సీపీ కార్యాలయాన్ని చేశారు. ఆయనపై తీవ్రమైన వ్యతిరేకం ఉంది. జగన్ కు ఏజెంట్ లా పనిచేసి ఉత్తరాంధ్ర ను నాశనం చేశారు.నాయకులపై తప్పుడు ప్రచారం చేశారు. వీసీ ప్రసాదరెడ్డి ఇంట్లో నుంచి బయటకు రావద్దు అని చెప్తున్న ఒక్కనెల ఆగితే అన్ని మారుతున్నాయి. ఎంవీవీ వల్ల వైసీపీ నాశనం అయిపోయింది. జగన్మోహన్‌రెడ్డి ఎంవీవీ ని చాలా నమ్మారు అని వివరించారు. జీవీఎంసీ లో నలుగురిని మేనేజ్ చేసి కొన్ని టీడీఆర్ లు కొట్టేయాలని చూశారు. టీడీఆర్ లావాదేవీలపై ప్రతి ఒక్క ఆధారం కూడా నా దగ్గర ఉందన్నారు. ఎండాడ వద్ద ఉన్న శ్రీరామ్ ప్రాపర్టీస్ సమీపంలో ఎక్స సర్వీస్ మెన్ లాండ్ లో తప్పుడు పాత్రులు సృష్టించారు. అని ఒకరు నా దగ్గరకి ఒక లెటర్ పట్టుకుని రావడం జరిగింది. ఎంవీవీ సిటీ అపార్ట్మెంట్ లో ప్రభుత్వ భూమి ఉంది. ఎంవివి చేసిన ప్రతతి ఆరాచకాన్ని పవన్ చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లానని అన్నారు. నాపై వ్యక్తిగతంగా విమర్శలు చేస్తే చర్యకు ప్రతి చర్య ఉంటుందన్నారు. ప్రతి అ క్రమంపై పూర్తి విచారణ జరిపి ఉకు పాదం మోపుతా అని హెచ్చరించారు. విశాఖకు గ్రీన్ సిటీగా తీర్చిదిద్దుతాం అని హామీ ఇచ్చారు.

## ఈ ఫలితం వైసీపీ నేతలకు గుణపాఠం కావాలి

విశాఖపట్నం, జూన్ 10, ప్రభాతవార్త

చట్టాన్ని అతిక్రమించేలా ఎవరూ ప్రవర్తించవద్దని పార్టీ నాయకులను కార్యకర్తలను విశాఖపట్నం ఎంపీ శ్రీభరత్ విజ్ఞప్తి చేశారు. ఎంపీ ఎన్నికైన తరువాత తొలిసారిగా విశాఖపట్నంకు వచ్చిన ఆయనకు ఎంవీపీ కాలనీలో ఉన్న తన పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు హాజరై అభినందనలు తెలిపారు. ఈసందర్భంగా రామోజీరావు కి సంతాపం తెలిపి రెండు నిమిషాలు పాటు తెలుగుదేశం పార్టీ నేతలు కార్యకర్తలు మౌన ంపాటించారు. వైసీపీ ఆరాచక పాలన పై అలుపెరుగని పోరాటం రామోజీ చసారని శ్రీభరత్ కొనియాడారు. తెలుగు జాతి ఒకమహోన్నత శిఖరాన్ని కోల్పోయింది అని అన్నారు. ప్రజా క్షేమం కోసం రాష్ట్ర అభివృద్ధికోసం పత్రికా రంగం ద్వారా విశేష కృషి చేశారని ఆయన అన్నారు. కార్యకర్తలు అభిమానులు అత్యుత్సాహం ప్రదర్శించి చట్టాన్ని చేతిలోకి తీసుకొని ఆహంకారంతో వ్యవహరిస్తే ఫలితం ఎలా ఉంటుందో మొన్నటి ఎన్నికల్లో వైసీపీ నాయకులు కార్యకర్తలు చవిచూసారు అని అన్నారు. విశాఖలో ప్రశాంతత ను తిరిగి నెలకొల్పుతామని చట్టం తన పని తాను చేసుకుపోతుంది అని తప్పు చేసిన వైసీపీ నాయకులకు కార్యకర్తలకు చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఆయన కార్యకర్తలకు తెలిపారు. ఆర్థిక వనరులను దృష్టిలో ఉంచుకొని ప్రాధాన్యత క్రమంలో సమస్యల పరిష్కారం చేస్తామని సమ తూకం పాటిస్తూ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది ఆయన తెలిపారు. కేంద్ర ఎన్డీఏ ప్రభుత్వం లో చేరటం ద్వారా రాష్ట్రానికి రావాల్సిన ప్రయోజనాలను సాధించుకుంటాం అని అన్నారు. ఈకార్యక్రమానికి విశాఖ తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు విశాఖ టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు గండి బాబ్జీ విశాఖ జనసేన బిజెపి నాయకులు ఉషాకిరణ్, శాఖరి శ్రీనుబాబు, అంగి ప్రశాంతి శ్రీధర్ తెలుగుదేశం జనసేన కార్పొరేటర్లు వార్డు అధ్యక్షులు అభిమానులు నగరంలో పారిశ్రామి వేత్తలు ప్రముఖులు వ్యాపార వర్గాలు భారీ సంఖ్యలో పాల్గొని శ్రీభరత్‌ను అభినందించారు.

## స్వర్గీయ ఎంవివిఎస్ మూర్తి సేవలు ఎనలేనివి

విశాఖపట్నం, జూన్ 10, ప్రభాతవార్త

గీతం విద్యాసంస్థల వ్యవస్థాపకుడు ఎంవివిఎస్ మూర్తి సేవలు మరువలేనివని విశాఖ పార్లమెంట్ సభ్యుడు ఎం. శ్రీభరత్ అన్నారు. సోమవారం విశాఖకు చేరుకున్న ఆయన గీతం విద్యాసంస్థల సమీపంలోని తన తాతగారైన స్వర్గీయ ఎంవివిఎస్ మూర్తి జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన స్మృతివనం లో నివాళులర్పించారు. స్వర్గీయ ఎంవివిఎస్ మూర్తి గీతం విద్యాసంస్థల ఏర్పాటుతో పాటు విశాఖ పార్లమెంట్ సభ్యుడిగా సేవలందించారని, ఆయన వారసత్వాన్ని కొనసాగిస్తూ ఈ ఏడాది జరిగిన లోకసభ ఎన్నికలలో 5 లక్షలకు పైగా భారీ మెజారిటీతో శ్రీభరత్ గెలుపొంది రికార్డు సృష్టించారు. కొద్ది రోజుల్లో ప్రారంభం కానున్న పార్లమెంట్ సమావేశాలకు హాజరుకానున్న శ్రీభరత్ తాత సమాధి వద్ద నివాళులర్పించారు. అనంతరం ఎంవివిపీ కాలనీలోని కార్యాలయానికి పెద్ద ఎత్తున తరలివచ్చిన పార్టీ శ్రేణులు, అభిమానులను కలిసి ధన్యవాదాలు తెలిపారు.

## ఘనంగా కొనసాగుతున్న మోదకొండమ్మ ఉత్సవాలు

పాడేరు,జూన్10,ప్రభాతవార్త:

ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్య దేవత, మన్యం ప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ మోదకొండమ్మవారి జాతర మహోత్స వాలు ఘనంగా జరుగుతు న్నాయి. రెండవ రోజు సోమ వారం అమ్మవారిని దర్శించు కోవడానికి వివిధ ప్రాంతాల నుంచి వేలాది మందిగా పాడేరుకు తరలివచ్చారు. అంతేకాకుండా అమ్మవారి సతకం పట్టు వద్ద కొలువుదీరి ఉన్న అమ్మవారి ఉత్సవ విగ్రహం, ఘటం, పాదాలను దర్శించుకోవడా నికి బారులు తీరారు.అలాగే పాడేరు అమ్మవారి ఆలయానికి భక్తులు దర్శనానికి రావడంతో ఆలయ, ఉత్సవ కమిటీ భక్తులకు అన్ని అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసారు. పట్టణంలో ఉత్సవాల్లో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఏఎస్పీ తెహిన్ సిన్హా ఆదేశాల మేరకు పాడేరు ఎస్పీ ధీరజ్ బందోబస్తును పర్యవేక్షిస్తుండగా, పాడేరు ఇన్‌స్పెక్టర్ దేవరాపల్లి నవీన్ కుమార్, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఎస్ఐలు బందోబస్తు నిర్వహిస్తున్నారు. ఆదివారం పాడేరు పట్టణం అంబేద్కర్ జంక్షన్, సినిమాహాలు జంక్షన్,మెయిన్ రోడ్డు సతకంపట్టు వద్ద ఏర్పాటు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమా లను తిలకించడానికి ఏజెన్సీ నలుమూలల నుంచి వచ్చిన భక్తులతో రహదారులన్నీ కిక్కిరిసిపోయాయి.

## కమనీయం ... అప్పన్న కల్యాణం

సింహాచలం, ప్రభాతవార్త:

శ్రీవరహలక్ష్మీనృసింహస్వామివారి నిత్యకల్యాణాన్ని సోమవారం విశేషంగా నిర్వహించారు. ఆర్జిత సేవల్లో భాగంగా ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు. పాల్గొన్న భక్తులు తమ గోత్రనామాలతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన ,పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ ,నూతనయజ్ఞోపవీత సమర్పణ ,జీలకర్ర, బెల్లం,మాంగళ్య ధారణ,లతంబ్రాలు ప్రక్రియను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనం ,శేషవస్త్రాలు ,స్వామివారి ప్రసాదాలు అందజేశారు.

## దామనపల్లి ఆర్బికెలో విత్తనాల పంపిణీ

### రాయితీ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి : సర్పంచ్ రామకృష్ణ

గూడెంకొత్తవీధి, జూన్ 10, ప్రభాతవార్త



రైతు భరోసా కేంద్రాలలో రాయితీతో అంది స్తున్న విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని దామనపల్లి సర్పంచ్ కుందేరి రామకృష్ణ అన్నారు. సోమవారం దామనపల్లి రైతు భరోసా కేంద్రంలో రైతులకు విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 90శాతం రాయితీ ద్వారా అందిస్తున్న విత్తనాలను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాల న్నారు. వర్షాకాలంలో పంటలపై కీటకాల ప్రభావం ఎక్కువ ఉంటుందని కీటకాల నుంచి రక్షణకు మందులు ఏ విధంగా వాడాలో స్థానిక రైతు భరోసా కేంద్రాల ద్వారా సలహాలు సూచనలు తీసుకోవాల న్నారు. వ్యవసాయ పద్ధతులను సక్రమంగా పాటిస్తే అధిక లాభాలు అర్జించే అవకాశం ఉందని జాగ్రత్తలతో సాగు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సెక్రెటరీ కళ్యాణ్ కృష్ణ, అగ్రికల్చర్ అసిస్టెంట్ జోసెఫ్, మహిళా పోలీస్ భారతి, డిజిటల్ అసిస్టెంట్ శేఖర్, వెటర్నరీ అసిస్టెంట్ బాలరాజు, వార్డు మెంబర్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గాజువాకను అభివృద్ధి పధంలో నడిపిస్తా

### అర్హులైన ప్రతీ ఒక్కరికి తెదేపా పథకాలు

### -జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి : ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

గాజువాక, జూన్ 10, ప్రభాతవార్త

గాజువాకను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడిపిస్తానని, అర్హులైన ప్రతీ ఒక్కరికి తెదేపా పథకాలు అందేవిధంగా కృషి చేస్తానని గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. సోమవారం గాజువాక తెదేపా కార్యాలయంలో గాజువాక ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావును గాజువాక ప్రింట్ అండ్ మీడియా జర్నలిస్టులు ఘనంగా సత్కరించారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో గాజువాక ఎమ్మెల్యేగా రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీ సాధిం చిన పల్లాను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గాజువాక జర్నలిస్టుల సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. గృహాలు కేటాయింపు, వైద్య సేవలు, గౌరవ వేతనం, ఆర్థిక భరోసా తదితర సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ని కల ముందు ఇచ్చిన హామీలను తప్పకుండ తీర్చే విధంగా కృషి చేస్తామని అన్నారు. అలాగే జర్న లిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని అన్నారు. ముఖ్యంగా జర్నలి స్టుల సంఘానికి ఒక భవనం ఏర్పాటుకు స్థలంతో పాటు, నిర్మాణానికి కృషి చేస్తానని అన్నారు. నా గెలు పులో కూడా జర్నలిస్టుల పాత్రను మర్చిపోలేనని అన్నారు. ఈ కార్యక్రమానికి గాజువాక జర్నలిస్టులు రాము, పరశురామ్, ప్రసాద్, వార్త రాజు, మీడియా విజన్ రాజు, గ్రేటర్ న్యూస్ రాజు, సామాజిహిత రాజు, టీవీ-5 శ్రీను, వసంత్, సుమన్ టీవీ నాయుడు, గౌతమ్, మూర్తి, సంతోష్, తదితరులు అభినందించిన వారిలో ఉన్నారు.

## మహిళలకు చీరలు పంపిణి

గాజువాక, జూన్ 10, ప్రభాతవార్త



శ్రీ పెంటమంబ ఆలయ ట్రస్టు వారి సహ కారంతో ఆలయ స్థాపకులు క్రీ.శే.నమ్మి సైదు లు జ్ఞాపకార్థం స్థానిక మహిళలకు చీరలు పంపిణీ చేశారు. సోమవారం హిమాచల్ నగర వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా ఎమ్మెల్యే గణబాబు, వార్డు కార్పొరేటరు భర్త, వైకాపా అధ్యక్షులు పుర్రె సురేష్ యాదవ్‌లు మాట్లాడుతూ కార్యక్రమం నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్ర మంలో గాజువాక స్టీల్ సిటీ నందమూరి బాలకృష్ణ ఫాన్స్ అధ్యక్షులు నమ్మి గౌరీశ్వరరావు, జిఎస్ గురునాథ్, పల్లా అప్పారావు, నందమూరి అభిమానులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా సినీ హీరో నందమూరి బాలకృష్ణ పుట్టినరోజు వేడుకలు

గాజువాక, జూన్ 10,ప్రభాతవార్త

గాజువాక స్టీల్ సిటి నందమూరి ఫాన్స్ అధ్యక్షులు నమ్మి గౌరీశ్వర రావు అధ్వర్యంలో నటసింహ నంద మూరి బాలకృష్ణ 64వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం జీవీఎంసీ 59వ వార్డు, హిమాచల్‌నగర్, శ్రీ పెంటమంబ ఆలయం వద్ద జరిగిన ఈవేడుకల్లో అభిమానులు కేక్‌ను కట్ చేసి బాల కృష్ణకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫ్యాన్స్ గౌరవ అధ్యక్షులు, 59వ వార్డు కార్పొరేటర్ ప్రతినిధి పుర్రె పూర్ణ సురేష్ యాదవ్ నందమూరి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతులు అందజేత

గాజువాక, జూన్ 10, ప్రభాతవార్త



గాజువాకలో ఈనెల 8,9 తేదీలలో ఏపీ స్టేట్ పవర్ లిఫ్టర్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్య దర్శులు అండి బోయిన అప్పారావు, మరల భాస్కరరావు ఆధ్వర్యంలో రెండు రోజులు జరిగిన స్టేట్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో గెలు పొందిన క్రీడాకారులకు గోల్డ్ సిల్వర్ బ్రాంచ్ మెడల్స్‌తో పాటుగా సర్టిఫికెట్‌లను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపీ హైకోర్టు న్యాయవాది, ఆంధ్ర రాష్ట్ర యాత సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు అండిబోయిన లక్ష్మి పాల్గొని మాట్లాడుతూ గెలుపొందిన విజేతలకు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. ప్రతి ఒక్కరూ క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని, తద్వారా సమాజంలో మంచి పేరు,ఉపాధి అవకాశాలు వస్తాయని అన్నారు. అనంతరం పోటీలలో విజేతలలో ఎక్కువ బరువును లిఫ్ట్ చేసి ముందున్న క్రీడాకారులు జీవిని, సత్య నారాయణ, రమేష్ యాదవ్‌లను విజేతల స్ట్రాంగ్ మెన్‌తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముత్తూట్ ఫైనాన్స్ బ్యాంకు మేనేజర్ శ్రీలత ఏఎస్ఐ అనురాధ దుర్గాప్రసాద్, అసోసియేషన్ సభ్యులు గుత్తుల రాంబాబు, సత్యారావు, రంజాన్, తప్ప అప్పారావు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## బంగారు పతక విజేతలకు కలెక్టర్ అభినందన



పాడేరు, జూన్10, ప్రభాతవార్త

జాతీయ స్థాయి పరుగు పోటీలలో బంగారు బహుమతులు గెలుచు కున్న ఇద్దరు క్రీడాకారులను జిల్లా కలెక్టర్ ఎం.విజయ సునీత అభి నందించారు. ఇటీవల మే 25 నుండి 28 వరకు ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని వారణాసిలో ఖేలో భారత్ యూత్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పరుగు పందాలు పోటీలలో పాడేరు నుండి కొర్రా గోపి, కిల్లో బుద్దు జాతీయ స్థాయిలో మొదటి బహుమతి పొందినట్లు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారి ఎ.జగన్మోహన్ పేర్కొన్నారు. కొర్రా గోపి 5 కిలోమీటర్లు పరుగు పందెంలో మొదటి స్థానం సాధించి బంగారు పతాకాన్ని, కిల్లోబుద్దు 10 కిలోమీటర్లు పరుగు పందెంలో మొదటి స్థానం సాధించి బంగారు పతాకాన్ని కైవసం చేసుకున్నారని ఆయన వివరించారు. ఈ నేపధ్యంలో గెలుపొందిన క్రీడాకారులు జిల్లా కలెక్టర్ ఎం.విజయ సునీతను సోమవారం తన ఛాంబర్‌లో కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్రీడాకారులను ప్రోత్సహిస్తామని, అంత ర్జాతీయ స్థాయిలో కూడా రాణించాలని అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడాధికారి ఎ.జగన్మోహన్ రావు పాల్గొన్నారు.



**ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్న నారా చంద్రబాబు నాయుడుని, ఉండవల్లిలో వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపిన పాయకరావుపేట నియోజకవర్గ శాసన సభ్యురాలు వంగలపూడి అనిత (నక్కపల్లి - ప్రభాతవార్త)**

## కలెక్టర్ విజయ సునీతను కలిసిన ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు



పాడేరు, జూన్10, ప్రభాతవార్త

పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు సోమవారం జిల్లా కలెక్టర్ విజయ సునీతతో పాటు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హాను మర్యాదపూర్వకంగా కలిశారు. జల్లెక్టర్, ఎస్పీ దుశ్శాలువాలు కప్పి సన్మానించారు. పాడేరు మోదకొండమ్మ అమ్మవారి జాతరలో సాంస్కృతిక కార్యక్రమాల సమయం పెంచాలని, ఉత్సవాల సజావుగా విజయ వంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## అట్టహాసంగా కల్కి మూవీ థియేట్రికల్ ట్రైలర్ విడుదల

అనకాపల్లి, జూన్ 10, ప్రభాతవార్త



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిం చిన కల్కి మూవీ చిత్రం ఈనెలా ఖరులో థియేటర్లో విడుదల అవు తున్న సందర్భంగా సోమవారం థియేట్రికల్ ట్రైలర్‌ని ప్రభాస్ అభి మానుల కోసం భారత దేశ వ్యాప్తం గా ఈసినిమా విడుదల అవుతున్న థియేటర్లో ట్రైలర్ విడుదల కార్యక్ర మం ఈ చిత్ర నిర్మాణ సంస్థ ప్లాన్ చేసింది. దానిలో భాగంగా అనకా పల్లి సత్యనారాయణ థియేటర్లో వందలాదిమంది ప్రభాస్ అభిమానుల కేరింతల నడుమ అట్టహాసంగా ట్రైలర్ విడుదల చేశారు. హాలీవుడ్ స్థాయిలో వున్న ఈ ట్రైలర్‌ని చూసిన అభిమానులు ఆనందానికి అవ ధులు లేవు. మళ్ళీ చరిత్ర సృష్టించే చిత్రం అవడం ఖాయం అంటూ స్టేట్ వైడ్ ప్రభాస్ ఫ్యాన్స్ కార్యవర్గ సభ్యులు జీవిఎల్ఎన్ రాజు, కాండ్రేగుల జోగేంద్ర, ఆళ్ల ప్రవీణ్ సమక్షంలో థియేటర్ అధినేతలు కొణ తాల రామలింగస్వామి ఆనందోత్సవ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో బుద్ధ శ్రీను, ఏజెంట్ సురేష్, అభిమాన సంఘం రథసారథులు జీవిఎల్ఎన్ రాజు, కాండ్రెగుల జోగేంద్ర, ఆళ్ల ప్రవీణ్, కొణతాల అరవింద్, అరవింద్, అశోక్, సతీష్ వర్మ, నారి శివయ్య, బుద్ధ మనోహర్, కె.శ్రీనివాస్, తదితరులతో పాటు వందలాది మంది ప్రభాస్ అభిమానులు పాల్గొన్నారు.

## ఆ 12 మంది కార్పొరేటర్లు జంపేన?

### ఎన్నికల ముందు చేసిన ప్రకటన నిజమౌన? -అవుననే అంటున్నారు పరిశీలకులు

(విశాఖపట్నం, ప్రభాతవార్త)

వైకాపాలో నుండి12 మంది కార్పొరేటర్లు జంపు జిలానీల వుతున్నారు అన్న ప్రచారం మళ్ళీ ఊపందుకుంది. ఎన్నికల ఈ ప్రచారం మొదలైనా అందుకు కారణం అప్పట్లో ఎమ్మెల్సీగా పోటీ చేసిన సీతంపేట సుధాకర్ రాజు. వైకాపా మీద అలిగిన ఆయన ఆ పార్టీ నుండి బయటికి వచ్చి ఆ తరువాత తెలుగుదేశం పార్టీలో చేరిపోయారు. ఆ తరువాత ఆయనకు టీడీపి పెద్ద పీట వేసింది. ఆయనను దక్షిణ నియోజక వర్గం ఇన్‌చార్జీ పదవి ఇచ్చి గౌరవించింది. ఎన్నికలు అయ్యాక ఈ నియోజక వర్గానికి కేటాయించిన జనసేన పార్టీ అభ్యర్థిగా వంశీకృష్ణ శ్రీనివాస్ గెలిచాడు కూడా. అదీ సామాన్యమైన మెజార్టీతో కాదు రాష్ట్రంలో ఎక్కడ లభించని అపూర్వ మెజార్టీతో. కూటమి గెలుపు ప్రమాణ స్వీకారం త్వరలో జరిగి ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేయబోతున్నారు కూడా. ఇలాంటి తరుణంలో మళ్లీ జీవీఎంసిలో 12 మంది కార్పొరేటర్లు జంప్ అవ్వబోతున్నారనే ప్రచారం మొదలయ్యింది. 12 మంది మరుతారా, ఇంకా ఈ సంఖ్య పెరుగుతుందా అనేది తేలాల్సి ఉంది. దీనికి తోడు గతంలో అంటే ఎన్నికల ముందు ప్రెస్‌మీట్ పెట్టి మరీ వైసీపీ నుండి తమంతా జంప్ అవుతున్నట్లుగా కూడా ప్రకటించారు. అయితే జంప్ మాట ఎలా ఉన్నా ఇప్పుడు అసలు వీరు నిజంగా జంప్ అవుతారా? జంప్ అయితే వీరంతా జనసేన పార్టీలోనే చేరుతున్నారనేదన్లో నిజం ఎంత ఉందనేది తేలాలి. ఎందుకంటే వైకాపా నుండి జంప్ అవుతామని ప్రెస్‌మీట్ పెట్టిన వారిలో అప్పటి సూత్రధారుడు సీతంపేట సుధాకర్ రాజు ఇప్పుడు టీడీపిలో అన్నారు. ఆ నియోజక వర్గం ఎమ్మెల్యే ఇప్పుడు జనసేన తరపున ప్రాతినిధ్యం వహిస్తున్నారు. మరి ఎమ్మెల్యేతో పాటు వైసీపీ కార్పొరేటర్లు జనసేనలో చేరుతారా? లేక సీతంపేట సుధాకర్ రాజు ఉన్న ఆయనతో పాటు టీడీపీలోకి జంప్ అవుతారా అన్నది స్పష్టంగా తేలాలి. ఈ 12 మంది కార్పొరేటర్లు జంప్ అవ్వబోతున్నారా? జంప్ అయ్యేది జనసేన పార్టీలోకా టీడీపీ పార్టీ లోకా అనేది స్పష్టత రావాల్సి ఉంది. ఆ స్పష్టత వచ్చే వరకూ సస్పెన్స్ తప్పదు మరి.

## ఘనంగా వాంబేకాలనీలో తెదేపా విజయోత్సవం

పీఎం పాలెం, జూన్10, ప్రభాతవార్త



భీమిలి నియోజకవర్గం 7వ వార్డు, వాంబే కాలనీలో, తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీలు ఉమ్మడి కూటమి గెలిచిన విశాఖ పార్ల మెంటరీ ఎంపి శ్రీభరత్, భీమిలి నియోజక వర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు విజయో త్సవం 7వ వార్డు, వాంబేకాలనీ తెలుగుదేశం పార్టీ తెలుగుమహిళా వరలక్ష్మి, హసీనా, ఎన్. లక్ష్మి నాయకులు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతి శివాజీ, విశాఖ పార్లమెంటరీ కార్యదర్శి నాగోతి సూర్యప్రకాష్, 7వ వార్డు జనసేన అధ్యక్షులు నాగోతి నరసింహనాయుడు, బీజేపీ వాసు, పిల్లా కృష్ణ, పిల్లా శ్రీను, ఈశ్వరరావు, అచ్యుత్‌రావు, కాశీ, మురళి, లీలా, కుమారి, సంతోషి, రాణి, భారతి, మహాలక్ష్మి ఆదిలక్ష్మి,గోపి, రామారావు, రాజు, సీతారాం, వెంకటలక్ష్మి, దోల లక్ష్మీ రోజా, లక్ష్మి బీజేపీ, జనసేన, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## విశాఖ ఉక్కు కార్మికులకు తక్షణమే వేతనాలు చెల్లించాలని వినతి

గాజువాక, జూన్ 10, ప్రభాతవార్త



విశాఖ ఉక్కు కార్మికులకు తక్షణమే వేతనాలు చెల్లించాలని స్టీల్ ప్లాంట్ సిఐటియు గౌరవ అధ్యక్షులు జె.అయోధ్యరాం డిమాండ్ చేశారు. సోమవారం స్టీల్ సిఎండి అతుల్ భట్‌ను ఆయన కార్యాలయంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్న ప్పటికీ స్టీల్‌ప్లాంట్ కార్మికులకు ఒకటో తారీకు జీతం రాకపోవడం దారుణమని అన్నారు. ప్రతినెల జీతాలలో ఈఎంఐలు కట్టేవారు అధికశాతం ఉన్నారని, ప్రతి నెల ఈఎంఐ చెల్లించకపోవడంతో ఆర్థికంగా కార్మికులు ఆర్థికంగా ఇబ్బం దులకు గురవుతున్నారని తెలిపారు. పిల్లల ఫీజుల నుంచి ఇంటి అద్దెల వరకు అని ఖర్చులు నెల మొదటి వారంలోని వస్తాయని యాజమాన్యం ఈ పరిస్థితిని గుర్తించి వెంటనే కార్మికులకు ఒకటో తేదీన జీతాలు చెల్లించాలని కోరారు. వచ్చే నెల నుంచి ఎట్టి పరిస్థితుల్లోనూ కార్మికుల జీతాలు సమయానికి అందేలా చర్యలు చేపట్టాలని సిఎండితో చర్చించారు. ఈ కార్యక్రమంలో స్టీల్ సిఐటియు అధ్యక్ష ప్రధాన కార్య దర్శులు వైటి దాస్ యు.రామస్వామి, టీవీఎస్ బి.రాజు నీలకంఠం, మరిడయ్య, గంగాధర్ పాల్గొన్నారు.

## భూ ఆక్రమణపై పోలీసులకు ఫిర్యాదు



ఆనందపురం, మే 10, ప్రభాతవార్త

మండలంలోని గంభీరం వద్ద జాతీయ రహదారిని ఆనుకొని ఉన్న ప్రభుత్వ భూమిని కొంతమంది ఆక్రమించడానికి ప్రయత్నించగా రెవెన్యూ అధికారులు పోలీసులకు సోమవారం ఫిర్యాదు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. గంభీరం పంచాయితీ సర్వే నంబరు 174/3లో 3.60 ఎకరాల ప్రభుత్వ భూమి ఉండగా ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సంస్థకు 3.50 ఎకరాలు కేటాయించగా అక్కడ గొడౌన్లు నిర్మించారు. కాగా ఇంకా అక్కడ 10 సెంట్లు భూమి మిగిలి ఉంది. అది జాతీయ రహదారిని అనుకొని ఉండి ఎంతో విలువైనది కావడంతో దీనిపై కొంతమంది కన్ను పడింది. ఇదే అదునుగా ఎన్నికల సమయంలో ఆ భూమిని మట్టితో కప్పి చదును చేశారు. ఆ విషయాన్ని గుర్తించిన రెవెన్యూ అధికారులు అక్కడ హెచ్చరిక బోర్డుని ఏర్పాటు చేశారు. ఇదిలా ఉండగా మరలా రెండు రోజుల నుంచి అదే స్థలంలో కొంతమంది ఆక్రమిత దారులు రాత్రివేళ భూమిని చదును చేసే కార్యక్రమం చేపట్టారు. ఈ విషయాన్ని గమనించిన వీఆర్వో దేవరాజ్ స్థానిక తహశీల్దార్ హేమంత్‌కుమార్ దృష్టికి తీసుకొని వెళ్లారు. ఆయన సూచనలు మేరకు భూకబ్జాపై ఆనందపురం పోలీసులకు విఆర్ఓ ఫిర్యాదు చేయగా దర్యాప్తు చేస్తున్నారు.

## ఆంధ్రాప్రీమియర్ లీగ్,మన ఆంధ్ర మన ఏపీఎల్ నూతన లోగో ఆవిష్కరణ




విశాఖపట్నం, జూన్ 10, ప్రభాతవార్త

ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిం చనున్న ఆంధ్రా ప్రీమియర్ లీగ్ తమ మూడవ ఎడిషన్‌ను మన ఆంధ్ర మన ఏపీఎల్ నూతన లోగోను టోర్నమెంట్ ప్రచారాన్ని విశాఖ నకు చెందిన ఐపిఎల్ క్రీడాకారులు నితీష్ కుమార్ రెడ్డి (సన్ రైజర్స్ హైదరాబాద్) కే ఎస్ భరత్ గారికి బూయి (ఢిల్లీ కాపిటల్స్) చేతుల మీదుగా సోమ వారం విశాఖలో ఆవిష్కరించారు. ఈసందర్భంగా మీడియా సమావేశంలో ఆంధ్ర క్రికెట్ అసోసియే షన్ కార్యదర్శి ఎస్ ఆర్ గోపినాథ్ రెడ్డి మాట్లాడు తూ ఆంధ్రా ప్రిమియర్ లీగ్ టోర్నమెంట్‌లో 120మంది క్రీడాకారులతో ఆరుజట్లు, 19మ్యాచ్‌లు నిర్వహిస్తున్నా మన్నారు. లీగ్ మ్యాచ్‌లను జూన్ 30వ తేదీ నుంచి జూలై 13వ తేదీ వరకు విశాఖ కడప నగరాలలో నిర్వహించుటకు సన్నాహాలు చేస్తున్నామని ఆంధ్రా క్రీడాకారులు తమ క్రికెట్ నైపుణ్యతను అంతర్జాతీయ స్థాయిలో ప్రదర్శించుకునేందుకు ఆంధ్రా ప్రీమియర్ లీగ్ ఒక చక్కటి వేదిక. ఏపిఎల గత రెండు సీజన్ల అద్వితీయ విజయపరంపరతో ఈ మూడవ ఎడిషన్ ఏపిఎల్ 2024ను సరికొత్త లోగో నూతన ప్రచారంతో అత్యున్నత స్థాయికి తీసుకెళ్లాలని భావిస్తున్నాము అన్నారు. వర్తమాన క్రీడాకారులు ప్రాంతీయ స్థాయి నుంచి ఇండియన్ ప్రీమియర్ లీగ్ జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించు అవకాశాలు కల్పించు లక్ష్యంతో ఉన్నామని అన్నారు. ఈ ఏపిఎల్ సీజన్-3 సరికొత్త రికార్డును సృష్టిస్తుందని ప్రేక్షకులు క్రికెట్ చక్కగా ఆస్వాదిస్తారని భావిస్తున్నాను అన్నారు.

## నెంబర్ వన్ నేత వంశీకృష్ణ


### రికార్డు స్థాయిలో చరిత్ర సృష్టించిన జనసేన నేత - రాష్ట్ర వ్యాప్తంగా ప్రశంసల వర్షం

విశాఖపట్నం, జూన్ 10, ప్రభాతవార్త



39వ వార్డులో జరిగిన కార్య క్రమంలో ప్రజా సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి కోసూరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నెంబర్ వన్ నేత, పోలైన ఓట్లలో 70శాతానికి మి ంచి సాధించిన నాయకుడు చరిత్ర సృష్టించిన ధీరుడు ప్రత్యర్థి పార్టీ అభ్యర్థిని మట్టి కరిపించిన వీరుడు ఇదీ దక్షిణ నియోజకవర్గం జనసేన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పై రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న చర్చ. విశాఖ సౌత్ నుంచి 70.24శాతంతో రాష్ట్రంలో మొదటిస్థానం పొంది వంశీ రికార్డు విజయదుందుభి మోగించారు నిజానికి ఆయన నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా అతి తక్కువ కాలంలోనే ప్రజల మన్ననలు పొంది అతి తక్కువ కాలంలోనే ప్రజల మన్ననలు పొంది ఇంతటి స్థాయిలో ఓట్లు సాధించడం ఘనకీర్తిగా చెప్పు కుంటున్నారు. రాజకీయ విశ్లేషకులు సైతం అశ్చర్యం కలిగేలా పోల్ మేనేజ్మెంట్ చేశారనే ప్రశంసలు అందుతున్నాయి. రాబోవు ఫలితాలను రెండు నెలల ముందుగానే అంచనా వేసి ముందుగానే తన మెజార్టీని అఖండ విజయాన్ని చెప్పేశారంటే ఆయన సమర్థత ఎలాంటిదో ఊహించుకోవచ్చు ప్రస్తుతం రాష్ట్రంలో ఎక్కడ చూసిన ఒకటే మాట వంశీకృష్ణ అంచనాలకు మించి విజయాన్ని సొంతం చేసుకోవడం తోపాటు ప్రజాభిమాననేతగా చరిత్రలో నిలిచారని కొనియాడు తున్నారు. ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొ ంటూ రాజకీయలకన్నా ప్రజాభిమానమే శ్రేయస్కరంగా నిరంతరం ప్రజల్లో నిలిచి వారితో మమేకమై గెలుపు ఓటమిల కన్నా సేవా దృక్పాధానికి ప్రాధాన్యమి వ్వడం వంశీ గొప్పతనంగా చెప్పుకుంటున్నారు.

## అరాచక పాలనకు చరమగీతం




ఆనందపురం, జూన్ 10, ప్రభాతవార్త

రాష్ట్రంలో ఆరాచక పాలనకు ప్రజలు చరమగీతం పాడారని భీమిలి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జి పంచకర్ల సందీప్ చెప్పారు. ఆనందపురం మండల పార్టీ కార్యాల యంలో సోమవారం పార్టీ విజయోత్సవ వేడు కలు నిర్వహించారు ఈ సందర్భంగా సందీప్ మాట్లాడుతూ పోటీ చేసిన అన్ని స్థానాలలో గెలవడం పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ చరి ష్మాకు నిదర్శనంఅన్నారు. భీమిలి ఎమ్మెల్యేగా గంటా శ్రీనివాసరావును విశాఖ ఎంపీగా శ్రీభర త్‌ను బలపరిచినందుకు పార్టీ శ్రేణులను ఆయన అభినందించారు. ఈసందర్భంగా పార్టీ నాయకులు కార్యకర్తలు సందీప్‌ను ఘనంగా సత్కరించారు. పార్టీ జిల్లా కార్యదర్శి మజ్జి శ్రీను, మండల పార్టీ అధ్యక్షుడు తమ్మిన అప్పలరాజు, ప్రధాన కార్యదర్శి కొరుకొండ మూర్తి ఉపాధ్యక్షులు తాడివాడ శివకృష్ణ, బాలు, కుప్ప రామలక్ష్మి దొంతల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నామినేటెడ్ పోస్టులకు పాండ్రింకి రాజీనామా



ఆనందపురం, జూన్ 10, ప్రభాతవార్త

ప్రభుత్వ ద్వారా పొందిన పదవులకు పాండ్రింకి అప్పారావు రాజీనామా చేశారు. మండలంలోని నేలేరు గ్రామానికి చెందినపాండ్రింకి అప్పారావు ఆనందపురం సహకార సంఘం త్రిసభ్య కమిటీ అధ్యక్షుడుగా డీసీఎంఎస్ డైరెక్టర్‌గా కొనసాగుతున్నారు. కాగా ఇటీవల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారం కోల్పోవడంతో అప్పారావు తన పదవులకు రాజీనామా చేశారు.

## ఆసుపత్రిలో ప్రసవాలు చేసుకుంటేనే రక్షణ

ఆనందపురం, జూన్ 10, ప్రభాతవార్త



గర్భిణీలు అసుపత్రిలో ప్రసవాలు చేసు కుంటేనే రక్షణ ఉంటుందని ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి ఎం గంగు నాయుడు చెప్పారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం గర్భిణీలకు తనిఖీలు నిర్వహించారు ఈ సందర్భంగా గంగు నాయుడు మాట్లాడుతూ ఆసు పత్రిలో వైద్యులు పర్యవేక్షణలో ప్రసవా లు చేసుకున్నవారి ఆరోగ్యానికి పూర్తి రక్షణ ఉంటుందని చెప్పారు. గర్భిణీలు క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకొని పౌష్టికాహారం తీసికుంటే సుఖ ప్రసవం జరుగుతుందని వివరించారు. 6వ నెల నుంచి ప్రసవం అయ్యే వరకూ ప్రతినెల తనిఖీలు చేసుకోవాలని చెప్పారు. ఈ సందర్భంగా 42మంది గర్భిణీలకు పరీక్షలు నిర్వహించి ఆరోగ్య సలహాలు అందజేశారు. ఈకార్యక్రమంలో సామాజిక ఆరోగ్య అధికారి సాంబమూర్తి పర్యవేక్షకులు కృష్ణమోహన్ పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వీనులవిందుగా గరుడసేవ



సింహాచలం జూన్ 10ప్రభాతవార్త

సింహగిరిపై కొలువుతీరివున్న వరహాలక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో సోమవారం గరుడసేవ ఉత్సవంను భక్తులు వైభవంగా జరిపించారు. స్వామికి సుప్రభాతసేవ, అభిషేకం, ఆరాధనలు జరిపారు. అనంతరం భక్తులకు స్వామి దర్శనభాగ్యం కల్పించారు. గోవిందరాజు సన్నిధిలోని ఉత్సవమూర్తులను ప్ర త్యేకంగా అలంకరించారు. గరుడాళ్వార్ మండపంలోని వేదికపై దేవతామూర్తు లను అధిష్టింపజేశారు. సాంప్రదాయం ప్రకారం విశ్వక్సేన పుణ్యాహవచనం పూ జలు చేవారు. వేదమంత్రాలతో స్వామి నిత్యకల్యాణోత్సవాన్ని ఘనంగా జరి పారు. తర్వాత గరుడ వాహనంపై స్వామి ఉత్సవమూర్తిని అధిష్టింపచేసి ప్ర త్యేక పూజలు నిర్వహించారు.పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## 98వ వార్డులో బాలకృష్ణ 64వ జన్మదిన వేడుకలు



సింహాచలం జూన్ 10ప్రభాతవార్త

ప్రముఖ సినీనటుడు హిందుపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ జన్మదినం వేడుకలు 98వార్డులో ఘనంగా టిడిపి నాయకులు, బాలకృష్ణ అభిమానాలు నిర్వహించారు.ముఖ్య అతిథిగా 98వార్డు కార్పోరేటర్ పి.వి.నరసిం హం పాల్గొని కేక్ కట్ చేశారు.అనంతరం కార్పోరేటర్ మాట్లాడుతూ బాలకృష్ణకు ప్రజలు నుంచి అభిమానున్న నాయకుడు అని, సినీ రంగంలోగా ని, రాజకీయారంగంలోగాని తనదైన శైలిలో రాణిస్తూ హిందేపూర్ ఎమ్మెల్యేగా హ్యాట్రిక్ విజయాలను సాధించేరన్నారు. ఈ కార్యక్రమంలో బాలయ్య అభిమానులు టిడిపి నాయకులుపాల్గొన్నారు.

## ఈడిజిఇ శ్రేణి ఉత్పత్తులు విడుదల చేసిన క్యాస్ట్రోల్

జగదాంబ, జూన్ 10, ప్రభాతవార్త

క్యాస్ట్రోల్ ఇండియా లిమిటెడ్ ఈరోజు క్యాస్ట్రోల్ ఈడిజిఇ శ్రేణిలో అద్భుతమైన ఉత్పత్తులను ఆవిష్కరి ంచింది. ఈ ప్రీమియం, అధునాతన ఇంజన్ ఆయిల్, ఆన్‌డిమాండ్ పనితీరుకోసం రూపొంది చబడింది. ఇప్పుడు ప్యాసింజర్‌కార్ సెగ్మెంట్ కోసం రూపొందించబడిన మూడు కొత్త వేరియంట్‌లను కలిగిఉంది. ఇది ఆటోమోటివ్ వినియోగదారుల అభివృద్ధి చెందుతున్న అవసరాలను పరిష్కరిస్తుంది. బాలీవుడ్ నటుడు, బ్రాండ్ అంబాసిడర్ షారూఖ్‌ఖాన్ నటించిన స్టే ఏహెడ్ అనే ఆకర్షణీయమైన టెలివిజన్ వాణిజ్యప్రచారం ఈ ప్రారంభానికి మద్దతునిస్తుంది. టివిసి తన గ్రాండ్ ప్రీమియర్‌ను ఈనెల 9న ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న భారతదేశం-పాకిస్తాన్ టి20 క్రికెట్ మ్యాచ్ మధ్య ముగించింది.

## 20వ వార్డులో కూటమి విజయోత్సవ వేడుకలు

జగదాంబ, జూన్ 10, ప్రభాతవార్త



జివిఎంసి పరిధిలో గల 20వ వార్డు పెదవా ల్తేరు గాంధీసెంటర్ వద్ద కూటమి విజయోత్సవ వేడుకలను బైరెడ్డిపోతన్నరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంత రం స్వీట్లు పంపిణి కార్యక్రమం నిర్వహించి, అనంతరం తూర్పు నియోజకవర్గంఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబుకు, విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎం.శ్రీభరత్‌కు అభినందనలు తెలియచేసా రు. ఈ సందర్భంగా బైరెడ్డిపోతన్నరెడ్డి మాట్లాడుతూ ప్రజలు మాపై ఉంచిన నమ్మకానికి నిరంతరం ప్రజాశ్రేయస్సు కోసం గెలిచినటువంటి కూటమి సభ్యులు కష్టపడి పనిచేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి తూర్పు నియోజకవర్గం ఇన్‌చార్జి మురళీమోహన్‌రాజు, బిజెపి 20వ వార్డు అధ్యశ్రీక్షుడు పిడింట్ల అనిల్, జనసేన అధ్యక్షుడు రాధేశ్యామ్, టిడిపి నాయకులు చినిపిల్లి రామిరెడ్డి, కంబాపు శివారెడ్డి, చాట్లజ్యోతి, మురళి, మూర్తి, కూటమి సభ్యులు, అధిక సంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే బాలకృష్ణ జన్మదిన వేడుకలు



జగదాంబ, జూన్ 10, ప్రభాతవార్త

జివిఎంసి 55వ వార్డు టిడిపి కార్యా లయం వద్ద రాష్ట్ర తెలుగుమహిళ అధికార ప్రతినిధి డా.ఈతలపాక సుజాత ఆధ్వ ర్యంలో ప్రముఖ సినీ నటుడు, హిందూపురం నియోజకవర్గం ఎమ్మెల్యే బాలకృష్ణ జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేసి మహిళలకు చీరలు, కేక్ పంపిణి చేసారు. ఈకార్య క్రమంలో ఈ.ఈశ్వరరావు, జి.వారుబాబు, జి.నాగరాజు, ఎం.అప్పలనాయుడు.బి. శ్రీకాంత్,జె.ప్రకాష్,టి.నగేష్,ఎస్.చిన్నారెడ్డి, డి.గిరి, కె.వాసు, సిహెచ్.రమా, ఎం.ధన, ఎం.సుధ డి.లీలా,సిహెచ్.వీరమ్మ వార్డు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## 90వ వార్డులో నందమూరి నటసింహం బాలయ్య జన్మదిన వేడుక

జగదాంబ, జూన్ 10, ప్రభాతవార్త



నందమూరి నటసింహం, హిందూపురం హ్యాట్రిక్ ఎమ్మెల్యే మా నందమూరి బాలయ్య బాబు జన్మదినం సందర్భంగా విశాఖ జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు నరవ పైడిరాజు ఆధ్వర్యంలో 90వ వార్డు కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న 90వ వార్డు కార్పొరేటర్‌బొమ్మిడి రమణ అభిమానులను, తెలు గుదేశంపార్టీ కార్యకర్తల సమక్షంలో కేక్ కట్‌చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్య క్రమంలో పార్లమెంట్‌కార్యదర్శులు గొట్టిపాటిసురేష్ కుమార్, ఏగినాటి శ్రీనివాస్ చౌదరి, 90వ వార్డు వార్డు సెక్రటరీ కాలిశెట్టికనకరావు, యలమంచిలి కిషోర్, వేములు నరసింగ్‌రెడ్డి, ఎఎస్ఆర్‌శ్రీను, వేగి వెంకట్రావు,గోపి, రవి, బాలకృష్ణ అభిమానులు ,టిడిపి నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజుకు 'తెలుగుశక్తి' అభినందనలు

### విష్ణుకుమార్‌రాజుకు మంత్రివర్గంలో స్థానం కల్పించాలి - తెలుగుశక్తి అధ్యక్షుడు బివిరామ్



జగదాంబ, జూన్ 10, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గం నుంచి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కెకె రాజుపై భారీ మెజార్టీతో విజయం సాధించిన బిజెపి ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజును తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ సోమవారం సీతమ్మధారలోని ఆయన కార్యాలయంలో కలుసుకుని శాలువతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా బివిరామ్ మాట్లాడుతూ ఐదు సంవత్సరాలు పాటు వైసిపి పాలనలో రాష్ట్రంలో అరాచకాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందని వ్యాఖ్యా నించారు. వారి అరాచకాలు ఏరితిలో కొనసాగయంటే జాతీయ పతాకాన్ని సైతం అవమానించారని అన్నారు.ఈ సందర్భంగా ఎన్‌హెచ్5 లోఉన్న గ్రీన్‌బెల్ట్‌లో వైసిపి పతాకాన్ని ఏర్పాటు చేసారని, అయితే ఎన్నికల కోడ్‌రావడంతోదాన్ని తొలగించారన్నారు. ఈనేపథ్యంలో గ్రీన్‌బెల్ట్‌ప్రాంతంలో జాతీయపతాకాన్న ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే విష్ణుకుమా ర్‌రాజును బివిరామ్ కోరారు.అంతేకాకుండా విశాఖ ఉత్తర నియోజకవర్గంలో భారా మెజార్టీతో గెలుపొం దిన విష్ణుకుమార్ రాజుకు మంత్రివర్గంలో స్థానం కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని బివిరామ్ పేర్కొన్నారు. మంత్రిగా పదవీ భాధ్యతలు చేపట్టడానికి విష్ణుకుమార్‌రాజుకు అన్ని అర్హతలున్నాయని, అందువల్ల విశాఖ మంరిత అభివృద్ధిచెందుతుందని బివిరామ్ ఆశాభావం వ్యక్తం చేసారు.

## కూనవరంలో కూటమి ఆధ్వర్యంలో భారీ విజయోత్సవ ర్యాలీ

కూనవరం, జూన్ 10, ప్రభాతవార్త



రాష్ట్రంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి ఎన్నికల్లో అనూహ్యమైన విజయం సాధించడం పట్ల రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గం నుండి టిడిపి నుండి మిరి యాల శిరీషాదేవి ఘన విజయం సాధించడ ం పట్ల అల్లూరి జిల్లా కూనవరంలో సోమవా రం భారీ విజయోత్సవ ర్యాలీని నిర్వహించా రు. కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్నారు. వాహనాలపై నాయకులు కటౌట్‌లు, పార్టీల జెండాలతో డిజే సౌండ్ పాటలతో నృత్యాలు చేస్తూ కార్యకర్తలు ర్యాలీలో పాల్గొన్నారు. కూనవరం నుండి ప్రారంభమైన ర్యాలీ టేకులబోరు, భీమవరం తదితర గ్రామాల వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో తెలుగుదేశం నాయకులు చిలకాని ఉమ, గడేసుల ప్రేమ్‌చంద్, విచ్చు రాము, గడ్డి పాటి ప్రసాద్, రాజేష్, శివ, బిజెపి నాయకులు పాయం వెంకయ్య, భూపేష్, జనసేన నాయకులు బండారు సాంబశివరావు, దాసరి నరేంద్ర, మల్లంపల్లి హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాణస్వీకారానికి ముందే నెరవేరుతున్న హామీలు

### జమాల్‌ఖాన్ సేవలను కొనియాడుతున్న ముంపు మండలాల ప్రజలు




చింతూరు జూన్ 10 ప్రభాతవార్త

ముంపు మండలాల్లో ఎన్నికల హామీలు అమలు మొదలైంది.జమాల్‌ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 18 మంచినీటి బోర్లు ఏర్పాటు ప్రారంభం అయ్యింది. ఆదివారం చింతూరు మండలంలోని వీరాపురం గ్రామములో తెలుగుదేశం పార్టీ మాజీ మండల అధ్య క్షులు యండి జహంగీర్ ఆధ్వర్యంలో డా॥జమాల్‌ఖాన్ మంచినీటి బోరు వేయించారు. రాష్ట్రంలో తెలుగుదే శం ప్రభంజనం సృష్టించటంతో పాటు వైసిపికి కంచుకోట లాంటి రంపచోడవరం యంయల్ఎగా టిడిపి అభ్యర్థి మిరియాల శిరీష గెలుపొందటంతో ప్రమాణ స్వీకార పర్వం మొదలు కాకుండానే ఇచ్చిన వాగ్దాలు ముంపు మండలాల్లో ఒక్కొక్కటి అమలుకు నోచుకుంటున్నాయి. దాంతో ముంపు మండలాల్లో గ్రామాల్లో ప్రజలు చింతూరుకు చెందిన ప్రముఖ ఆయుర్వేద వైద్యుడు జమాల్‌ఖాన్ సేవలను కొనియాడుతున్నారు.ఎన్నికలకు కొన్ని రోజుల ముందు చంద్రబాబునాయుడి సమక్షంలో టిడిపిలో చేరిన ఆయన ఆ నాటి నుండి రంపచోడవరం యంయల్ఎగా టిడిపి అభ్యర్థి గెలుపొందాలన్న లక్ష్యంగా కృషి చేశారు. చింతూరు, కూనవరం, వి.ఆర్.పురం, ఎటపాక మండలాల్లో గత ఎన్నో సంత్సరాలుగా జమాల్‌ఖాన్ చేస్తున్న సేవలు మరువలేనివి. గ్రామాల్లో మంచినీటి బోర్లు వేయించటం, చెరువులకు చిన్న చిన్న మరమత్తులు చేయించటం, అగ్ని ప్రమాద భాధిత కుటుంబాలను ఆదుకోవటం, వారి ఇంటి నిర్మాణానికి అవసరమైన రేకులు, పైపులు వంటివి అందించి ఆ కుటుంబాలకు నీడ కల్పించటంతో పాటు వారికి వెన్నుదన్నుగా నిలబడటం వంటి సేవలు లెక్కలేనన్ని. పండగలకు పేదలకు కావలసిన వస్తూవుల పంపిణి, చర్చిలు, మసీదుల్లో పనిచేస్తున్న వారికి జీతాలు ఇవ్వటం, పేదల పెండ్లికి వితరణ, నిరుపేలకు వైద్యసేవలు, గ్రామాల్లో యువత చెడుమార్గాల వైపు పయనించకుండా క్రిడా స్ఫూర్తిని రగిలించటం కోసం లక్షలు వెచ్చించి క్రీడా మైధానాల ఏర్పాటు, క్రికెట్ కిట్లు, వాలీబాల్ కిట్లు పంపిణి, పేద విద్యార్థులకు చదువుకోసం ఆర్థిక సహాయం,వరదల సమయంలో చింతూరు,ఎటపాక, కూనవరం, వి.ఆర్.పురం మండలాల్లో ముంపునకు గురైన వేలాది కుటుంబాలకు నిత్యవసర సరుకులు, గిన్నెలు, టార్పాలీన్లు వంటివి అందించి నాలుగు మండలాల్లో వేలాదిమంది గుండెల్లో ఆయన స్థానం సంపాధిం చారు. ఎన్నికలకు ముందు ఆయా గ్రామాల్లో మంచినీటి సమస్యలను గుర్తించిన ఆయన ఎన్నిల కోడ్ ఎత్తివేసిన మరుక్షణం నుంచి తాను ఇచ్చిన హామీల్లో భాగంగా మంచినీటి బోరు వేయించటం ప్రారంభించారు. దాదాపు 18బోర్లు వేయించటానికి ఆయన పనులను ప్రారంభించారు. ఒడ్డుగూడెం గ్రామస్తులకు గోదావరి నుండి నీటిని తోడటానికి ఇప్పటికే మోటార్లు ఏర్పాటు చేశారు. ఇలా తెలుగుదేశం పార్టీలో చేరిన ఆయన రంపచోడవరం యంయల్ఎగా మిరియాల శిరీషను గెలిపించటంలో కీలకపాత్ర పోషించారు.ఆయన సేవలు వేలాది కుటుంబాలపై ప్రభావం చూపటంతో వైసిపి కంచుకోట బ్రద్దలైందని ప్రజలు చెప్పుకుంటున్నారు. ప్రభుత్వం కొలువు దీరిన తరువాత యంయల్ఏ ద్వారా మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతామని ఆయన గర్వంగా చెపుతున్నారు. ఆయన చేపడుతున్న కార్యక్రమాల్లో నాలుగు మండలాలకు చెందిన తెలుగుదేశం నాయకులు పాలుపంచకుంటూ ఆయనను ప్రోత్సహిస్తున్నారు. దాంతో ఎన్నికల ముందు చేసిన సేవలకంటె మరిన్ని సేవలను గ్రామాల్లో విస్తరించి వేలాది మందిని తెలుగుదేశం పార్టీ వైపు ఆకర్షించేలా ఆయన సేవలను చేపడుతున్నారు.

## స్ప్రేయింగ్‌కు 141 పిహెచ్‌సిల్లో 2346 గ్రామాల ఎంపిక

### 2027 కల్లా మలేరియా నిర్మూలన : జోనల్ మలేరియా అధికారి డా.శాంతిప్రభ

కొయ్యూరు, జూన్10, ప్రభాతవార్త



రీజినల్‌పరిధిలోని 141పిహెచ్ సిల్లోని 2346గ్రామాలను దోమల మందు స్ప్రేయింగ్‌కై ఎంపికచేసి నట్టు, ఎంపి కచేసిన గ్రామాల్లో ఈ ఏప్రిల్ 15నుండి స్ప్రేయింగ్‌ను ప్రారంభించి నట్టు జోనల్ మలేరియా నిర్మూలనాధి కారి డా.శాంతి ప్రభ తెలిపారు. స్ప్రేయి ంగ్‌ను తీరును పరిశీలించేందు కుగాను సోమవారం ఆమె మండలంలోని యు.చీడిపాలెం పి హెచ్‌సిపరిధి గొట్లుపాడు గ్రామాన్ని, అలాగే రాజేంద్రపాలెం పిహెచ్‌సి పరిధిగ్రామాల్లో పర్యటించి, స్వయంగా స్ప్రేయింగ్‌తీరును ఆరాతీసారు. ఈ సంధర్భంగా రాజేంద్రపాలెం పిహెచ్‌సిలో విలేకరులతో మాట్లాడుతూ -ఆగస్టునుండి మలేరియా ఉధృతి ప్రారంభం కానున్న నేపథ్యంలో నివారణాచర్యల్లో భాగంగా దోమలమందు స్ప్రేయింగ్‌పై ప్రత్యేకదృష్టి సారించినట్టు తెలిపారు. ఎంపికచేసిన గ్రామాల్లో స్ప్రేయింగ్‌ను శతశాతం పూర్తిచేసి 2027కల్లా మలేరియాను పూర్తిగా నిర్మూలించడానికి ప్రత్యేకప్రణా ళిక తయారుచేసినట్టు వివరించారు. పిహెచ్ సిల్లో మందుల కొరత ఏమాత్రం లేదన్నారు. గ్రామాల్లో ఎక్కడ నీరునిల్వ ఉండకూడదో తెలుపుతూ, ఈ విషయ మై గ్రామస్థులకు సిబ్బంది అవగాహన కల్పించాలన్నారు. ప్రతీ శుక్రవారం నిర్వహించే డ్రైడే,ఫ్రైడే సంధర్భంగా నీరునిల్వ ఉండకుండా నివారించాలన్నారు. ఈ చర్యలవలన దాదాపు 80శాతం దోమలను నివారించవచ్చు నన్నారు. అలాగే ఇళ్లల్లో కూడా కూలర్లు, ఫ్రిడ్జిలు, ఎసిలు ఉన్నచోట దోమలు ఎక్కువగా ఉండే అవకాశ ముందన్నారు. లేకపోతే డెంగ్యూ జ్వరాలు ప్రబలే ప్రమాదముందన్నారు. ప్రస్తుతం మలేరియా జ్వరాలు తగ్గుముఖంలో ఉన్నాయని ఆమె తెలిపారు. మలేరియా నివారణకు వైద్యశాఖ అధికారులు, సిబ్బంది కృషికితోడు గ్రామస్థుల సహకారం ఎంతైనా అవసర మని ఆమె అభిప్రాయపడ్డారు. ఎంపిహెచ్ ఇఒ తిరుపతిరావు, యు.చీడిపాలెంపిహెచ్‌సి వైద్యా ధికారి డా.జయ ప్రకాష్, ఎల్టీ జె.ఆనంద్, రాజేంద్రపాలెంపి హెచ్‌సి ఎల్టీ సతీష్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## బకులూరులో భారీ ఆంజనేయవిగ్రహ ప్రతిష్ట



కొయ్యూరు, జూన్10, ప్రభాతవార్త

భీమునిపట్నం శ్రీ సాయిరాంస్వామీజీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు పుట్టపల్లి గోపాలకృష్ణ,అలీషా దంపతులు, అలాగే దారకొండ ఉమామ హేశ్వర్రావు, స్వాతి దంపతుల చేతులమీదుగా మండలంలోని బకులూరు లో భారీ ఆంజనేయస్వామివిగ్రహ ప్రతిష్ట అత్యంతవైభవంగా నిర్వహించా రు. శ్రీ సాయిరాంస్వామీజి నేతృత్వంలో జరిగిన ఈ విగ్రహప్రతిష్ట కార్యక్ర మంలో గ్రామస్థులంతా హుషారుగా పాలుపం చుకోవడంతో గ్రామంతో ఆథ్యాత్మికపండగ వాతావర ణం చోటుచేసుకుంది. ఈ సంధర్భంగా గ్రామ స్థులను అభినందించిన శ్రీసాయిరాంస్వా మీజీ మాట్లాడుతూ తన ద్వారా ఇప్పటికే 731విగ్ర హాలను ప్రతిష్టిం చామని, ఇది 732వ విగ్రహంఅనీ తెలుపుతూ, ఇంకా ఎవరైనా ముందుకొస్తే మరిన్ని గ్రామాల్లో విగ్రహాలు ఏర్పాటు చేస్తామన్నారు. విగ్రహప్రతిష్ట అనంతరం గ్రామంలో భారీఅన్న సమారాధన నిర్వహించారు. కాగా తమ గ్రామంలో ఆంజనేయవిగ్రహ ప్రతిష్టకు సహకరించిన శ్రీసాయి రాంస్వామీజీ, రాజు, ఆర్ట్‌ఆఫ్‌లివింగ్ సంస్థ ఉపాధ్యాయులు జలుమూరి వెంక ట గిరిబాబులకు గ్రామస్థు లు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమ ఆద్యంతం పుట్టపల్లి గోపాలకృష్ణ, అలాగే జ లు మూరి వెంకట గిరిబాబు,భాగ్యలక్ష్మి దంపతులు, గ్రామపెద్దలు పెయ్యలదేవుడు, కోపూరులక్ష్మణరావు, జల్లిబా బులు, కోపూరురాంబాబు, బూసరిచింతమయ్య తదితరులు పర్యవేక్షించగా భారీసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఊపిరున్నంత వరకూ వైఎస్ జగన్మోహన్‌రెడ్డితోనే

### వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మారే ప్రసక్తేలేదు . పార్టీ మారితో భవిష్యత్, పుట్టగతులుండవు - వందతులను పార్టీ శ్రేణులు,ప్రజలు నమ్మవద్దు - పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు స్పష్టీకరణ

పాడేరు,జూన్10,ప్రభాతవార్త



వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తోనే జీవితాంతం ఉంటానని వేరే పార్టీలోకి వెళ్లే ప్రసక్తే లేదని వేరే పార్టీలోకి తాను వెళితే తనకు భవిష్య త్ పుట్టగతులు ఉండదని నూతనంగా ఎన్ని కైన పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వ రరాజు స్పష్టం చేసారు.సోమవారం పాడేరు వైసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు మాట్లాడారు. తాను పార్టీ మారుతున్నానని వస్తున్న వదంతులను ఎమ్మెల్యే త్రోసిపుచ్చా రు. తనకు ఇంత అవకాశం కల్పించిన జగన్మోహన్‌రెడ్డిని మోసం చేస్తే భవిష్యత్ పుట్టగతులు ఉండదని పునరుద్ఘాటించారు.గతంలో ఎవరైనా మోసం చేసి ఉండవచ్చేమో గానీ తనను నమ్మిన నియోజకవర్గ ప్రజలను,జగన్మోహన్‌రెడ్డిని మోసం చేయబోనని తన ఊపిరి ఉన్నంత వరకూ జగన్మోహన్‌రెడ్డి తోనే ఉంటానని తాను వేరే పార్టీలోకి కన్నెత్తి చూడనని పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు స్పష్టం వైసిపి ఎస్టీసెల్ సంయుక్త కార్యదర్శులు కూడా సురేష్‌కు మార్,కిల్లు కోటిబా బునాయుడు,మండల పార్టీ అధ్యక్షులు సీదరి రాంబాబు, జిల్లా ప్రధానకార్యదర్శి సీదరి మంగ్లన్నదొర, సర్పంచులు వంతల రాంబాబు,వనుగు బసవన్నదొర, మాజీ సర్పంచులు పాంగి సత్తి బాబు, శరభసూర్య నారాయణ, పాడేరు టౌన్ ప్రెసిడెంట్ దన్నేటిపలాసి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, బ్రాండిక్స్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

విశాఖపట్నం, జూన్ 10, ప్రభాతవార్త

బ్రాండిక్స్ ఇండియా అపెరల్ సిటీ (బీఐఏసీ) బ్రాండిక్స్‌భారత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారి సహకారంతో 19వ రక్తదాన శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు యువత మహిళలు ఉత్సాహంగా రక్తదానం చేసేందుకు ఆసక్తి చూపడం విశేషం వారిలో ఎంపిక చేసిన 14మంది ఈ రక్తదాన శిబిరంలో రక్తదానం చేశారు. ఈసందర్భంగా బ్రాండిక్స్ సంస్థ భారతీయ భాగస్వామి దొరస్వామి మాట్లాడుతూ ఇప్పటి వరకూ నిర్వహించిన 19శిబిరాల ద్వారా 290మందికి పైగా దాతలు రక్తదానం చేశారని వారందరికీ హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ప్రతీ నాలుగు నెలలకు ఒకసారి తాను రక్తదానం చేస్తానని అన్నారు. ఈ శిబిరాల్లో మహిళలు కూడా ముందుకొచ్చి రక్తదానం చేయడం ఆదర్శనీయమని అన్నారు. నేడు వైద్య సేవలకు గాను రక్తనిల్వల కొరత ఉన్న దృష్ట్యా అరోగ్యంగా ఉన్న 18నుంచి 60 సంవత్సరాల లోపు ప్రతి ఒక్కరు రక్తదానం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఒకసారి రక్తం ఇచ్చిన తర్వాత మూడు నెలల తర్వాత రక్తాన్ని రెండవసారి ఇవ్వోచ్చు నిచెప్పారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని అన్ని దానాల్లో కంటే మిన్న అయిన రక్తదానం స్వచ్ఛందంగా చేయడం అందరి భాధ్యత అని దొరస్వామి అన్నారు. ఈ శిబిరాలను క్రమం తప్పకుండా నిర్వహించి దాతల నుంచి రక్తం సేకరిచడంతో పాటు రక్తదానం ఆవశ్యకతపై విస్తృత అవగాహన కలిగించడం జరుగుతుందన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్రాండిక్స్ ఇండియా సంస్థల సిబ్బంది పాల్గొన్నారు.

## క్యూ ఎల్ఈడీ 4కే ప్రీమియం టీవీ సిరీస్‌ను ప్రారంభించిన శామ్‌సంగ్

విశాఖపట్నం, జూన్ 10, ప్రభాతవార్త

శామ్‌సంగ్ భారతదేశంలో అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ భారతదేశంలో 2024 క్యూ ఎల్ఈడీ 4కే ప్రీమియం టీవీ సిరీస్‌ను ప్రారంభించింది. క్యూఎల్ఈడి 4కే ప్రీమియం టీవీ సీరిస్ అనేక ప్రీమియం ఫీచర్లతో వస్తుంది మూడు సైజలు 55, 65 75 లలో లభిస్తుంది. సాంశంగ్ డాట్ కమ్ ఆమెజాన్ డాట్ ఇన్‌తో సహ ఆన్‌లైన్ ఫ్లాట్‌ఫారమ్ లలో ఇది అందుబాటులో ఉంది క్వాంటం ప్రాసెసర్ లైట్ 4కే ద్వారా ఆధారితమైన 2024 క్యూఎల్ఈడీ 4కే సిరీస్ క్వాంటం డాట్ క్వాంటం హెచ్డిఆర్‌తో నూరు శాతం కలర్ వాల్యూమ్‌ను అందిస్తుంది. దీనితో వినియోగదారులు అధిక రిజల్యూషన్‌తో 4కే మెటీరియల్‌ని వీక్షించవచ్చు ఇంకా క్యూ సింఫనీ సౌండ్ టెక్నాలజీ డ్యూయల్ ఎల్ఈడి గేమింగ్ కోసం మోషన్ కస్టమర్ల కోసం కలర్ ఇంటెగ్రీటీకి నమ్మదగిన సూచిక వంటివి అదనపు ఫీచర్లు అందుబాటులో ఉన్నాయి.



## విత్తనాలు వాటి ఉపయోగాలుపై అవగాహన



బొబ్బిలి, జూన్ 10, ప్రభాతవార్త

విత్తనాలు వాటి ఉపయోగాల గురించి గ్రామ రైతులకు వివరంగా తెలియజేసారు. ఎంబూర్జివలస గ్రామంలో రైతు భరోషా కేంద్రం లో ఎడి శ్యాం సుందర్, జిల్లా డిపిఎం ఆనందరావు ఎంభూర్జి వలస గ్రామంలో గ్రామ రైతులకు విత్తనాలపై ఆవగాహన కల్పించారు. నవధాన్యాలు, వాటి వినియోగంపై వివరించి వాటి ఉపయోగాలు తెలియజేసారు.

## సంధ్యారాణి విజయంతో అభిమానుల ఆనందం



సాలూరు, జూన్ 10, ప్రభాతవార్త

సాలూరు నియోజకవర్గంలో తెలుగుదేశంపార్టీ ఎమ్మెల్యేగా గుమ్మిడి సంధ్యారాణి బంపర్ మెజారిటీతో గెలుపొందినందుకు పార్టీ అభిమానులు ఎన్నికల ముందు మొక్కుకునన మొక్కులను తీర్చుకుంటున్నారు. అందులో భాగంగా సోమవారం ఉదయం టీడీపీ పట్టణ అధ్యక్షుడు నిమ్మాది తిరుపతిరావు (చిట్టి) ఆధ్వర్యంలో 23వార్డు మేదరవీధికి చెందిన కొందరు యువకులు గ్రామ దేవత శ్రీ శ్యామలాంబ గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం 101 కొబ్బరికాయలు కొట్టి సంధ్యారాణిపై అభిమానాన్ని చాటుకున్నారు. ఇలా గుమ్మిడి సంధ్యారాణి ఎమ్మెల్యేగా గెలవాలని కోరుకోవడం విజయం సాధించడంతో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల ఎంతో ఉత్సాహంతో సంబరాలు జరుపుకుంటున్నారు. టీడీపీ సీనియర్ నాయకుడు కూనిశెట్టి బీమారావు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## వాలీబాల్ విన్నర్స్‌కు బహుమతి అందజేత



దత్తిరాజేరు, జూన్ 10, ప్రభాతవార్త

మండలంలోని మరడాం వాలీబాల్ క్రీడాకారుడైన తాడ్డి నాగేంద్ర కుమార్ జ్ఞాపకార్థంతో జిల్లా పరిషత్ హైస్కూల్లో ఉత్తరాంధ్ర వాలీబాల్ టోర్నమెంటు నిర్వహించారు. ఈ టోర్నమెంటులో గెలుపొందిన వాలీబాల్ టీమ్ విన్నర్స్‌కు ఎస్.బూర్జివలస ఎస్.ఐ లక్ష్మి ప్రసన్నకుమార్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. మొదటి విజేతగా బొండపల్లి మండలం కెరటాం టీమ్‌కు గోల్డ్ కప్, 20 వేలు పారితోషికాన్ని అందజేశారు. రెండో విజేతగా విశాఖపట్నం టీమ్‌కు గోల్డ్ కప్పు 15 వేలు పారితోషికాన్ని అందజేస్తారు. పార్వతీపురం మన్యం జిల్లా మక్కువ టీమ్‌కు మూడో బహుమతిగా గెలుపొదిన విజేతలకు గోల్డ్‌కప్ 10 వేలు పారితోషికాన్ని బహుమతులుగా అందజేశారు. ఈ కార ్యక్రమంలో గ్రామ పెద్దలు శంకరరావు, కృష్ణ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల విధులు బహిష్కరించి సమ్మెబాట



సాలూరు, జూన్ 10, ప్రభాతవార్త

సాలూరు పురపాలక సంఘం కాంట్రాక్ట్ పారిశుద్ధ్య కార్మికులు తమ సమస్యలు పరిష్కరించడం అధికారులు నిర్లక్ష్యం నిరసిస్తూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం విధులు బహిష్కరించి నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ ఈ ఏడాది బకాయి పడిన వేతనాలు వెంటనే చెల్లించాలని, కౌన్సెల్ తీర్మానం ప్రకారం మృతి చెందిన కుటుంబాలకు పని కల్పించాలన్నారు. అలాగై డ్రైవర్లకు పెంచిన జీతం 24 వేలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించే వరకు ఆందోళన చేపడతామని హెచ్చరించారు. శంకరరావు, రాముడు, రవి.శ్రీను, ఇందు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన గుణాత్మక విద్య



గరివిడి, జూన్ 10, ప్రభాతవార్త

విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాభ్యాసానికి ముందుకు రావాలని కాపుశంభాం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.రాము సూచించారు. విద్యార్థులు తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు ఉత్సుకత చూపాలని ఆయన కోరారు. సోమవారం మండలంలోని బొర్రవాని గొల్లలపాలెంలో విద్యార్థులు తల్లిద ండ్రులతో ప్రభుత్వ పాఠశాలల ప్రాముఖ్యతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం హెచ్.ఎం రాము ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన గుణాత్మక వద్య లబిస్తుందన్నారు. ప్రభుత్వం అందించే అనేక సౌకర్యాలు పొందేందుకు గాను మేలైన విద్య పొందేందుకు ప్రభుత్వ పాఠశాలలు వేదికగా నిలుస్తాయన్నారు. కాగా ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో బి.జె.పాలెం గ్రామ విద్యార్థులు తల్లిదండ్రులు తమ పిల్లలకు కాపు శంభాం ఉన్నత పాఠశాలలోనే తమ పిల్లలకు జాయిన్ చేస్తామని హామీ ఇచ్చారు. అవగాహన కార్యక్రమంలో ఉపాధ్యాయులు అనంతరావు, పావని, పద్మజలతో పాటు బిజిపాలెం టీచర్లు, కె.ఈశ్వరరావు, కె.కుమారి, శోదన, వాలంటీరు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ రేణుకాదేవి అమ్మవారి వార్షికోత్సవం

కురుపాం, జూన్ 10, ప్రభాతవార్త



కురుపాం స్థానిక షిరిడిసాయి ద్వారకామాయి ఆలయ ప్రాంగణంలో వేంచేసి ఉన్న శ్రీ రేణుకా దేవి అమ్మవారి వార్షికోత్సవంను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి ప్రత్యేక అభిషేకాలు పూజలు, గాయత్రి పంచ కుండముల హోమం చేటప్టారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కురుపాం పంచాయతీ పరిదిలో భక్తులు భారీ తరలి వచ్చారు. అనంతరం అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించారు.

## పేదవాని కష్టాలకు అండగా ఉంటాం...



చీపురుపల్లి, జూన్ 10, ప్రభాతవార్త

ప్రతి పేదవాని కష్టానికి తాను అండగా ఉంటానని తెలుగుదేశంపార్టీ బీసీ సెల్ నాయకుడు ముల్లు రమణ అన్నారు. సోమవారం నాడు గరివిడి గ్రామానికి చెందిన ఆశ అనే దివ్యాంగురాలి గృహ నిర్మాణ కోసం అవసరమైన 20 సిమ్మెంటు బస్తాలు కొనుగోలు కోసం అవసరమైన మొత్తాన్ని నగదు రూపంలో ఆయన అందజేశారు. ఆర్థికంగా స్థోమత గలవారు పేదవాని కష్టాలకు అందుబాటులో ఉండాలని శ్రీ దుర్గా మల్లేశ్వరి సేవా ట్రస్టు ద్వారా తనకు తోచిని సహయం అందజేస్తున్నానని ఈ సందర్భంగా ఆయన అనానరు. అదేవిధంగా స్థానిక మాతృభూమి సేవా సంఘం ద్వారా ఆ సంఘ కార్యదర్శి ఇప్పలవలస గోపాలరావు గృహ నిర్మాణం కోసం అవసరమైన ఇసుక అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ నియోజకవర్గ ఇన్‌చార్జి నాయుడు హరీష్, అభిషేక్, యువజన నాయకులు అశోక్, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి గెలుపుతో విజయవంత పాలనకు స్వస్తి



చీపురుపల్లి, జూన్ 10, ప్రభాతవార్త

చీపురుపల్లి నియోజకవర్గంలో పాటు పార్లమెంటరీ నియోజకవర్గ పరిధిలో గల అన్ని స్థానాలను కూటమితో విజయం సాధించి నియంత పాలనకు స్వస్తి పలకడం అభినందనీయమంటూ స్థానిక తెలుగుదేశం నాయకులు ఆ పార్టీ నియోజకవర్గ పార్లమెంటరీ కన్వీనర్ కిమిడి నాగార్జునను సోమవారం ఆయన గృహం వద్ద శాలువ కప్పి ఆయనను అభినందించారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ రాష్ట్రంలో పెరిగి పోయిన ఆరాచకాలు దోపిడీలు నియంత పాలన పైన ప్రజలు విసిగి చెందిన ఏకపక్ష నిర్ణయాన్ని తీసుకుని కూటమి గెలుపునకు కృషి చేశారంటూ ఆయన అన్నారు. ప్రజల తీర్పును శిరసా వహిస్తూ రానున్న ఐదేళ్లలో తాము ప్రజలకు అందుబాటులో సేవలు అందిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం నాయకులు రౌతు కామునాయుడు, రౌతు నారాయణరావు, కోడూరు మాజీ ఎంపిటిసి వెంకటనాయుడు, మీసాల కాశి, చపప సూరప్పడు, కోటేశ్వరరావు, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుకి కోళ్ల దంపతుల శుభాకాంక్షలు

శృంగవరపుకోట, జూన్ 10, ప్రభాతవార్త



టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుకి కోళ్ళ దంపతులు శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం ఉండవల్లిలో చంద్రబాబుని ఎస్.కోట ఎమ్మెల్యేగా గెలిచిన లలిత కుమారి, ఆమె భర్త రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ళ బాలాజీ అప్పల రాంప్రసాద్ కలిశారు. ప్రస్తుత ఎన్నికల్లో కూటమి ఘన విజయం సాధించిన నేపథ్యంలో దంపతులిద్దరూ చంద్రబాబును అభినందించారు. అనంతరం కొద్దినిముషాల పాటు తాజా రాజకీయ పరిణామాలపై చర్చించారు.


## ప్రజారోగ్య దృష్ట్యా పలు పారిశుద్ధ్య కార్యక్రమాలు

పార్వతీపురం, జూన్ 10, ప్రభాతవార్త





జిల్లాలో ప్రజారోగ్య అవశ్యకత దృష్ట్యా పలు పారిశుద్ధ్య కార్యక్రమాలు జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలో పారిశుద్ధ్య డ్రైవ్‌ను నిర్వహించారు. గ్రామ పంచాయతీ అధిఆరి, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, జిల్లా మలేరియా అధికారి సమన్వయంతో పని చేస్తూ సంబందిత సిబ్బంది క్షేత్రస్థాయిలో పలు కార్యక్రమాలు చపట్టడం కాకుండా ప్రజల్లో అవగాహన కల్పించారు, మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు దోమల నివారణకు ప్రతీ ఇంటిలో చర్యలు చేపట్టాలని కోరారు. పాలకొండలోను టం పటపల్లి గోపాలపురం గ్రామ పం చాయతీల్లో పూడికలు తొలగించడం ప్లాస్టిక వ్యర్థాలు తొలగింపు, బావులు, కిటకాల నాశనానికి బ్లీచింగ్ చల్లడం తుప్పలు తొలగింపు బహిరంగ మలవిసర్జన కొళాయిలు, బోర్లు మరుగు నీరు నిల్వ ఉండకుండా వివిధ పనులు చేపట్టారు. సీతంపేట మండలంలో మనపురం, టిటుకపై తదితర గ్రామ పంచాయతీల్లో పూడికలు తొలగించడం ప్లాస్టిక్ వ్యర్థాలు తొలగింపు, బావులు బ్లీచింగ్ తదితరరపులు చేపట్టారు. మలేరియా దోమల వ్యాప్తి నివారణకు స్రే ్రయింగ్ కార్యక్రమాలను మరింత వేగవంతం చేశారు. అలాగే జియ్యమ్మవలస మండలం చింతల బెలగాం తాడూరు గ్రామాల్లో వివిధ కార్యక్రమాలు నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ పంచాయతీ మండల పరిషత్ మలేరియా సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.



## వ్యవసాయశాఖతో సమీక్షా సమావేశం

పార్వతీపురం, జూన్ 10, ప్రభాతవార్త

సోమవారం కలెక్టర్ చాంబర్ హాల్‌లో అగ్రికల్చర్, హార్చికల్చర్, మత్స్య, జంతు శాఖలతో జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ అగ్రికల్చర్ శాఖకు సంబందించి విత్తనాలు ఎరువులు, వివిధ పంటల వివరాలు, హార్టికల్చర్ శాఖకు సంబందించి జీడి, అరటి, తోటలు సంబందజంచి రైతులకు ఉన్నటువంటి సమస్యలు, ఫర్టిరైజర్ వివరాఉల, జంతు శాఖకు సంబందించి వ్యాక్సిన్ సీజన్ వ్యాధులు, హస్పటల్ సిబ్బంది పనితీరు వివరాలపై ఆయన సమీక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయశాఖాధికారి కె.రార్ట్‌పాల్, జిలా పశుసంవర్ధక అధికారి ఎస్.మన్మధరావు, ఎపిఎంఐపి అధికారి రాదాకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## మానసాదేవి హుండీ తెరిచిన అధికారులు

చీపురుపల్లి, జూన్ 10, ప్రభాతవార్త



చీపురుపల్లి మండలం రామలింగాపురం వద్ద వెలసిన శ్రీ మానసా దేవి ఆలయం హుండీని కోర్టు ఆదేశాలతో వేసిన సీల్‌ను దేవాదాయశ్శాఖ అధికారులు అదే కోర్టు ఆదేశాలతో సోమవారం నాడు తెరిచారు. గత ప్రభుత్వ పాలనలో మానసాదేవి ఆలయాన్ని దేవాదాయశాఖ పరిధిలో చేరుసూ కోర్టు ఆదేశాలు జారీ చేయడంతో అప్పటిలో ఆలయ నిర్వాహకులు పిన్నింటి రమణ తదితరులు తమను సంప్రదించకుండా ఆలయాన్ని దేవదర్మక పరిధిలో తీసుకోవడం పట్ల ఆద్యంతం వ్యక్తం చేస్తూ కోర్టు ఆశ్రయించారు. దీనిపై దర్మాసనం పరిశీలన జరిపి ఈ ఏడాది మార్చి 22 ప్రభుత్వ ఉత్తర్వులు నిలుపుదల చేస్తూ గతంలో ఏ విధంగా కొనసాగిందో అదేవిధంగా కొనసాగించాలని, ఈ సమస్యపై ఆలయ నిర్వాహకులు స్థానిక ఎమ్మెల్యే కిమిడి కళా వెంకటరావు దృష్టి తీసుకోవడంతో దేవాదాయశాఖ అధికారులతో మాట్లాడి కోర్టు ఆదేశాన్ని పాటించాలంటూ ఆయన సూచించడంతో దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ జి.లక్ష్మి ఆలయ దర్మకర్త పిన్నింటి రమణ సమక్షంలో సోమవారం హుండీకి వేసిన సీల్‌ను తెరిచారు. అలా ఉండి సీల్‌ను తెరవడం పట్ల ఆయల నిర్వాహకులు భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# పార్వతీపురం మన్యం విజయనగరం వార్త

25 Glorious years

## సీజనల్ వ్యాధులపై వీడియో కాన్ఫరెన్స్ : కలెక్టర్

పార్వతీపురం, జూన్ 10, ప్రభాతవార్త

సోమవారం కలెక్టర్ కార్యాలయంలో వీడియోకాన్పరెన్స్ హాల్ నుంచి మండల తహశీల్దార్, ఎంపిడిఒలు, ఏఈలు, మెడికల్ ఆఫీసర్లతో జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ వీడియో కాన్పరెన్స్ నిర్వహించారు. ఈ కాన్పరెన్స్‌లో సీజనల్ వ్యాధులు , స్ప్రేయింగ్ గ్రామాలు పట్టణాలలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక డ్రైవ్, ఉపాధి హామీ, లేబర్ టర్న్ అవుట్, సగుట వేతనం, తాగునీటి సమస్యలు, జల్‌జీవన్‌మిషన్‌లో కొనసాగుతున్న పనులు, మ్యుటేషన్స్‌లపై తదితర అంశాపై సమీక్షి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ కె.విజయపార్వతి, డిఆర్‌డిఎ పి.డి ఆర్.సత్యంనాయుడు, జిల్లా గ్రమ పంచాయతీ అధికారి బలివాడ సత్యనారాయణ, జిల్లా మలేరియా అధికారి డాక్టర్ జగన్మోహనరావు, పీడి దుమా కె.రామచంద్రరావు, ఈఈ ఆర్‌డబ్ల్యుఎస్ఒ ప్రభాకరరావు పాల్గొన్నారు.

## ట్రాన్స్‌ఫార్మర్ చోరీపై చర్యలు చేపట్టాలి

నెల్లిమర్ల, జూన్ 10, ప్రభాతవార్త

మండలంలోని పెదబూరాడపేటలోని తన పొలంలో ఉన్న వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ ట్రాన్స్‌ఫార్మర్ 8వ తేదీ రాత్రి చోరీకి గురయిందని, తక్షణమే చర్యలు చేపట్టి తనకు న్యాయం చేయాలని ఆ గ్రామానికి చెందిన చింతపల్లి రామకృష్ణ కోరారు. ఈ మేరకు నెల్లిమర్ల పోలీస్ స్టేషన్ సబ్‌ఇనస్పెక్టర్‌కు లిఖిత పూర్వక ఫిర్యాదును అందజేసినట్లు రామకృష్ణ విలేకర్లకు వివరించారు.

## సెంచూరియన్‌లో సౌకర్యాలు భేష్

### పిఎఫ్ మాజీ కమిషనర్ రాజు, బిహెచ్‌పివి మాజీ జీఎం వర్మ



నెల్లిమర్ల, జూన్ 10, ప్రభాతవార్త

విశాఖకు చెందిన ప్రోవిడెంట్ ఫండ్ మాజీ కమీషనర్ ఎస్‌విఎస్ రామచంద్రరాజు, బిహెచ్‌పివి మాజీ జనరల్ మేనేజర్ డిఎస్ వర్మ సోమవారం సెంచూరియన్ విశ్వవిద్యాలయాన్ని సందర్శించారు. సెంచూరియన్‌లో గల అత్యాధునిక ల్యాబ్‌లు, పరికరాలను పరిశీలించారు. ఈ సందర ్భంగా చాన్సలర్ ప్రొఫెసర్ జిఎస్ఎన్ రాజు వారికి సెంచూరియన్ విశ్వవిద్యాలయం ప్రత్యేకతల గురించి వివరించారు. ఇక్కడ తక్కువ ఎత్తులో ఎగిరే జైరోప్లేన్ విమానం తయారుచేస్తున్నామన్నారు .అలాగే 1000 ఎలక్ట్రిక్ బ్యాటరీ వాహనాలను తయారుచేశామని అన్నారు. అనంతరం కంప్యూటర్ న్యూమరికల్ యూనిట్‌లో చంద్రయాన్-2 విడి పరికరాల తయారీ, 3డి ప్రింటర్ టెక్నాలజీ, సిమ్యులేటర్, ఫోరెన్సిక్ ల్యాబ్, ఆప్టోమెట్రీ ల్యాబ్, ఆగ్యుమెంటెడ్ రియాల్టీ, వర్చువల్ రియాల్టీ ల్యాబ్, టిష్యూ కల్చర్ ల్యాబ్, కుట్టు యంత్రాల యూనిట్, క్రీడా మైదానం తదితర వాటిని తిలకించారు. ఇక్కడ సౌకర్యాలు అద్భుతంగా ఉన్నాయని వారు కితాబిచ్చారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ పి.పల్లవి, ఐక్యూఎసి డీన్ ప్రొఫెసర్ పిఎస్‌వి రమణారావు, డీన్ ఎంఎల్ఎన్ ఆచార్యులు, డాక్టర్ దీపక్, డాక్టర్ సూర్యతేజ, డాక్టర్ శ్రావణి తదితరులు పాల్గొన్నారు

## సెబ్ స్టేషన్ సిఐ, హెచ్‌సిలకు ఎఎస్‌పి ప్రశంసలు



నెల్లిమర్ల, జూన్ 10, ప్రభాతవార్త

ఎన్నికల విధుల్లో ఉత్తమ సేవలు అందించినందుకు గాను నెల్లిమర్ల స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంటు బ్యూరో స్టేషన్ ఇనస్పెక్టర్ పిటివి కుమార్‌కు, హెడ్ కానిస్టేబుల్ వై.భాస్కరరావుకు జిల్లా అదనపు ఎస్‌పి ప్రశంసాపత్రాలను అందజేసి సత్కరించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ఈ కార్యక్రమం జరిగింది. ముమ్మందు కూడా ఇలాగే విధుల్లో అంకిత భావం ప్రదర్శించి ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చేందుకు నిరంతరం కృషి చేయాలని ఆమె సూచించారు. సత్కారం అందుకున్న ఇనస్పెక్టర్ కుమార్‌ను, హెచ్‌సి భాస్కరరావును స్టేషన్ సిబ్బంది అభినందించారు. అలాగే శుభాకాంక్షలు తెలిపారు.

## రామ్మోహన్ నాయుడు చిత్రపటంకు పాలాభిషేకం




మెళియాపుట్టు, జూన్ 10, ప్రభాతవార్త

మండలంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీ నాయకులు కింజరాపు రామ్మోహన్‌నాయుడు పార్లమెంట్‌లో కేబినేట్ మినిస్టర్‌గా వచ్చినందుకు ఎన్‌డిఎ కూటమి పార్టీ నాయకులు రామో ్మహన్‌నాయుడు చిత్రపటంకు పాలాభిషేకం చేసి కేక్ కట్ చేశారు. అనంతరం బాలకృష్ణ జన్మదినం రోజు పార్టీ కార్యాలయం లో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సలాన మోహనరావు, అనుపమ రాజశేఖర్‌రెడ్డి, అంబాల వెంకటరావు, బసవ పరమేష్‌రెడ్డి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## విత్తనాలు కొనే రైతులు జాగ్రత్తలు పాటించాలి

కంచిలి, జూన్ 10, ప్రభాతవార్త




మండలంలో ఖరీఫ్ 2024 కు సంబంధించి వరి విత్తనాలు ప్రైవేటు డీలర్లు అమ్ముతున్న కారణంగా విత్తనాలు కొనుగోలు చేసే రైతులు జాగ్రత్తలు పాటించాలని వ్యవ సాయశాఖ అధికారులు తెలిపారు. వ్యవసాయశాఖ లైసెన్స్ పొందిన డీలర్స్ వద్ద విత్తనాలు కొనుగోలు చేయాలని, విత్తనాలు కొనేటప్పుడు ఖచ్చితంగా రశీదులు తీసుకోవాలని, విత్తనాల ప్యాకెట్ సీల్‌తో ఉండాలని అన్నారు. విత్తనాలు మొలక శాతం 80శాతం ఉండాలని, మొలక శాతం తక్కువగా ఉంటే ఆ విత్తనాలను వెనక్కి ఇచ్చేయాలని అన్నారు.

# క్షతగాత్రులకు అరబిందో ఆర్థిక సాయం




రణస్థలం, జూన్ 10, ప్రభాతవార్త

మండలంలోని పైడిభీమవరం గ్రామానికి చెందిన కోనేటి జస్వంత్, లొడగల రాధ అను ఇరువురు ఇటీవల జరిగిన ప్రమాదాల్లో తీవ్రంగా గాయ పడ్డారు. నిరుపేదలైన వీరు సరైన వైద్యం వేయించుకొనేం దుకు ఆర్థికంగా అవకాశం లేనందున బాధితుల దుస్థితిని అరబిందో ఫార్మా దృష్టికి రావడంతో మేనేజ్మెంట్ డైరెక్టర్స్ నిత్యానందరెడ్డి, శరత్ చంద్రరెడ్డి స్పందించి సామాజిక బాధ్యతలో భాగంగా సోమవారం కోనేటి జస్వంత్‌కు రూ.2లక్షలు, లొడగల రాధకు రూ.లక్ష చొప్పున ఆర్థిక సాయం అందించింది. బాధితులకు చెక్కులను అరబిందో ఫార్మా ఫౌండేషన్ ప్రతినిధులు అందజేశారు.

# రామ్మోహన్ నాయుడుకు పౌర విమానం

శ్రీకాకుళం, జూన్ 10, ప్రభాతవార్త ప్రతినిధి



శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడుకు కేంద్రమంత్రిగా ప్రధాన మంత్రి నరేంద్రమోడీ కేబినేట్ 3.0లో అవకాశం దక్కింది. ఎట్టకేలకు కేబినేట్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన మంత్రులకు దేశ రాజధాని ఢిల్లీలో కేబినేట్ మీటింగ్ అనంతరం శాఖలను కేటాయించారు. కేంద్ర పౌర విమాయాన శాఖామంత్రిగా రామ్మోహన్‌నాయుడుకు శాఖను కేటాయించారు. గతంలో ఇదే శాఖను 2014లో విజయనగరం ఎంపీ అశోక్ గజపతిరాజుకు ఈ శాఖను కేటాయించారు. తాజాగా మరోమారు తెలుగుదేశం కూటమికి అదే శాఖ రావడం విశేషం. రామ్మోహన్‌నాయుడు హయాంలో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం పూర్తవుతుందని జిల్లా వాసులు ఎదురు చూస్తున్నారు. అలాగే గతంలో తెలుగుదేశం ప్రభుత్వం నినాదం ప్రకారం జిల్లాకో ఎయిర్‌పోర్టు అంచనాలకు ప్రస్తుత పదవి ఊతమిస్తుంది. అప్పట్లో కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖామంత్రిగా తండ్రి ఎర్రన్నాయుడు పని చేయగా తనయుడు రామ్మోహన్‌నాయుడు కూడా కేంద్ర కేబినేట్ మంత్రిగా పని చేస్తుండడం విశేషం. ఇదిలా ఉండగా రామ్మోహన్‌నాయుడుకు కేంద్ర మంత్రి పదవి వరించబోతుందని 'ప్రభాతవార్త' ముందే చెప్పింది.

# మోడీతోనే దేశాభివృద్ధి : మండల బీజేపీ అధ్యక్షులు తిరుమలరావు

కోటబొమ్మాళి, జూన్ 10, ప్రభాతవార్త



ప్రధాని నరేంద్రమోడీతోనే దేశ అభివృద్ధి సాధ్యమని మరోసారి ఎన్నికల్లో రుజువైందని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మెట్ట తిరుమలరావు అన్నారు. ఆయన సోమవారం విలేకర్లతో మాట్లాడారు. గత 10 సంవత్సరాల్లో నరేంద్రమోడీ దేశానికి చేసిన పలు అభివృద్ధి కార్యక్రమాలను నెమరు వేసుకుంటూ అలాగే మూడోసారి ప్రమాణస్వీకారం చేసి భారతదేశాన్ని మరింత అభివృద్ధి బాటలో వేస్తారని భారతదేశానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకు రావాలని, ఆయనకు మంచి శక్తి ప్రసాదించాలని దేవుడిని కోరుకుంటూ మరోమారు నరేంద్రమోడీకి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. మోడీ పరిపాలన చూసి ప్రజలు మరొక్కసారి అధికారాన్ని కట్టబెట్టారని, దేశ అభివృద్ధి, వికసిత్ భారత్‌తో దేశం అభివృద్ధి చెందుతుందని దేశ రక్షణ, ఆయుస్మాన్ భారత్, మేకింగ్ ఇండియా ఇలా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు. అలాగే కేంద్రమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యులు కింజరాపు రామ్మోహన్‌నాయుడుకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

# నిమ్మాడ ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించిన డిఎంహెచ్ఓ



కోటబొమ్మాళి, జూన్ 10, ప్రభాతవార్త

మండలం నిమ్మాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి డాక్టర్ బొడ్డేపల్లి మీనాక్షి సోమవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పిహెచ్ఓ డాక్టర్ నితీష్‌కుమార్‌తో వైద్యశాలలో ప్రజలకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. అలాగే పలు రికార్డులను, ఓపిని పరిశీలించారు. ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండి ప్రజలు ఎల్లవేళలా వైద్య సేవలు అందించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఓ స్వామి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఆక్రమణలో ఆర్ అండ్ బి స్థలాలు

## ప్రధాన జంక్షన్‌లు కావడంతో పలు ప్రమాదాలు



ఆముదాలవలస, జూన్ 10, ప్రభాతవార్త

ఆముదాలవలస పట్టణానికి కిలోమీటర్ దూరంలో ఉన్న పార్వతీశునిపేట జంక్షన్‌లో ఆర్‌అండ్‌బి రోడ్డుకు ఇరువైపులా ఆక్రమణలు పెరుగుతున్నాయి. అలికాం-బత్తిలి ఏబీ రోడ్డు నుంచి పాలకొండ ఏబీ రోడ్డుకు అనుసంధానంగా ఉండే పార్వతీశునిపేట జంక్షన్ వద్ద అనునిత్యం వాహనాలు రాకపోకలు సాగిస్తున్నందున రద్దీగా ఉంటుంది. బత్తిలి నుంచి వచ్చే వాహనాలు శ్రీకాకుళం వైపు వెళ్లేందుకు ఆముదాలవలస పట్టణాన్ని దరి చేరకుండా అతి తక్కువ సమయంలో చేరుకునే ఏకైక మార్గం ఇదే. ఇలాంటి రహదారిపై నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. పార్వతీశునిపేట జంక్షన్ మలుపు వద్ద ఎక్కువ స్థలం వాహన రాకపోకలకు కేటాయించడంతో వాటిని కొందరు ఆక్రమణలు చేసి రహదారి మలుపును మూసి వేస్తున్నారు. రోడ్డుపై పాకలు వేస్తూ ముందు వాహనాలను పార్కింగ్ చేయడం వలన వాహన రాకపోకలకు అంతరాయం కలుగుతుంది. పట్టణానికి దగ్గరగా ఉన్న ఈ జంక్షన్‌లో భూములు ధరలు ఎక్కువగా ఉన్నందున ఆర్‌అండ్‌బి రోడ్డుపై ఆక్రమణలు పెరుగుతున్నాయి. ఈ ఆక్రమణలపై ఆర్‌అండ్‌బి శాఖ అధికారులు పరిశీలన చేసి తగు చర్యలు తీసుకోవాలని పలువురు వాహనదారులు కోరుతున్నారు.

# అస్సాంలో ఆదర్శ రైతు కోత మధుకు సన్మానం

సంతబొమ్మాళి, జూన్ 10, ప్రభాతవార్త




సంతబొమ్మాళి మండలం కోటపాడు గ్రామానికి చెందిన ఆదర్శ రైతు కోత మధుసూదనరావుకి అస్సాం రాష్ట్రంలో సోమవారం గౌరవ సన్మానం జరిగింది. అస్సాంలోని గెరువా ఐసీఆర్ ఆర్ఆర్ఏఐ ఆర్ఆర్ఎల్ బియ్యం పరిశోధన కేంద్రంలో ప్రిన్సిపాల్ సైంటిస్ట్ డాక్టర్ కాంచన్ సైకియా అస్సాం సాంప్రదాయ పద్ధతిలో కండువా కప్పి సన్మానించారు. ఆ తర్వాత పరిశోధన కేంద్రంలోని సిఆర్ 802 బియ్యం మధుసూదనరావుకి బహుమతిగా అందించారు.

# మీ పిల్లల బంగారు భవిష్యత్ కోసం ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించండి



సంతబొమ్మాళి, జూన్ 10, ప్రభాతవార్త

పి పిల్లలకు బంగారు భవిష్యత్ కావా లంటే ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివిం చాలని సంతబొమ్మాళి ఉపాధ్యాయులు ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. మండల కేంద్రం సంతబొమ్మాళి ఆదర్శ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం డాక్టర్ అంగూరు రామారావు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు సోమవారం గ్రామంలో ఇంటింటికి తిరిగి ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్ నిర్వహించారు. బంగారు భవిష్యత్తు కోసం మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని ఆటోలో ప్రచారం చేస్తూ విద్యార్థుల ఇళ్లకు వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. అర్హత గల ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్యను అందించే ప్రభుత్వ పాఠ శాలల విద్యాబోధనను గుర్తించాలని తల్లిదండ్రులకు కోరారు. ఈ స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా 20 మంది విద్యార్థులను పాఠశాలలో నూతనంగా చేర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు లఖినాన వెంకటరమణ, సనపల నరసింహమూర్తి, హరిప్రసాద్, కానూరు ఆనందరావు, లక్కోజు వెంకటరమణ, సిమ్మన్న, భవాని, రోజా, రమణి, రజిని పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ అల్లుభాస్కరరావు పాల్గొన్నారు.

# జేఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో సత్తా చాటిన కాకినాడ శ్రీఆదిత్య విద్యార్థులు




శ్రీకాకుళం, జూన్ 10, ప్రభాతవార్త

దేశ వ్యాప్తంగా ఆదివారం విడుదలైన జేఈఈ అడ్వాన్స్ 2024 ఫలితాల్లో శ్రీకాకుళంలో ఉన్న కాకినాడ శ్రీఆదిత్య జూనియర్ కళాశాల విద్యార్థులు మంచి ర్యాంకులు సాధించి సత్తా చాటారు. బమిడిపాటి స్వర్ణశ్రీ (ఎఐఆర్-1941), మాతా ప్రవల్లిక (ఎఐఆర్-2795), జర్జాన రాజ్ గౌతమ్ (ఎఐఆర్-1240), జర్జాన రాజ్ గిరీష్ (ఎఐఆర్-2634), చింతగూడ దివ్య తేజశ్రీ (ఎఐఆర్-3700) ర్యాంకులతో జిల్లాలో మొదటి స్థానంలో నిలిచారని, ఇతర విద్యాసంస్థలు సాధించలేని విధంగా సత్తా చాటారని కళాశాల సెక్రటరీ ఎన్.కె.దీపక్‌రెడ్డి తెలిపారు. వీరిని కళాశాల డైరెక్టర్ బి.ఎస్.చక్రవర్తి అభినందనలు తెలిపారు. ఇంతటి ఘన విజయానికి కారకులైన విద్యార్థిని విద్యార్థులకు, తల్లిదండ్రులకు మరియు అధ్యాపక సిబ్బందికి కళాశాల ప్రిన్సిపాల్ ఎం.ఢిల్లేశ్వరరావు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# గర్భిణులకు పౌష్టికాహారం పంపిణీ




ఆముదాలవలస, జూన్ 10, ప్రభాతవార్త

గ్రామంలో గల ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అక్కులపేట సత్యసాయి సేవా సమితి చేస్తున్న సేవలు పేదలకు ఎంతో భరోసా ఇస్తుందని అక్కులపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు కె.మీనాకుమారి, వసంత అన్నారు. మండలంలో అక్కులపేట పీహెచ్‌సిలో సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజన పథకాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి నెలలో 9వ తేదీన పిహెచ్‌సిలో గర్భిణీలకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, ఈ పరీక్షలకు హాజరైన గర్భిణీ, వారి కుటుంబ సభ్యులకు వైద్య సిబ్బందికి ప్రతి నెలా అన్నదానం చేయడం సమితి సేవలకు నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమం గత ఏడు సంవత్సరాలుగా అంతరాయం లేకుండా నిర్వహించడం ఎంతో ఆనందదాయకమన్నారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన వారికి భోజనాలు ఏర్పాటు చేయడంతో ఎంతో భరోసా కల్పించినట్లు ఉంటుందన్నారు. సమాజ సేవలో సేవా సమితి మరింత ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు. ఈ నెల విశ్రాంత బ్యాంక్ మేనేజర్ బొడ్డేపల్లి సింహాచలం, కుటుంబ సభ్యులు దాతలుగా వచ్చి పౌష్టికాహారాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బి.వసుమతి, సమితి జోనల్ కన్వీనర్ ఎం.జనార్ధనరావు, సభ్యులు సాయికృష్ణ, పవన్, అరుణ, శ్రీదేవి, అనూష, తనూజ, సంజన, హర్ష, స్వాతి, సురేష్, రమణ, పోలినాయుడు, షన్ముఖ, సురేష్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా కోలాట కళా బృందం నూతన ప్రారంభోత్సవం



ఇచ్ఛాపురం, జూన్ 10, ప్రభాతవార్త

మండలం హరిపురం గ్రామంలో కోలాటం జానపదాల గురువు నాట్య బ్రహ్మ, నంది అవార్డు, జాతీయ పురస్కారాల గ్రహీత తిప్పన ధనుంజయరెడ్డి ఆధ్వర్యంలో సుమారు 25 మంది మహిళలచే 4 నెలలుగా శిక్షణ తీసుకుని ఆదివారం రాత్రి కళాకారులు, గ్రామపెద్దలు, గ్రామ ప్రజానీకం సమక్షంలో ఘనంగా నూతన ప్రారంభోత్సవం నిర్వహించారు. అనంతరం గ్రామ పెద్దలు కమిటీ సమక్షంలో శిక్షణ ఇచ్చిన తిప్పన ధనుంజయరెడ్డి భాగ్యలక్ష్మి దంపతులకు దుశ్శాలువలు, మెమెంటోలు, గురుదక్షిణ సంభవానాలతో గ్రామ పెద్దలు శిష్యులు అక్కడికి విచ్చేసిన ప్రత్యేక అతిథులు సమక్షంలో ఘనంగా సన్మాన సత్కారాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కారంగి పుష్ప, మాజీ ఎంపీపీ కారంగి మోహన్‌రావు, చీకటి మాజీ చైర్మన్ కాతిల నరసింహమూర్తిరెడ్డి, దక్కత రామారావు, కురస్వామి, గ్రామపెద్దలు, గొనప లక్ష్మణ మూర్తి, వినోద్, రవి, లక్ష్మినారాయణమూర్తి, రంగాల జానకిరామ్, వాసు, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లోపింటి శంకర్, గంధపు సోమేష్, గేదెల పరశురాం, దుర్గాశి మీన సమక్షంలో నిర్వహించబడింది.

# శ్రీకాకుళం వార్త



# పూరీ క్షేత్రంలో అలరించిన జగన్నాధ నృత్యోత్సవం




ఇచ్ఛాపురం, జూన్ 10, ప్రభాతవార్త

ఉత్కళాంధ్ర ఆరాధ్య దైవం పూరీ క్షేత్రంలో వెలసి ఉన్న జగన్నాధస్వామి ఆలయ ఆవరణలో నృత్యోత్సవం అలరించింది. వెంకటేశ్వర మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీకి చక్కని అవకాశాన్ని భారత ఆర్ట్స్ అకాడమీ లలితారావు ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా నిరంజన్‌రావు (సెంట్రల్ సంగీత్ నాటక అకాడమీ అధ్యక్షులు), ఒడిస్సి డ్యాన్స్ మాస్టర్ గురు విక్రమ్ సామల్, డైరెక్టర్ బిందు విజయ్‌కుమార్‌సాహు, ఒడిసి లోకగల ఆర్టిస్ట్ డైరెక్టర్ కల్చర్ కౌన్సిల్ పూరి బీమ్‌సేన్ గురు అశోక్‌కుమార్ దాస్ తదితరులు పాల్గొని గురువులకు, చిన్నారులకు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అకాడమీ అధ్యక్షులు చిన్న గురుస్వామి నాట్య గురువు శృతి పట్నాయక్, ఓంకారేశ్వర అనే పాటకు చక్కని నృత్యాన్ని అందించారు. జూనియర్ గ్రూప్ అదివో అల్లదివో శ్రీహరివాసము పాటకు నాట్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఒడిసి, కథక్, భరతనాట్యం, కూచిపూడి కళాకారులు సుమారు 1500 మంది పాల్గొన్నారు.

# పాలేశ్వరస్వామి ఆలయంలో మహా రుద్రాభిషేకం



సంతబొమ్మాళి, జూన్ 10, ప్రభాతవార్త

సంతబొమ్మాళి మూడు రోడ్ల కూడలిలో వెలసిన శ్రీఉమాపాలేశ్వరస్వామి ఆలయంలో సోమవారం మహా రుద్రాభిషేకం అత్యంత వైభవంగా జరిగింది. వేద పండితులు విశ్వనాథ శర్మ, కోటేశ్వర శర్మల ఆధ్వర్యంలో పండితులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీఉమా పాలేశ్వరస్వామి వార్షిక కళ్యాణ మహోత్సవంలో భాగంగా ముందు రోజు ఈ మహా రుద్రాభిషేకం నిర్వహించారు. అలాగే స్వామి వారి కళ్యాణంలో భాగంగా పందిరిరాట కార్యక్రమం జరిగింది. అలాగే మంగళవారం మహా చండీ హోమం స్వామి ఉమాపాలేశ్వర కళ్యాణం జరగనుంది.

# దుర్గమ్మ తల్లి మండపం నిర్మాణానికి ఆర్థిక సాయం చేసిన బూర్లె



కొత్తూరు, జూన్ 10, ప్రభాతవార్త

కొత్తూరు మండలం మెట్టూరు బిట్ 2 పంచాయతీ పరిధిలోని అడవి కొత్తూరు గ్రామంలోని దుర్గమ్మ తల్లి ఆలయ మండపం నిర్మాణానికి స్థానిక వైకాపా నేత బూర్లె శ్రీనివాసరావు మరియు వారి కుటుంబ సభ్యులు రూ.50వేలు ఆర్థికసాయం అందించారు. అడవి కొత్తూరు గ్రామస్తుల ఆహ్వానం మేరకు బూర్లె శ్రీనివాసరావు దుర్గమ్మతల్లి మండప నిర్మాణానికి ఆర్థికసహాయం చేయడం విశేషం. మండపం నిర్మాణానికి పెద్ద మనసుతో స్పందించి ఆర్థికంగా ఎంతగానో ఆదుకున్న బూర్లె శ్రీనివాసరావు మరియు వారి కుటుంబ సభ్యులకు అడవి కొత్తూరు దుర్గమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇదిలా ఉండగా బూర్లె కుటుంబ సభ్యులు అందించిన 50వేల రూపాయలను కమిటీ సబ్యులకు ఆయన అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ మండప నిర్మాణదాత బూర్లె శ్రీనివాసరావుతో పాటు అడవి కొత్తూరు దుర్గమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

# కమిషనర్ కుర్చీకి డిమాండ్!

రాజాం, జూన్ 10, ప్రభాతవార్త

రాజాం పురపాలక సంఘం పరిధిలో కమిషనర్ కుర్చీకి అంతకంతకు డిమాండ్ పెరిగిపోతూ వస్తోంది. దీనికి ప్రధాన కారణం పురపాలక ఎన్నికలు జరగకపోవడమే. గతంలో పని చేసిన కమిషనర్ రాజాం అభివృద్ధిలో ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం అభివృద్ధి కుంటుపడింది. కనీసం వీధిదీపాలు కూడా వేయలేని స్థితిలో కమిషనర్ వ్యవహరించడంతో రాజాం ఎంతో అభివృద్ధి చెందిందో అందరికీ తెల్సిన విషయమే. ఇంటింటికి చెత్త సేకరణలో పంపిణీ చేసిన తడి చెత్త, పొడి చెత్త విషయంలో కూడా చాలా అవకతవకలు జరిగాయని విమర్శలు గుప్పిస్తున్నారు. ప్రస్తుతం పని చేస్తున్న కమిషనర్ మన్యం జిల్లా నుంచి బదిలీపై వచ్చి రాజాం పట్టణాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుని వెళ్తున్న తరుణంలో మళ్లీ ప్రభుత్వం మారడంతో మరొకసారి బదిలీలు గోల ఉండడంతో కమిషనర్ మార్పులు చేర్పులపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఏది ఏమైనా రాజాం కమిషనర్ కుర్చీపై గతంలో పని చేసిన అధికారులు కన్ను పడడంతో ఈ కుర్చీ ఎవరికీ వరిస్తుందో కొద్ది రోజుల్లో తేలనుంది.



**CHANGE OF NAME**

I, **ROUTU VARALAKSHMI,** W/o **Routhu Lakshmana Rao,** R/at D.No.3-101, Pydibheemavaram Village & Post, Ranastalam Mandalam, Srikakulam Dist. Pin - 532409, I have changed my name from **ROWTHU VARALAKSHMI** (OLD NAME) to **ROUTU VARALAKSHMI** (New Name). Shall henceforth be known as **ROUTU VARALAKSHMI** for all practical purposes.

**CHANGE OF NAME**

I, **ROUTHU LAKSHMANA RAO,** S/o Late Pentayya R/at D.No.3-101, Pydibheemavaram Village & Post, Ranastalam Mandalam, Srikakulam Dist. Pin - 532409, I have changed my name from **ROWTHU LAKSHMANA RAO** (OLD NAME) to **ROUTHU LAKSHMANA RAO** (New Name) shall henceforth be known as **ROUTHU LAKSHMANA RAO** for all practical purposes.

**CHANGE OF NAME**

I, **ALLADA SATYA NARAYANA** S/o Late **ASIRAYYA** resident of KOTTA VEEDHI, BODDAM Village, RAJAM Mandalam, Vizianagaram - Dist, A.P. State PIN:532148 hereby state that my name mentioned as **SATYANARANA** in my ECHS card No: 000004381428 where as mentioned as **ALLADA SATYA NARAYANA** in my PAN Card No: **CZJPN3201Q** and in my Aadhar card No **514568798086** are one and the both names are same vide Affidavit dated 10th June 2024.

# దాయాదుల పోరులో భారత్‌దే ఆధిక్యత




## ఇప్పటి వరకూ పాక్‌తో 8 సార్లు ఢీ

## 6 మ్యాచ్‌ల్లో టీమిండియా విజయం

## ఒకే ఒక్కసారి పాక్ గెలుపు

## డ్రాగా మరొక మ్యాచ్

**న్యూఢిల్లీ:** ఐసీసీ టీ 20 వరల్డ్ కప్ టోర్నీల్లో దాయాదుల పోరులో భారత్‌దే పైచేయిగా అవుతూ వస్తోంది. చిరకాల శత్రువు పాకిస్థాన్‌ను టీమిండియా మట్టి కరిపిస్తోంది. ప్రస్తుత టీ 20 వరల్డ్ కప్, 9వ ఎడిషన్‌లో భాగంగా న్యూయార్క్‌లోని నసావు కౌంటీ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో ఆదివారం పాక్‌తో జరిగిన ఉత్కంఠ సమరంలో టీమిండియా 6 పరుగుల తేడాతో విజయం సాధించింది. వరుణుడు ఆటంకాల నడుమ ఆలస్యంగా మొదలైన ఈ మ్యాచ్‌లో భారత్ చేసింది 119 పరుగులే. బ్యాటింగ్‌కు అనుకూలించని పిచ్ అయినా సరే ఈ మాత్రం స్కోరును కాపాడుకోవడం కష్టంగానే అనిపించింది. 120 పరుగుల స్వల్ప ఛేదనతో బరిలోకి దిగిన పాక్‌కు లక్ష్యం ఎదురుగా కనిపిస్తుండగా నెమ్మదిగా అడుగులు వేసింది. 12 ఓవర్లు ముగిసే సరికి బంతికో పరుగు చొప్పున 72 పరుగులు వచ్చేశాయి. మిగిలిన 48 బంతుల్లో, చేతిలో 8 వికెట్లు ఉండగా, చేయాల్సింది 48 పరుగులే. కానీ అప్పుడే ఒక్కసారిగా మ్యాచ్ మలుపు తిరిగింది. పాండ్యా, బూమ్రా బౌలింగ్ దెబ్బకు పాక్ పరుగు తీయడమే గగనంగా మారిపోయింది. ఒక్కో పరుగు కోసం శ్రమించిన పాక్ జట్టు వరుసగా వికెట్లు కోల్పోయింది. అద్భుతమైన ఆటతో ఒత్తిడి పెంచిన భారత్ చివరి వరకూ దానిని కొనసాగించింది. ఫలితంగా నిర్ణీత ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 113 పరుగులకే పరిమితమై ఓటమి పాలైంది. దీంతో ఇప్పటి వరకూ పాక్‌తో జరిగిన పోరులో టీమిండియా ఏకంగా 6 మ్యాచ్‌ల్లో విజయం సాధించినట్లయింది. కాగా టీ 20 ప్రపంచ కప్ ప్రారంభమైన 2007 నుండి ప్రస్తుత 2024 టోర్నీ వరకూ మొత్తం 9 ఎడిషన్లు జరిగాయి. ఇందులో భారత్, పాక్ జట్లు 8 సార్లు తలపడ్డాయి. పాకిస్థాన్ కేవలం ఒకే ఒక్క మ్యాచ్‌లో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఒక మ్యాచ్ డ్రా ముగిసింది. ప్రారంభ టి20 వరల్డ్ కప్-2007లో పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్ డ్రా అవ్వగా, ఇందులో బాల్‌ఔవుట్‌తో 3-0తో ఇండియా గెలిపింది. తొలి టీ ప్రపంచ కప్6-2007లో భారత్ పాకిస్థాన్‌తో రెండు సార్లు తలపడింది. మొదటి మ్యాచ్ టై అయింది. బౌల్ ఔట్ ద్వారా భారతన మ్యాచ్‌ను గెలుచుకుంది. తర్వాత ఫైనల్స్‌లో పోటీ పడ్డాయి. ఈ మ్యాచ్‌లో భారత్ 5 పరుగుల తేడాతే విజయం సాధించి తొలిసారి వరల్డ్ కప్ చాంపియన్‌గా నిలిచింది. అలాగే 2012లో శ్రీలంకలో జరిగిన టీ 20 ప్రపంచ కప్‌లో భారత్ సూపర్ 8 స్టేజ్‌లో పాకిస్తాన్‌ను ఢీ కొట్టింది. ఇందులో టిమిండియా 8 వికెట్ల తేడాతో సునాయాసంగా విజయం సాధించింది.

2014లో జరిగిన వరల్డ్ కప్ టోర్నీలో సూపర్ 8లో భారత్, పాక్ మధ్య పోరు జరిగింది. మరో సారి పాకిస్థాన్‌పై 7 వికెట్ల తేడాతో టీమిండియా ఈజీ విక్టరీ అందుకుంది. 2016లో టి20 ప్రపంచ కప్‌కు భారత్ ఆతిథ్యం ఇంచ్చింది. గ్రూప్ స్టేజ్‌లో ఈడెన్ గార్డెన్స్‌లో పాక్, భారత్ పోటీ పడ్డాయి. ఈ మ్యాచ్‌లో మరోసారి ఇండియా ఆధిపత్యం ప్రదర్శించి 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. 2021 వరల్డ్ కప్‌లో ఎట్టకేలకు మొదటి సారిగా పాకిస్థాన్ భారత్‌పై గెలుపొందింది. బాబర్ అజామ్ కెప్టెన్సీలోని పాక్ జట్టు ఇండియాపై 10 వికెట్ల తేడాతో గెలిచింది. ఇక టి20 వరల్డ్ కప్-2022లో భారత్, పాక్ మధ్య ఉత్కంఠ పోరు జరిగింది. తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ 159 పరుగులు చేసింది. ఛేజింగ్‌కి దిగిన భారత్ ఆరంభంలోనే వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. అయితే కోహ్లీ, పాండ్యా పార్టనర్‌షిప్ భారత్‌ను తిరిగి ఆటలోకి తీసుకువచ్చింది. 18 బంతుల్లో 48 పరుగులు చేయాల్సి ఉండగా, చివరిబాల్‌కు సిక్స్‌కొట్టిన కోహ్లీ టీమిండియాకు ఘన విజయం అందించాడు.



## ఛాంపియన్‌షిప్ సాధించిన

# తొలి భారతీయ ఫైటర్‌గా పూజా

**న్యూఢిల్లీ:** భారత్‌కు చెందిన మిక్స్‌డ్ మార్షల్ ఆర్ట్స్ ఫైటర్ పూజా తోమర్ ఫైటింగ్ ఛాంపియన్‌షిప్‌లో విజయం సాధించిన తొలి భారతీయ ఫైటర్‌గా సరికొత్త రికార్డు సాధించింది. అల్టిమేట్ ఫైటింగ్ చాంపియన్‌షిప్ (ఎఎఫ్‌సి)లో బౌట్ గెలిచి చరిత్ర సృష్టించింది. లూయిస్‌విల్లే వేదికగా జరిగిన ఈ గేమ్‌లో బ్రెజిల్ ఫైటర్ రేయాన్నే అమండా డోస్ శాంటోస్‌ను 30-27, 27-30, 29-28 తేడాతో ఓడించి పూజా విజేతగా నిలిచింది. తొలి రౌండ్‌లో ప్రత్యర్థిపై పూజా పైచేయి సాధించగా, రెండో రౌండ్‌లో మాత్రం అమండా డోస్ శాంటోస్ అద్భుతమైన కమ్ బ్యాక్ ఇచ్చింది. ఇక ఫలితాన్ని తేల్చే మూడో రౌండ్‌లో ఇద్దరూ హోరాహోరీగా తలపడ్డారు. అయితే ఫైనల్ బెల్ మ్రోగే సమయానికి పూజా వరుస కిక్‌లతో అమండా డోస్ శాంటోస్‌ను వెనక్కి నెట్టింది.

కాగా 28 ఏళ్ల పూజా ఉత్తరప్రదేశ్ లోని ముజఫర్‌నగర్ లోని బుధానా గ్రామంలో జన్మించింది. పూజా వుషు (చైనీస్ యుద్ధ కళ)తో తన పోరాట క్రీడా ప్రయాణాన్ని పూజా తోమర్ ప్రారంభించింది. వుషుగేమ్‌లో పూజ పలు జాతీయ టైటిళ్లను సొంతంచేసుకుంది. ఆ తర్వాత 2012లో సూపర్ ఫైట్ లీగ్‌తో మిక్స్‌డ్ మార్షల్ ఆర్ట్స్‌లో ఎంట్రీ ఇచ్చింది.

# నార్వే చెస్ టోర్నీ విజేత కారల్ సన్

## మూడో స్థానంలో భారత్ గ్రాండ్ మాస్టర్ ప్రజ్ఞానంద

**న్యూఢిల్లీ:** నార్వే చెస్ టోర్నీల భారత్ టీనేజ్ గ్రాండ్ మాస్టర్ ప్రజ్ఞానంద మూడో స్థానంలో నిలిచాడు. నార్వేలోని స్టావెంజర్‌లో జరిగిన నార్వే చెస్ టోర్నీలో ఆఖరిదైన 10వ రౌండ్‌లో అమెరికా గ్రాండ్ మాస్టర్ హికరు నకమురాతో క్లాసికల్ గేమ్‌ను ప్రజ్ఞానంద డ్రాగా ముగించాడు. అయితే ఆర్‌మ్‌గెడాన్‌లో




నకమురాపై ప్రజ్ఞానంద గెలిచాడు. మొత్తం 14.5 పాయింట్లతో ప్రజ్ఞానంద తృతీయ స్థానం దక్కించుకున్నాడు. ఇక వరల్డ్ నెంబర్ వన్ మాగ్నస్ కార్ల్ సన్ 17.5 పాయింట్లతో విజేతగా నిలిచాడు. అలాగే నకమురా 15.5 పాయింట్లలో రెండో స్థానం సంపాదించుకున్నాడు. కాగా మహిళల విభాగంలో భారత్ స్టార్లు వైశాలి 12.5 పాయిట్లు, కోనేరు హంపి 10 పాయింట్లతో వరుసగా నాలుగు, ఐదు స్థానాల్లో నిలిచారు. 19 పాయింట్లతో చైనా గ్రాండ్ మాస్టర్ జు వెన్ టైటిల్‌ను అందుకుంది.

## వరల్డ్ పారా అథ్లెట్‌లో సౌరభ్‌కు రెండు స్వర్ణాలు

**న్యూఢిల్లీ:** ప్రపంచ పారా అథ్లెట్ గ్రాండ్ ప్రిలో భారత్‌కు రెండు స్వర్ణాలు లభించాయి. భారత్ యువ పారా అథ్లెట్ సౌరభ్ శర్మ సత్తా చాటి ప్రత్యర్థుల్లో దడ పుట్టించాడు. స్విట్జర్లాండ్‌లోని నోట్విల్ వేదికగా జరుగుతున్న వరల్డ్ పారా అథ్లెట్ గ్రాండ్ ప్రిలోని టీ 12 విభాగం (దృష్టి లోపం)లో 155 మీటర్లు, 5000 మీటర్ల రేసులలో పసిడి పరుగులు తీశాడు. స్వర్ణ పతకాన్ని ముద్దాలన్న పట్టుదల, కసితో ఉన్న ఈ అథ్లెట్ అలవోకగా ఈ రెండు రేసుల్లో విజయం సాధించి బంగారు పతకాలు సాధించాడు.

# ఫ్రెంచ్ ఓపెన్ టైటిల్ విజేత అలోక్‌రాజ్



**న్యూఢిల్లీ:** ఫ్రెంచ్ ఓపెన్‌లో ఫైనల్ చేరిన తొలిసారే స్పెయిన్ స్టార్ అలోక్‌రాజ్ ఛాంపియన్‌గా రికార్డు సాధించాడు. ఆద్యంతం పట్టుదల కోల్పోకుండా ఆడిన స్పెయిన్ టెన్నిస్ స్టార్ కార్లోస్ అల్‌కరాజ్ కెరీర్‌లో మూడో గ్రాండ్ స్లామ్ టైటిల్‌ను దగ్గించుకున్నాడు. పారిస్‌లో ముగిసిన టెన్నిస్ సీజన్ రెండో గ్రాండ్‌స్లామ్ టోర్నమెంట్ ఫ్రెంచ్ ఓపెన్‌లో 21ఏళ్ల అల్‌కరాజ్ చాంపియన్‌గా అవతరించాడు. 4 గంటల 19 నిముషాల పాటు జరిగిన పురుషుల సింగిల్స్ ఫైనల్లో ప్రపంచ మూడో ర్యాంక్ అల్‌కరాజ్ 6-3, 2-6, 5-7, 6-1, 6-2తో ప్రపంచ నాలుగోర్యాంకర్ అలెగ్జాండర్ జ్వెరెవ్‌పై విజయం సాధించాడు. విజేతగా నిలిచిన అల్‌కరాజ్‌కు 24 లక్షల యూరోలు (21 కోట్ల 71 లక్షల రూపాయలు) ప్రైజ్ మనీగా లభించాయి. తొలిసారి ఫ్రెంచ్ ఓపెన్‌లోచేరిన ఇద్దరు స్టార్ ఆటగాళ్ల మధ్య జరిగిన సమరం హోరాహోరీగా సాగింది. తొలి సెట్‌లో అలకరాజ్ పై చేయి సాధించగా, రెండో సెట్‌లో జ్వెరెవ్ పుంజుకున్నాడు మూడో సెట్‌లో ఒక దశలో జ్వెరెవ్ 2-5తో వెనుబడ్డాడు. అయితే జ్వెరెవ్ సంయమనం కోల్పోకుండా ఆడి వరుసగా ఐదు గేమ్‌లు గెలిసి సెట్‌ను 7-5తో సొంతం చేసుకుని టైటిల్ దిశగా అడుగులు వేశాడు. నిర్ణాయక ఐదో సెట్‌లోనూ అల్‌కరాజ్ తన జోరు కొనసాగించాడు. రెండు సార్లు జ్వెరెవ్ సర్వీస్‌ను బ్రేక్‌చేసి తనసర్వీస్‌లను నిలబెట్టుకొని ఈ స్పెయిన్ స్టార్‌నచివరకు విజయకేతనం ఎగురవేశాడు.

# వాణిజ్యం


# ఉద్యోగులకు స్టార్టప్‌లు బెస్ట్

**ముంబై, జూన్ 10:** పలు దేశీయ, అంతర్జాతీయ దిగ్గజ కంపెనీలు గత మూడేళ్లుగా ఉద్యోగులకు లేఆఫ్స్ చెబుతున్నాయి. ఇబ్బడి ముబ్బడిగా సిబ్బంది సంఖ్యలో కోతలు విధిస్తున్నాయి. దీంతో ఏం చేయాలో అర్థం కాక ఉద్యోగులు తలలు పట్టుకుంటున్నారు. గతంలో కరోనా వల్ల ఇబ్బందులు తలెత్తి తప్పనిసరి పరిస్థితుల్లో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. కానీ ఇప్పుడు పరిస్థితి మారింది. అయినా సరే అదే పంథాను అనుసరిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఫ్రెషర్స్‌కు ఉద్యోగాలు అందని ద్రాక్షగా మారాయి. కానీ విచిత్రంగా దిగ్గజ కంపెనీలకు ప్రస్తుతం స్టార్టప్స్ రిప్లేస్ చేస్తున్నాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్ వంటి సాంకేతికతలలో నైపుణ్యం కలిగిన కొత్త వారిని రిక్రూట్ చేసుకునేందుకు ఆసక్తి చూపిస్తున్నాయి. ఫౌండిట్ సర్వే ప్రకారం గత యేడాది కాలంలో స్టార్టప్‌ల సంఖ్య 37శాతం పెరిగింది. దీంతో ఉద్యోగాల కల్పన కూడా 14శాతం వృద్ధి చెందినట్లు తెలుస్తోంది. దాదాపు అన్ని స్టార్టప్‌లు సగానికిపైగా ఫ్రెషర్స్‌ని రిక్రూట్ చేసుకుంటున్నాయి. ఐటి రంగంలోనూ ఫ్రెషర్స్ నియామకాల్లో 23శాతం మేర వృద్ధి కనిపించింది.

ఇక ఎడ్‌టెక్, ఫిన్ టెక్, మీడియా రంగాల్లో నియామకాలు పెరుగుతూ పోతున్నాయి. వీటితో పాటు ఆర్థిక సేవలు, బీమా రంగాల్లోనూ కొన్ని కంపెనీలకు పెద్దపీట వేస్తున్నాయి. ప్రముఖ సంస్థ మోతిలాల్ ఓస్వాల్ దాదాపు 5వందలమందిని ఇదేవిధంగా క్యాంపస్ నుంచి రిక్రూట్ చేసుకుంది. ఈస్థాయిలో ఫ్రెషర్స్‌కు స్టార్టప్స్ అవకాశాలు కల్పించడానికి కారణాలులేకపోలేదు. అంకుర సంస్థలన్నీ పెద్ద మొత్తంలో వెచ్చించి ఉద్యోగులను నియమించుకునే పరిస్థితి ఉండదు. ప్రస్తుతం మంచి బూమ్‌లో ఉన్న టెక్నాలజీలకు సంబంధించిన నిపుణుల కోసం భారీగా ప్యాకేజీలు ఆఫర్‌చేయాల్సి ఉంటుంది. కానీ ఫ్రెషర్స్‌కి అంత ఇవ్వాల్సిన అవసరం ఉండదు.

# విప్రో చేతికి భారీ ప్రాజెక్ట్!

**ముంబై, జూన్ 10:** వరుస అనిశ్చితుల వల్ల ఖర్చులు తగ్గించుకునేందుకు పలు దేశాలు మార్గాలను వెతుకుతున్నాయి. దీంతో అవి ఐటి సేవలపై వెచ్చించే మొత్తంలో భారీ క్షీణత ఏర్పడింది. ఈ నిర్ణయం ఐటి కంపెనీల ఆదాయాలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. అయితే పాశ్చాత్య దేశాల్లోని దిగ్గజ సంస్థలతో పోలిస్తే భారతీయ ఐటి కంపెనీల పరిస్థితి కొంత మెరుగ్గా ఉందని చెప్పవచ్చు. దేశీయ ఐటి మేజర్ విప్రో అదిరిపోయే గుడ్‌న్యూస్ చెప్పింది. వేలాది కోట్ల విలువైన భారీ ప్రాజెక్టును చేజిక్కించుకున్నట్లు తెలిపింది. ఈ మేరకు ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో వివరాలను వెల్లడించింది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా లేఆఫ్స్ కొనసాగుతున్న వేళ, సంస్థ ఉద్యోగులకు ఈ న్యూస్ మంచి భరోసా ఇస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు.




అమెరికాకు చెందిన ఓ ప్రముఖ కమ్యూనికేషన్ సర్వీస్ ప్రొవైడర్ నుంచి ఈ డీల్ ఛ్చినట్లు విప్రో పేర్కొంది. ఆ సంస్థ ఉత్పత్తుల డెవలప్‌మెంట్‌తో పాటు నిర్వహణ సేవలు కూడా అందించనున్నట్లు చెప్పింది. కాగా ఈ భారీ ఒప్పందం విలువ 4,175 కోట్లు అని వెల్లడించింది. 5 యేళ్ల పాటు సదరు కంపెనీకి తాము సర్వీస్ ఆఫర్ చేయనున్నట్లు స్పష్టం చేసింది. సంస్థను వేగంగా వృద్ధిపథంలో నడిపించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని విప్రో కొత్త సిఇఒ శ్రీనివాస్ పలియా ఇటీవల ప్రకటించారు. ఇందులో భాగంగా ఇప్పుడు భారీ డీల్ సొంతం చేసుకుంది. ఇది కంపెనీ ఆదాయంపై తీవ్ర ప్రభావం చూపుతుందని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి.

# బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ ఐపిఒ!




**న్యూఢిల్లీ, జూన్ 10:** బజాజ్ ఫైనాన్స్ అనుబంధ బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ సంస్థ ఐపిఒ కోసం సెబీకి దరఖాస్తు చేసుకుంది. రూ.7వేల కోట్లు మార్కెట్ నుంచి సమీకరించనుంది. ఇందులో రూ.4వేల కోట్ల విలువైన ఈక్విటీ షేర్లను తాజా షేర్లుగా జారీ చేయనుంది. బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ మాతృ సంస్థ బజాజ్ ఫైనాన్స్‌కు చెందిన రూ.3వేల కోట్ల విలువైన ఈక్విటీ షేర్లను ఆఫర్ ఫర్ సేల్ ద్వారా విక్రయించనున్నారు. అప్పర్ లేయర్ కలిగిన నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీలు 2025 నాటికి స్టాక్ ఎక్స్ఛేంజీల్లో లిస్ట్ అవ్వాలని ఆర్‌బిఐ నిబంధనలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో బజాజ్ హౌసింగ్ ఐపిఒకు సిద్ధమవుతోం ది. సమీకరించిన నిధులను భవిష్యత్తు మూలధన అవసరాలకు కంపెనీ వెచ్చించనుంది. ఇప్పటికే ఆధార్ హౌసింగ్ ఫైనాన్స్, ఇండియా షెల్టర్ ఫైనాన్స్ స్టాక్ ఎక్స్ఛేంజీల్లో లిస్టయ్యాయి. బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ నాన్ డిపాజిట్ టేకింగ్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీగా రిజిస్టర్ అయ్యింది. ఇల్లు, కమర్షియల్ ప్రాపర్టీ ఆస్తుల కొనుగోలు, నిర్మాణానికి ఈ సంస్థ రుణాలను అందిస్తోంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.1,731 కోట్ల నికర లాభాన్ని కంపెనీ ప్రకటించింది. కోటాక్ మహీంద్రా కేపిటల్ కంపెనీ లిమిటెడ్, బోఫా సెక్యూరిటీస్ ఇండియా లిమిటెడ్, ఎస్‌బిఐ కేపిటల్ మార్కెట్స్ లిమిటెడ్, గోల్డ్‌మన్ శాక్స్ సెక్యూరిటీస్ ప్రైవేట్ లిమిటెడ్, జెఎం ఫైనాన్షియల్ లిమిటెడ్ ఈ పబ్లిక్ ఇష్యూకు బుక్ రన్నింగ్ మేనేజర్లుగా వ్యవహరించనున్నాయి.

# హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు కీలక నిర్ణయం..

**ముంబై, జూన్ 10:** ప్రైవేట్ రంగానికి చెందిన దిగ్గజ బ్యాంకుగా హెచ్‌డిఎఫ్‌సి తన కస్టమర్లకు సేవలందిస్తోంది. తాజాగా ఇటీవల ఓ కీలక ప్రకటన చేసింది. దీని వల్ల ఎంతో మంది ప్రభావితం కానున్నారు. తనకు కొంత మార్జిన్ తగ్గినా వినియోగదారుకలు బెనిఫిట్ అందించాలని చూస్తోంది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు నుంచి రుణాలు తీసుకున్న వారికి ఈ న్యూస్ ఊరటనిస్తుంది. ఎందుకంటే కొత్తగా రుణాలు తీసుకుంటున్న, ఇప్పటికే లోన్ పొందిన వారిపై కొంత భారాన్ని తగ్గించాలని బ్యాంకు భావిస్తోంది. రుణాలపై వడ్డీరేట్లను సవరించాలని చూస్తోంది. ఎంసిఎల్ఆర్ దిగిరావడంతో ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. ఎంసిఎల్ఆర్ రేట్లు 8.95శాతం నుంచి 9.5శాతం మధ్య కొనసాగుతున్నాయి. అయితే రెండేళ్ల కాలానికి లెండింగ్ రేట్లను 5 బేసిస్ పాయింట్లు తగ్గించినట్లు హెచ్‌డిఎఫ్‌సి వెల్లడించింది. కాగా ఇతర రుణ రేట్లు మాత్రం యధాతథంగా కొనసాగుతాయని పేర్కొంది. బ్యాంకులు ఎంసిఎల్ఆర్ కంటే తక్కువ వడ్డీకి రుణావుల ఇవ్వవు. కాబట్టి దాన్ని కనీస వడ్డీ రేటుగా భావించవచ్చు. హోం లోన్ వంటి దీర్ఘకాలిక రుణాలు పొందిన వారికి ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. భారీ మొత్తంలో చెల్లించాల్సిన ఇఎంఐ భారం కొంత తగ్గుతుంది. తద్వారా అదికాస్తా తొందరగా పూర్తి అవుతుంది.




# ఆర్‌బిఐ నివేదికలో అన్‌క్లెయిమ్ డిపాజిట్స్

**న్యూఢిల్లీ, జూన్ 10:** భారతీయ బ్యాంకుల్లో క్లెయిమ్ చేయని మొత్తం పెరుగుతోంది. భారతీయ రిజర్వ్ బ్యాంకు వార్షిక నివేదికలో ఈ సమాచారం అందించింది. భారతీయ బ్యాంకుల్లో క్లెయిమ్ చేయని మొత్తం 26శాతం పెరిగింది. 78,213 కోట్లు బ్యాంకుల్లో ఉన్నాయి. ఎవరూ దానిని క్లెయిమ్‌చేయలేదు. మార్చి 2023 వరకు డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్‌నెస్ ఫండ్‌లో రూ.62,225 కోట్లు జమ అయ్యాయి. బిజినెస్ స్టాండర్డ్ నివేదిక ప్రకారం, 2022 ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వ, ప్రైవేట్ రంగ బ్యాంకుల్లో క్లెయిమ్ చేయని డిపాజిట్లు రూ.32,934 కోట్లుగా ఉన్నాయి. కానీ దానితో పోలిస్తే 2023 మార్చి చివరి నాటికి ఈ మొత్తం రూ.42,272 కోట్లకు పెరిగింది. ఈ కాలంలో 28శాతం వృద్ధి నమోదైంది. ఈ సారి ఆర్‌బిఐ వార్షిక నివేదికలో క్లెయిమ్ చేయని మొత్తం 26శాతం పెరిగి రూ.78,213 కోట్లకు చేరుకుంది. అన్‌క్లెయిమ్ చేయని డిపాజిట్లు అంటే వివిధ బ్యాంకులు వార్షిక ప్రాతిపదికన ఖాతాలను సమీక్షిస్తాయి. ఏ బ్యాంకు ఖాతాల్లో ఎలాంటి లావాదేవీలు లేవు. గత 10 సంవత్సరాల్లో ఏ డిపాజిటర్ కూడా ఏదైనా ఫండ్‌ను డిపాజిట్ చేయనట్లయితే లేదా ఏదైనా ఖాతా నుంచి ఏదైనా మొత్తాన్ని విత్‌డ్రా చేయకపోతే, ఈ కాలంలో ఖాతాలో ఉన్న మొత్తాన్ని అన్‌క్లెయిమ్ చేయని డిపాజిట్‌గా పరిగణిస్తారు. ఇది కాకుండా, బ్యాంకులు ఈ మొత్తానికి సంబంధించి కస్టమర్లను సంప్రదించడానికి కూడా ప్రయత్నిస్తాయి. క్లెయిమ్ చేయని ఖాతాలను బ్యాంకులు ఆర్‌బిఐకి నివేదిస్తాయి. ఈ మొత్తం అన్‌క్లెయిమ్ చేయని డిపాజిట్ డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్‌నెస్ ఫండ్‌కు జమ చేయబడుతుంది. మీమొత్తం బ్యాంకులో క్లెయిమ్ చేయకుండా పడి ఉంటే, మీరు ఆర్‌బిఐ యుడిజిఎఎం పోర్టల్ దారా క్లెయిమ్ చేయవచ్చు. ఈ పోర్టల్‌కి వెళ్లి డిపాజిట్ చేసిన మొత్తాన్ని సులభంగా క్లెయిమ్ చేసుకోవచ్చు. యుడిజిఎఎం పోర్టల్‌లో మీ రిజిస్ట్రేషన్ తర్వాత, మీరు లాగిన చేయడం ద్వారా క్లెయిమ్ చేయని మొత్తాన్ని తనిఖీ చేయవచ్చు. మీరు క్లెయిమ్‌ను కూడా ఫైల్ చేయవచ్చు. లేదా సంబంధిత బ్యాంక్‌ని సంప్రదించవచ్చు.




## ఆదాయపు పన్ను చెల్లింపుదారులకు అలర్ట్..

**న్యూఢిల్లీ, జూన్ 10:** పన్ను చెల్లింపుదారులందరూ 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఐటిఆర్ అంటే ఆదాయపు పన్ను రిటర్న్‌ను ఫైల్ చేయాలి. అటువంటి పరిస్థితిలో ఆదాయపు పన్ను రిటర్న్ దాఖలు చేయడానికి చివరి తేదీని ఆదాయపుపన్ను ఫారమ్‌లను విడుదల చేసింది. ఆడిట్ చేయని వారి కోసం ఐటిఆర్ ఫైల్ చేయడానికి చివరి తేదీ 31 జులై 2024. గడువు తేదీకి ముందు అంటే 31 జులై 2024లోపు రిటర్న్‌ను ఫైల్ చేస్తే, మీరు చాలా ప్రయోజనాలను పొందుతారు. మొదటి ప్రయోజనం ఏమిటంటే మీరు దీనికి ఎటువంటి అదనపు రుసుము చెల్లించాల్సిన అవసరం లేదు. మీరు సాధారణంగా టిడిఎస్‌ని కూడా క్లెయిమ్ చేసుకోవచ్చు. మీరు ఆదాయం గురించి పూర్తి




సమాచారాన్ని సమర్పించవచ్చు. కానీ ఏదైనా సమాచారం లేకపోయినప్పటికీ, ఆదాయపు పన్ను స్టేట్‌మెంట్‌ను సమరించడానికి మీకు డిసెంబర్ 31, 2024 వరకు సమయం ఉంటుంది. ఐటిఆర్ ఫైల్ చేయడానికి అవసరమైన కొన్ని పత్రాలను కలిగి ఉండడం చాలా ముఖ్యం. ఐటిఆర్ ఫైల్ చేయడానికి ఆదాయ రుజువు అవసరం. డబ్బు ఎక్కడి నుంచి వస్తుంది అనే పూర్తి వివరాలు మీ దగ్గర ఉండాలి. ఇది కాకుండా, మీరు ఏదైనా బీమా, వైద్య బీమా, గృహ రుణం, పెన్షన్ పథకంలో డిపాజిట్లు, భూమి అమ్మకం, ఇతర వనరుల నుంచి వచ్చే ఆదాయం వంటి ఏవైనా తగ్గింపులను ఎక్కవ చేశారు వంటి మొత్తం సమాచారాన్ని ఆదాయపు పన్ను శాఖలకు సమర్పించడం ముఖ్యం. ఏఐఎస్ అంటే ఆదాయపు పన్ను శాఖ వార్షిక సమాచార ప్రకటన ఉంది. అందులో మీ వద్ద ఉన్న సమాచారం ఆదాయపు పన్ను శాఖ వద్ద కూడా ఉంది. అందుకే క్రాస్ చెక్ చేయడం ముఖ్యం.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.